

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

3-7-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 154 పేజీలు: 8+16 వెల: 6.50


**ముంబయి అల్లర్ల నిందితుడు 31 యేళ్ల తర్వాత చిక్కాడు**

**కేజ్రీవాల్ అరెస్టుపై సిబిఐకి ఢిల్లీ హైకోర్టు నోటీసులు**

5లో





# ప్రాణాలు తీసిన తొక్కిసలాట

## 120 మంది దుర్మరణం

- మృతులలో ఎక్కువమంది పిల్లలు, మహిళలే
- మరో 150 మందికి తీవ్ర గాయాలు
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం
- హత్రాస్ పట్టణంలో 'సత్సంగ్' జరుగుతుండగా ఘటన
- ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి
- మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల ఎక్స్‌గ్రేషియా

**లక్నో,జులై 2:** ఒక మతపరమైన కార్యక్రమంలో ఏర్పడిన తొక్కిసలాటలో 120 మంది చనిపోయారు. వారిలో ముగ్గురు చిన్నారులు, మహిళలు కూడా ఉన్నారు. యుపిలోని హత్రాస్‌లో మంగళవారం జరిగిన ఈ ఘటన ఆప్రాంతంలో అందరినీ కలవరపాడుకు గురిచేసింది. ఈ తొక్కిసలాట ఒక సత్సంగ్ కార్యక్రమంలో జరిగింది. కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌కు చేరిన మృతదేహాలను చూస్తే అందరినీ గగుర్పాటుకు గురిచేసింది. ఇప్పటివరకూ 107మృతదేహాలను స్వాధీనంచేసుకున్నామని, 25 మ ంది వీరిలో మహిళలున్నారని, ఇద్దరు పురుషులున్నట్లు తెలిపారు. మరికొంతమంది తీవ్రంగా గాయపడినట్లు తేలింది. వారందరినీ సమీపంలోని ఆసుపత్రులకు తీసుకుపోయారు. ఒక ప్రార్థనా కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాటకారణంగా ఇదంతా జరిగిందని ఈటా చీఫ్‌మెడికల్ అధికారి డా.ఉమేష్ కుమార్ త్రిపాఠి అన్నారు. ఈటా ఎస్ఎస్‌పి >>2

## ఎన్నిసార్లు ఓడినా..

# మార్పురాదా?

- విపక్షాలపై లోక్‌సభలో చురకలు వేసిన ప్రధాని మోడీ
- 99 సీట్లకే కాంగ్రెస్ స్వీట్లు పంచుకోవడమా?
- ఆ పార్టీ ఓ పరాన్నజీవి
- హిందువులపై రాహుల్ వ్యాఖ్యలను ప్రజలు క్షమించరు
- తుప్పుపట్టిన చట్టాలను రద్దు చేశాం
- వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం
- రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంలో ప్రధాని

**న్యూఢిల్లీ,జులై 2:** లోక్‌సభ ఎన్నికల్లో దేశప్రజలు ఎంతో పరిపక్వతతో తీర్పు చెప్పారని ప్రధానిమోడీ అన్నారు. వరుసగామూడోసారి అధికారంలోకి రావడంతో కొందరు తీవ్ర మనస్తాపానికి గురవుతున్నారని కాంగ్రెస్‌పార్టీకి చురకలు వేసారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం చర్చ సందర్భంగా ప్రధాని మోడీ మంగళవారం లోక్‌సభలో ప్రసంగిస్తూ విపక్షాలపై విరుచుకుపడ్డారు. ఎన్ని అబద్ధాలు చెప్పినా లోక్‌సభ ఎన్నికల్లో విపక్షాలకు మళ్లీ ఘోర ఓటమి తప్పలేదని,వారి భాధను అర్థంచేసుకోగలనని ఎద్దేవాచేసారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీపై మోడీ సెటైర్లువేసారు. కాంగ్రెస్‌ప్రతిపక్షంలోనే కూర్చోవాలని ప్రజలు మరోసారి తీర్పునిచ్చారని, వరుసగా మూడుసార్లు ఆపార్టీ 100 సీట్ల మార్కు దాటలేదన్నారు. ఇన్నిసార్లు ఓ డినా వారిలో ఎలాంటి మార్పులరాలేదన్నారు. ప్రజలు ఏంకోరుతున్నారో ప్రతిపక్షాలకు అర్థంకావడంలేదని, 99 సీట్లు వచ్చాయని కాంగ్రెస్‌నేతలు మిఠాయిలు పంచుకుంటున్నారని, కాంగ్రెస్ వందకు 99 సీట్లు కాదని, 543లో 99 సీట్లు వచ్చాయని, వారిస్ట్రైక్‌రేట్ 26శాతం మాత్రమేనని ప్రజా తీర్పును ఇకనైనా ఆనేతలు గౌరవించాలని అన్నారు. సభా గౌరవాన్ని హుందాతనాన్ని కాపాడాల్సిన బాధ్యత ఎన్నికైన >>2



## 'నీట్' లీకేజీలపై కఠిన చర్యలు -ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,జులై 2:** నీట్‌యుజి ప్రశ్నాపత్రాల లీక్ అంశం దేశాన్ని కుదిపేస్తోంది. పార్లమెంటులో ప్రధాని నీట్ లీకేజిపై స్పందించారు. ప్రశ్నాపత్రాల లీకేజిల అంశం అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నామని ప్రధానిమోడీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలుతెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో >>2

## గవర్నర్‌తో స్పీకర్, మండలి చైర్మన్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై 2:** గవర్నర్ సిపీ రాధాకృష్ణన్‌తో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి భేటీ అయ్యారు. మంగళవారం రాజ్‌భవన్‌లో వీరుగవర్నర్‌ను కలిశారు. త్వరలోనే అసెంబ్లీ సమావేశాలు,మంత్రివర్గ విస్తరణ ఉండబోతున్నదన్న ఊహాగానాల నేపథ్యంలో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గవర్నర్‌ను కలిశారు. ఆ మరుసటి రోజే గవర్నర్ రాధాకృష్ణన్‌తో సిఎస్,స్పీకర్,మండలి చైర్మన్ భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. మంత్రివర్గ విస్తరణ ముహూర్తం ఫిక్స్ అయిందనే ప్రచారం జోరుగా జరుగుతోంది. బుధవారం ముఖ్యమంత్రి రేవంత్... ఢిల్లీ పర్యనటకు వెళ్లబోతున్నారని అంటున్నారు. అక్కడ ఎఐసిసి చీఫ్ మల్లిఖార్జున ఖర్గే,ఎఐసిసి అగ్రనేత సోనియాగాంధీతో భేటీ కాబోతున్నట్లు సమాచారం. ఈ భేటీలో భాగంగా మంత్రివర్గ విస్తరణపై ఫైనల్ నిర్ణయం జరుగుతుందని అంటున్నారు. అదే జరిగితే 4వ తేదీన కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం చేస్తారనే చర్చ రాష్ట్ర రాజకీయాల్లో జరుగుతున్నది. ఈ తరుణంలో కీలకమైన పదవుల్లో ఉన్న సిఎస్,స్పీకర్,మండలి చైర్మన్ గవర్నర్‌ను కలవడం ప్రాధాన్యత సంతకరించుకుంది.

## భారీ ఎన్‌కౌంటర్

### అబూజ్‌మడ్‌లో 11 మంది మావోయిస్టుల కాల్చివేత

### ఉధృతంగా సాగుతున్న కూంబింగ్

**చర్ల, ప్రభాతవార్త:** మావోయిస్టుల కంచుకోటకు బీటలు వాలుతున్నాయి. శత్రు దర్భేధ్యమైన అబూజ్‌మడ్ ప్రాంతంలో అన్నలను ధీటుగా ఎదుర్కొంటూ భద్రతా బలగాలు దూసుకుపోతున్నాయి. ఈ క్రమంలో వరుస ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి. ఆకురాలే కాలం అన్నలకు కష్టకాలం అని ఇన్నాళ్ళు భావించారు. ఛత్తీస్‌ఘడ్ దండకారణ్యంలో విస్తారంగా వర్షాలు పడి దండకారణ్యంలో కాలు పెట్టడానికి వీలులేని క్రమంలో మావోలపై పోలీసులు పై చెయ్యి సాధిస్తున్నారనే విషయం స్పష్టమవుతుంది. తాజా ఎన్‌కౌంటర్ బట్టి చూస్తే ... ఛత్తీస్‌ఘడ్‌లో నారాయణపూర్ జిల్లా అబూజ్‌మడ్‌లోని కోహ్కామెటా అటవీ ప్రాంతంలో సోమవారం భద్రతా బలగాలకు మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో 11 మంది మావోయిస్టులు మృతిచెందినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. కోహ్కామెటా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు మావోయిస్టులు సమావేశం అయ్యారన్న సమాచారం మేరకు సమీప అటవీ ప్రాంంలో డీఆర్జీ >>2

# వారానికో జిల్లా వెళ్తా..

- క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలిస్తా
- నెలకోసారి జిల్లా అధికారులతో సమీక్ష
- కలెక్టర్లు, అధికారులు ప్రజలకు చేరువకావాలి
- ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా పనిచేయాలి
- టైమ్ ప్రకారం సెక్రటేరియట్‌కు రావాలి
- ఐఎఎస్ అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ దిశానిర్దేశం



మంగళవారం సెక్రటేరియట్‌లో ఐఎఎస్ అధికారులతో సమావేశమైన ముఖ్యమంత్రి రేవంత్. చిత్రంలో మంత్రి కోమటిరెడ్డి, సిఎస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై2:** ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా పనిచేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి రాష్ట్రంలోని అన్ని విభాగాల ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఐఎఎస్ అధికారులందరూ విధిగా తమ పరిధిలోని శాఖలు, విభాగాలపై పట్టు సాధించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు జవాబుదారీగా ఉండే ప్రజాపాలనను అందించేందుకు అందరూ బాధ్యతగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. సచివాలయంలో మంగళవారం అన్ని విభాగాల కార్యదర్శులతో సిఎం రేవంత్ సమావేశమయ్యారు. మొత్తం29 విభాగాలకు చెందిన ఐఎఎస్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా పని చేసి ప్రజలకు సుపరిపాలనను అందించి తీరాలని చెప్పారు. దేశంలోనే అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేలా తెలంగాణను తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని అన్నారు. తమ శాఖల పనితీరును మెరుగుపరిచేందుకు అవసరమైన ప్రక్షాళన చేసుకోవాలని సిఎం సూచించారు. రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడే కొత్తకార్యక్రమాలు,వినూత్న ఆలోచనలతో ముందుకు సాగాలని సూచించారు. ఒక్కో అధికారి ఒక్కో ఫ్లాగ్‌షిప్ ఐడియాను రెండు వారాల్లో ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు. ఉమ్మడిరాష్ట్రంనుంచి ఇప్పటి వరకు పలువురు ముఖ్యమంత్రులతో పనిచేసిన అనుభవం ఉన్న అధికారులు ఇప్పటికే కీలక విభాగాల్లో ఉన్నారని,ఎప్పటికప్పుడు ఆ ప్రభుత్వ ప్రాధాన్యాతలను గుర్తించి అధికారులు తమ పనితీరును చాటుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు మేలు జరిగే పనులు చేయాలని సంకల్పంతో విధులు నిర్వహించాలని ప్రజల సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా పని చేయాలని కోరారు. అధికారులందరూ ఏకతాటిపై పనిచేస్తేనే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అన్నారు. సచివాలయం నుంచి క్షేత్ర స్థాయి వరకు అందరూ >>2



## 213 మంది ఖైదీలు నేడు విడుదల

### చర్లపల్లి జైలు వద్ద జాబ్ మేళా

**హైదరాబాద్, జులై 2, ప్రభాతవార్త:** సత్ప్రవర్తన కలిగిన జీవిత ఖైదీలకు క్షమాబిక్ష కారణంగా విడుదలకు సర్కారు జారీచేసిన మార్గదర్శకాల ప్రకారం బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా 213 మంది ఖైదీలు విడుదల కానున్నారు. ఇందుకోసం చరపల్లి జైలు వద్ద ప్రత్యేకంగా ఓ కార్యక్రమం నిర్వహించనున్నారు. విడుదల కానున్న 213 మంది జీవిత ఖైదీలను రాష్ట్రంలోని ఆయా ప్రాంతాలలో గల జైళ్ల నుంచి ఇప్పటికే చర్లపల్లి జైలుకు తరలించారు. విడుదల కానున్న ఖైదీలలో ఎనిమిది మంది జీవిత ఖైదు శిక్ష పడని వారు కూడా వుండడం గమనార్హం. జీవిత ఖైదు శిక్ష పడని వారిని రాష్ట్రంలో తొలిసారిగా విడుదల చేస్తుండడం విశేషం. విడుదలవుతున్న ఖైదీలు 20 మంది మహిళా ఖైదీలు >>2

## నీట్ అవకతవకలపై పార్లమెంటులో చర్చించాల్సిందే

ప్రధానికి లేఖ రాసిన రాహుల్ 5లో

## రైతు భరోసా విధివిధానాలపై కేబినెట్ సబ్‌కమిటీ

చైర్మన్‌గా డిప్యూటీ సిఎం భట్టి 7లో



## ఆర్టీసీలో 3035 పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్

### ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వని గత ప్రభుత్వం: మంత్రి పొన్నం

**హైదరాబాద్, జులై 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో (టీజీఎస్‌ఆర్టీసీ) ఖాళీగా ఉన్న 3035 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఆర్టీసీ ఉన్నతాధికారులు ప్రతిపాదనలు పంపిన అన్ని పోస్టుల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ 3035 పోస్టులలో 2000 డ్రైవర్, 743 శ్రామిక్, 114 డిప్యూటీ సూపరింటెండెంట్ (మెకానిక్) 84 డిప్యూటీ సూపరింటెండెంట్ (ట్రాఫిక్), 25 డిపో మేనేజర్, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్, 23 అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్), 15 అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్, 11 సెక్షన్ ఆఫీసర్ (సివిల్), 7 మెడికల్ ఆఫీసర్ (జనరల్), 7 మెడికల్ ఆఫీసర్ (స్పెషలిస్ట్) పోస్టులు ఉన్నాయి. కాగా, ఆర్టీసీలో వివిధ కేటగిరీల్లో పోస్టులకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడంపై రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు టీజీఎస్‌ఆర్టీసీలో ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వలేదనీ, ప్రజా రవాణా వ్యవస్థకు పెద్దపీట వేస్తూ తమ ప్రభుత్వం ఉద్యోగాలను భర్తీ చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కొత్త రక్తంతో రాష్ట్రంలో ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామనీ, మహాలక్ష్మి పథకంలో భాగంగా పెరిగిన మహిళల సంఖ్యకు అనుగుణంగా కొత్త బస్సులను కొనుగోలు చేస్తుందని తెలిపారు. వీటికి అనుగుణంగా కొత్తగా నియామకాలు చేపడుతున్నట్లు వివరించారు. వీలైనంత త్వరగా 3035 పోస్టులను భర్తీ చేయనున్నట్లు ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

**ప్రభుత్వానికి టీజీఎస్‌ఆర్టీసీ కృతజ్ఞతలు**

ప్రజా రవాణా వ్యవస్థ ప్రాముఖ్యతను గుర్తిస్తూ సంస్థలో 3035 పోస్టులను భర్తీ చేసేందుకు అనుమతి ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది. ఉద్యోగాల భర్తీకి సంబంధించిన ప్రతిపాదనలు పంపిన వెంటనే అనుమతులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు చొరవ తీసుకున్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపింది. దాదాపు 12 ఏళ్ల తరువాత నియామక ప్రక్రియ జరుగుతోందనీ, 3035 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇవ్వడం సంస్థ బలోపేతానికి, అలాగే, మహాలక్ష్మి పథకం మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి దోహదం చేస్తుందనీ పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ఈ పోస్టుల నియామక ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేసింది.

# రండి, మాట్లాడుకుందాం

- ఎపి సిఎం చంద్రబాబుకు ప్రత్యుత్తరమిచ్చిన సిఎం రేవంత్
- 6న సాయంత్రం ప్రజాభవన్‌లో భేటీ
- చర్చల ప్రతిపాదనను స్వాగతిస్తున్నట్లు వెల్లడి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై2:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లేఖకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రత్యుత్తరం రాశారు. ఈ మేరకు సిఎం రేవంత్ చంద్రబాబుకు మంగళవారం సాయంత్రం రిటర్న్ లేఖ రాశారు. ఏపి సిఎం చంద్రబాబునాయుడు చర్చల ప్రతిపాదనను స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. పదేండ్లుగా అపరిష్కృతంగా ఉన్న రాష్ట్ర విభజన అంశాలపై ముఖాముఖీ చర్చిద్దామన్న చంద్రబాబు అభిప్రాయంతో ఏకీభవిస్తున్నానని, ఈమేరకు ఈనెల 6వ తేదీన సాయంత్రం హైదరాబాద్‌లోని మహాత్మాజ్యోతిరావు పూలే ప్రజా భవన్ వేదికగా కలిసి చర్చిద్దామని పేర్కొన్నారు. మీరు పంపిన లేఖ అందింది, దానిని చదివాను, భేటీకి ఆహ్వానిస్తున్నానని రేవంత్ లేఖలో పేర్కొన్నారు. 'విభజన అంశాలపై చర్చల ప్రతిపాదనలకు మీరు చేసిన అభిప్రాయాలతో పూర్తిగా ఏకీభవిస్తున్నా... పెండింగ్‌లోని విభజన సమస్యలను పరిష్కరించుకుందాం. రాష్ట్ర ప్రభుత్వం... తెలంగాణ ప్రజల తరఫున మిమ్మల్నీ (చంద్రబాబు)ను చర్చలకు ఆహ్వానిస్తున్నాం. తెలుగు రాష్ట్రాల పరస్పర సహకారానికి ముఖాముఖీ చర్చలు అవసరం. చర్చలే పరస్పర సహకారానికి గట్టి పునాది వేస్తాయి. స్వతంత్ర భారతంలో నాలుగోసారి సిఎంగా ప్రమాణ స్వీకారం చేసిన అతికొద్ది మందిలో మీరు ఉన్నారని అంటూ చంద్రబాబునాయుడును సిఎం రేవంత్‌రెడ్డి ప్రశంసించారు. ఏపీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కూటమికి శుభాకాంక్షలు' అని రేవంత్‌రెడ్డి లేఖలో పేర్కొన్నారు. కాగా, విభజన అంశాలపై ముఖాముఖి సమావేశమై చర్చిద్దామని సిఎం చంద్రబాబు సోమవారం రేవంత్‌రెడ్డికి లేఖ రాసిన విషయం తెలిసిందే. సోమవారం చంద్రబాబు లేఖకు రేవంత్ రేవంత్ రిప్లై ఇచ్చారు. భేటీకి రేవంత్ సానుకూలంగా స్పందించడంతో... ఈనెల 6న రెండు తెలుగు రాష్ట్రాల సిఎంలు సమావేశం కాబోతున్నారు.రేవంత్,చంద్రబాబు భేటీపై రెండు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.


యుపిలోని హత్రాస్‌లో మంగళవారం జరిగిన సత్సంగ్ కార్యక్రమానికి హాజరైన ప్రజలు

# ప్రాణాలు తీసిన తొక్కిసలాట

>> రాజేష్‌కుమార్ మాట్లాడుతూ చనిపోయినవారిలో ముగ్గురు చిన్నారులు కూడా ఉన్నారన్నారు. సికిందర్‌రావు పోలీస్‌స్టేషన్‌పరిధిలో ఈ తొక్కిసలాట జరిగిందనిఅ అన్నరు. ఇప్పటివరకూ 107 మృతదేహాలను గుర్తించామని, వారిలో 23 మంది మహిళలు, ముగ్గురుచిన్నారులున్నారన్నారు. ఇదిలా ఉంటే గాయపడినవారిలో 100 మందికిపైగా ఉన్నట్లు తేలింది. హత్రాస్‌లోని మానవ్ మంగళ్ మిలన్‌సద్భావనా సమాగమం కమిటీ ఆధ్వర్యంలో ఈ ప్రార్థనా కార్యక్రమం జరిగింది. అకస్మాత్తుగా జరిగిన తొక్కిసలాటలోనే ఈ ఘోరం జరిగిందని అధికారులు చెపుతున్నారు. కార్యక్రమం ముగిసిన తర్వాత అందరూ ఒక్కసారిగా బయటకు వచ్చారని, డ్రెయిన్‌పై రోడ్డునిర్మాణం జరిగిందని, అందరూ అందులోపడి నలిగిపోయారని కలెక్టర్ ఆశిష్‌కుమార్‌మాట్లాడుతూ మొత్తంగా 107 మందివరకూ చనిపోయినట్లు అధికారులు గుర్తించారన్నారు. సికందరరావు పోలీస్‌స్టేషన్‌పరిధిలోని ఫుల్రాయ్ గ్రామంలోజరిగిన సత్సంగ్‌లో ఈఘోరం జరిగింది. ఈ కార్యక్రమానికి సబ్‌డివిజనల్ మేజిస్ట్రేట్ అనుమతులిచ్చారని, అధికారులు కూడా భద్రతా ఏర్పాట్లుచేసారని, ఇతర ఏర్పాట్లు అన్నీ నిర్వాహకులే చేసుకున్నారని కుమార్ చెప్పారు. మృతుల కుటుంబాలకు రెండేసి లక్షలచొప్పున పరిహారం ప్రకటించారు. తీవ్రంగా గాయపడినవారికి 50 వేల రూపాయలపరిహారం అందిస్తున్నట్లు కలెక్టర్‌తెలిపారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ బాధితులకు సత్వరమే చికిత్సలు అందించాలనికోరారు. ఘోరప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్రమోడీ, యూపి సీఎం ఆదిత్యనాథ్ తదితరులు ప్రగాఢ సంతాపం ప్రకటించారు. యుపిలోని ఇద్దరు మంత్రులు లక్ష్మీనారాయణ్‌చౌదరి, సందీప్‌సింగ్‌లను గ్రామానికి పంపించామన్నారు. ప్రధాన కార్యదర్శి, డిజిపిలను కూడా ఆప్రాంతానికి వెళ్లి పర్యవేక్షణచేయాలని ఆదేశించామని తెలిపారు. సంఘటనపై విచారణజరిపేందుకు ఒక కమిటీని ఏర్పాటుచేసామన్నారు. ఆగ్రా అదనపు డిజి ఆలిఘర్ కమిషనర్‌ల నేతృత్వంలోనికమిటీ సంఘటనపై సమగ్ర దర్యాప్తుజరిపి నివేదిక ఇస్తుందన్నారు. లోక్‌సభలో ఇండియా కూటమి నేత రాహుల్ గాంధీ కూడా ఈఘోర సంఘటనపై సంతాపం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేసారు. అంతేకాకుండా ఇండియా కూటమిలోని పార్టీల కార్యకర్తలు సహాయక చర్యల్లో పాల్గొనాలని ఈ విపత్కర సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తిచేసారు.

## సిఎం రేవంత్‌రెడ్డితో నోకియా జర్మనీ బృందం భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై2:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మరో దిగ్గజ కంపెనీ బృందం సమావేశం అయింది. ఇటీవల వరుసగా అంతర్జాతీయ దిగ్గజ కంపెనీల ప్రతినిధులు సిఎం రేవంత్‌తో భేటీ అవుతున్న విషయం తెలిసిందే, మంగళవారం సచివాలయంలో సిఎం రేవంత్‌రెడ్డితో నోకియా జర్మనీ ప్రతినిధి బృందం మర్యాదపూర్వక భేటీ అయింది. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డికి వారికి పూల బొకే అందజేశారు. అనంతరం వారితో ముఖ్యమంత్రి కాసేపు చర్చలు జరిపారు. తెలంగాణలో కంపెనీ పెట్టుబడుల నేపథ్యంలో సిఎంను నోకియా జర్మనీ బృందం కలిసినట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో నోకియా గ్లోబల్ హెడ్ మార్టిన్,సేల్స్ హెడ్ మ్యాన్క్స్,గ్లోబల్ డైరెక్టర్ వెంకట్,రాజేశ్,సీస్‌రావు,పద్మజ,ఎమ్మెల్యే మదన్‌మోహన్ తదితరులు ఉన్నారు.

**సిఎంను కలిసిన ఇండియన్ పారా సైక్లింగ్**

ఇదిలా ఉండగా, అంతకుముందు సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇండియన్ పారా సైక్లింగ్ టీమ్ కలిసింది. వారితో సిఎం రేవంత్ కాసేపు ముచ్చటించారు.

# లోక్‌సభ నిరవధిక వాయిదా

**న్యూఢిల్లీ,జులై 2:** 18వ లోక్‌సభ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి.రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు ప్రధానిమోడీ బదులిచ్చిన అనంతరం సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు స్పీకర్‌ప్రకటించారు. జులై 24న ప్రారంభం అయిన 18వ లోక్‌సభ తొలి సమావేశాలు వాడివేడిగా సాగాయి. ఈ సమావేశాల్లో నీట్ వివాదం,మణిపూర్ అల్లర్లపై చర్చకు విపక్షాలు పట్టుబట్టాయి. మోడీ సర్కార్ లక్ష్యంగా విపక్షనేత రాహుల్ గాంధీ విమర్శలతో విరుచుకుపడ్డారు. రాహుల్ వివాదాస్పద వ్యాఖ్యలను స్పీకర్ ఆదేశాలతో రికార్డులనుంచి తొలగించినట్లు లోక్‌సభ సెక్రేటేరియట్‌ప్రకటించడం పెనుదుమారం రేపింది. తన వ్యాఖ్యలను పునరుద్ధరించాలని రాహుల్ గాంధీ లోక్‌సభ స్పీకర్‌కు లేఖరాసారు. మోడీప్రభుత్వం విపక్ష నేతలపై ఈడీ, సిబిఐ దాడులతో వేధింపులకు గురిచేస్తోందని రాహుల్ విమర్శించారు.ఎన్డీయే హయాంలోప్రజాస్వామ్యం,రాజ్యాంగం ప్రమాదంలోపడ్డాయని ఆందోళన వ్యక్తంచేసారు. విపక్షాల విమర్శలన్నింటినీ ప్రధానిమోడీ తనదైనశైలిలో తిప్పికొట్టారు.

## సిఎం రేవంత్‌తో షర్మిల భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై2:** కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మంగళవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈనెల 8న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి కార్యక్రమానికి హాజరు కావాలని ఆమె ఆహ్వానించారు. ఈ సందర్భంగా షర్మిలకు సిఎం శాలువా కప్పి సత్కరించారు. పుష్పగుచ్ఛం అందించారు. షర్మిల ఆ తర్వాత ప్రజాభవన్‌లో తెలంగాణ డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్కను కలిశారు. ఆయను కూడా జయంతి కార్యక్రమానికి ఆహ్వానించారు. ఈనెల 8న విజయవాడలో వైఎస్సార్ 75వ జయంతి వేడుకలను నిర్వహించనున్నట్లు షర్మిల తెలిపారు. ఈ వేడుకలకు ఆమె పలువురు తెలంగాణ కాంగ్రెస్ నేతలను హ్వానిస్తున్నారు. మంత్రి పొన్నం ప్రబాకర్‌ను కూడా ఆహ్వానించారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 02/07/2024
M.R.P. ₹.2/-

DrawDate on:02/07/24

THANGAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 585208
2nd Prize Rs.7000/- 38282
3rd Prize Rs.3500/-
11446 19701 19826 37117 41036
43563 58683 75333 78341 85188
4th Prize Rs.200/-
0105 0346 0713 1164 4062
4157 4517 7522 7787 9703
5th Prize Rs.100/-
0974 3747 4458 4667 4858
5841 5905 5982 8644 9494
6th Prize Rs.50/-
087 119 245 316 491
565 642 735 899 953

NALLANERAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 232323
2nd Prize Rs.7000/- 41859
3rd Prize Rs.3500/-
05209 06113 17551 18193 19081
37209 49862 52037 81201 83046
4th Prize Rs.200/-
0108 0608 0616 3014 3239
4527 5283 8411 9312 9836
5th Prize Rs.100/-
0654 1464 2019 2099 2796
3341 4129 5358 8053 9063
6th Prize Rs.50/-
051 154 270 367 424
569 660 702 803 983

DrawDate on:02/07/24

KUMARAN SERIES Dr No:1
1st Prize Rs.100000/- 149311
2nd Prize Rs.7000/- 35733
3rd Prize Rs.3500/-
23391 30103 32233 42602 48791
58827 80890 86776 88453 89055
4th Prize Rs.200/-
1832 2146 2814 3508 3597
3637 5713 7261 8299 9876
5th Prize Rs.100/-
0574 0763 0992 2976 3619
3894 8389 8415 8777 9218
6th Prize Rs.50/-
063 104 259 355 469
571 677 730 874 908

VISHNU SERIES Dr No:1
1st Prize Rs.100000/- 663803
2nd Prize Rs.7000/- 45910
3rd Prize Rs.3500/-
03909 06566 10213 25378 37441
40771 48214 49652 96259 97657
4th Prize Rs.200/-
0021 0903 1059 1996 2682
3462 4210 4327 5487 8751
5th Prize Rs.100/-
1047 1790 2893 2961 5078
6124 6358 6371 9408 9972
6th Prize Rs.50/-
050 117 298 372 473
548 603 718 850 962

DrawDate on:02/07/24

SWARNALAXMI SERIES Dr No:1
1st Prize Rs.100000/- 532110
2nd Prize Rs.7000/- 65635
3rd Prize Rs.3500/-
19103 21284 32918 43415 54159
65299 65882 76359 87243 98286
4th Prize Rs.200/-
0124 2055 4256 4441 4820
7323 7811 8137 8893 9908
5th Prize Rs.100/-
1153 1644 1797 3796 4416
4654 6470 6861 7089 9257
6th Prize Rs.50/-
006 154 221 305 485
553 683 777 846 943

LION SERIES Dr No:1
1st Prize Rs.100000/- 153443
2nd Prize Rs.7000/- 86103
3rd Prize Rs.3500/-
18187 29103 31370 42931 53729
64270 64936 75187 75716 97600
4th Prize Rs.200/-
2295 3536 4601 5341 6060
7191 7323 8533 9139 9936
5th Prize Rs.100/-
1570 2274 2451 3557 3958
4055 4771 6673 7613 7667
6th Prize Rs.50/-
026 172 264 377 499
584 643 701 885 950

THE GOVERNMENT OF BODOLAND
Results of 02/07/2024
M.R.P. ₹.10/-

DrawDate on:02/07/24

NAGARAJA SERIES Dr No:1
1st Prize Rs.5000/- NB 687734
2nd Prize Rs.1000000/- 211769
3rd Prize Rs.7000/- 91015
4th Prize Rs.3500/-
03604 19071 32798 56361 57802
67745 68907 69808 79456 89372
5th Prize Rs.200/-
1330 1526 4003 4727 5530
5735 6551 6599 7040 9017
6th Prize Rs.100/-
1245 1371 1807 6523 7294
7458 7526 8319 8725 9691
7th Prize Rs.50/-
023 156 218 323 425
535 646 733 815 916
8st Prize Rs.100000/- 687734
9st Prize Rs. 50000/- 87734
10st Prize Rs. 30000/- 7734
11st Prize Rs. 1000/- 734
12st Prize Rs. 100/- 34
13st Prize Rs. 10/- 4

SINGAM SERIES Dr No:1
1st Prize Rs.5000/- SE 485263
2nd Prize Rs.1000000/- 789223
3rd Prize Rs.7000/- 22360
4th Prize Rs.3500/-
04304 04513 16496 28016 28470
31674 55844 68552 73387 87254
5th Prize Rs.200/-
1794 2060 2478 3049 4421
5588 5641 7783 8546 9854
6th Prize Rs.100/-
0855 1036 4263 4839 5074
6632 6768 7240 7876 9729
7th Prize Rs.50/-
085 130 250 342 469
564 654 741 814 964
8st Prize Rs.100000/- 485263
9st Prize Rs. 50000/- 85263
10st Prize Rs. 30000/- 5263
11st Prize Rs. 1000/- 263
12st Prize Rs. 100/- 63
13st Prize Rs. 10/- 3

DrawDate on:02/07/24

KUIL SERIES Dr No:1
1st Prize Rs.5000/- LB 638728
2nd Prize Rs.1000000/- 157534
3rd Prize Rs.7000/- 40326
4th Prize Rs.3500/-
02947 12947 19831 22854 27089
68116 75666 84433 85832 92325
5th Prize Rs.200/-
0466 0536 0681 5017 5433
6872 6928 8393 9121 9986
6th Prize Rs.100/-
0491 3036 4207 4349 4790
5872 6274 6427 7689 7986
7th Prize Rs.50/-
071 112 292 346 487
529 678 750 800 948
8st Prize Rs.100000/- 638728
9st Prize Rs. 50000/- 38728
10st Prize Rs. 30000/- 8728
11st Prize Rs. 1000/- 728
12st Prize Rs. 100/- 28
13st Prize Rs. 10/- 8

ROSA SERIES Dr No:1
1st Prize Rs.5000/- SG 931689
2nd Prize Rs.1000000/- 393586
3rd Prize Rs.7000/- 05816
4th Prize Rs.3500/-
00320 08649 09491 09732 21301
38636 44192 75885 79699 98140
5th Prize Rs.200/-
0763 3190 3234 4215 4274
4694 4876 5302 7883 9481
6th Prize Rs.100/-
1264 1315 3194 3394 4422
6724 6899 7401 7457 8466
7th Prize Rs.50/-
007 196 241 384 487
582 698 757 803 973
8st Prize Rs.100000/- 931689
9st Prize Rs. 50000/- 31689
10st Prize Rs. 30000/- 1689
11st Prize Rs. 1000/- 689
12st Prize Rs. 100/- 89
13st Prize Rs. 10/- 9

DrawDate on:02/07/24

DEAR SERIES Dr No:1
1st Prize Rs.5000/- BK 216076
2nd Prize Rs.1000000/- 647391
3rd Prize Rs.7000/- 74741
4th Prize Rs.3500/-
05741 18327 28734 35325 38908
44638 49529 81891 81901 92888
5th Prize Rs.200/-
1650 2032 3595 5007 5008
5231 6332 8318 8804 9258
6th Prize Rs.100/-
1456 1463 3554 3601 4452
4911 7042 7222 7987 9250
7th Prize Rs.50/-
038 198 243 339 449
586 696 765 866 917
8st Prize Rs.100000/- 216076
9st Prize Rs. 50000/- 16076
10st Prize Rs. 30000/- 6076
11st Prize Rs. 1000/- 076
12st Prize Rs. 100/- 76
13st Prize Rs. 10/- 6

ABBLE SERIES Dr No:1
1st Prize Rs.5000/- DH 249610
2nd Prize Rs.1000000/- 863607
3rd Prize Rs.7000/- 53398
4th Prize Rs.3500/-
01197 03482 36328 38995 42869
44783 45514 58323 64691 84046
5th Prize Rs.200/-
1224 2674 4384 5160 6381
7077 7250 8239 8892 8935
6th Prize Rs.100/-
1858 2742 2800 3042 3633
3861 5647 7210 8115 8767
7th Prize Rs.50/-
063 100 247 385 495
569 605 714 816 924
8st Prize Rs.100000/- 249610
9st Prize Rs. 50000/- 49610
10st Prize Rs. 30000/- 9610
11st Prize Rs. 1000/- 610
12st Prize Rs. 100/- 10
13st Prize Rs. 10/- 0

# వారానికో జిల్లా వెళ్తా..

>> తమ విభాగాలపై పట్టు సాధించాలని చెప్పారు. త్వరలోనే వారానికో జిల్లా పర్యటనకు వెళుతానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సమావేశంలో వెల్లడించారు. ప్రభుత్వ పథకాలు,అభివృద్ధి పనులతో పాటు క్షేత్ర స్థాయిలో వివిధ కార్యక్రమాలు అమలు తీరును స్వయంగా పరిశీలిస్తానని చెప్పారు. అక్కడి ప్రజలను కలుసుకునేలా తన పర్యటన ఉంటుందని అధికారులను అప్రమత్తం చేశారు. త్వరలోనే తన జిల్లా పర్యటనల షెడ్యూల్ విడుదల చేస్తామని చెప్పారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి వంద రోజుల్లోనే ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల్లో ఐదు గ్యారంటీలను అమలు చేసిందన్నారు. తర్వాత వంద రోజులు ఎన్నికల కోడ్ కారణంగా ప్రభుత్వ కార్యక్రమాలు,పనులు నిలిచిపోయాయని,ఇకపై అధికారులు విధిగా పరిపాలపైనే దృష్టి సారించాలని ఆదేశించారు. దేశంలోనే అన్ని రాష్ట్రాలకు అదర్శంగా ఉండేలా తెలంగాణను తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని అన్నారు. తమ శాఖల పనితీరును మెరుగుపరిచేందుకు అవసరమైతే అధికారులు,సిబ్బంది ప్రక్షాళన చేసుకోవాలని సిఎం సూచించారు. రాష్ట్రంలో ప్రజలకు ఉపయోగపడే కొత్త కార్యక్రమాలు, వినూత్న ఆలోచనలను ఎప్పటికప్పుడు నేరుగా సిఎంవోతో పంచుకోవాలని సూచించారు. ఒక్కో అధికారి ఒక్కో ఫ్లాగ్‌షిప్ ఐడియాను రెండు వారాల్లో ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు. ప్రజలకు సుపరిపాలనను అందించేందుకు అధికారులు క్రమశిక్షణ పాటించాలని, ప్రభుత్వ ప్రాధాన్యతలను గుర్తించి ప్రజా ప్రయోజనాలకు ప్రాధాన్యమివ్వాలని సిఎం చెప్పారు. వేళపాళలను తప్పనిసరిగా పాటించాలని, ప్రతి రోజు టైమ్ ప్రకారం సెక్రటేరియట్‌లో అందుబాటులో ఉండాలని కోరారు. కేవలం ఆఫీసులకు పరిమితం కాకుండా తమ విభాగం పనితీరును పర్యవేక్షించేందుకు వారానికి ఒక రోజు విధిగా జిల్లాలకు క్షేత్ర పర్యటనకు వెళ్లాలని ఆదేశించారు. నెలకోసారి అన్ని జిల్లాల ఉన్నాధికారులతో సమావేశం ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత విభాగం చేపట్టిన కార్యక్రమాలు,జరుగుతన్న పనుల పురోగతిని తెలుసుకోవాలని సూచించారు. చాలా జిల్లాల్లో కలెక్టర్లు,ఆఫీసులు దాటడం లేదని ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఐఏఎస్ అధికారులు ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని తమ అనుభవంతో సుపరిపాలన విధానాలు అమలు చేయాలని సూచించారు. విధిగా కలెక్టర్లు కూడా క్షేత్ర పర్యటనకు వెళ్లేలా చూడాలని ముఖ్యమంత్రి... సిఎస్ శాంతికుమారిని ఆదేశించారు. ఆసుపత్రులు,అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ సేవలందించే అన్ని విభాగాలను అప్పుడప్పుడు విజిట్ చేయాలని చెప్పారు. ప్రజల సమస్యలు, ఇబ్బందులు, అనూహ్యంగా జరిగే సంఘటనలు, దుర్ఘటలన్నింటా అధికారులు సత్వరమే స్పందించాలని కోరారు. అన్ని శాఖల్లో మెరుగైన విధానాలు అమలు చేయాల్సిన బాద్యత అధికారులదేనని సిఎం గుర్తు చేశారు. వ్యక్తుల ఇష్టాయిష్టాలతో తమ ప్రభుత్వానికి సంబంధం లేదని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. వ్యక్తిగతంగా అధికారులపై రాగద్వేషాలేమీ లేవని, కేవలం పనితీరు ఆధారంగానే అధికారులకు తదుపరి ఉన్నత అవకాశాలు ఉంటాయని, బాగా పనిచేసేవారికి ప్రోత్సాహకాలు ఉంటాయని సిఎం అధికారులకు భరోసా ఇచ్చారు. లేనిపోని సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దని, ముఖ్యమంత్రి కార్యాలయం ఇచ్చే సలహాలు సూచనలు పాటించాలని చెప్పారు. సిఎం వద్ద జరిగిన సమీక్షలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సిఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి పాల్గొన్నారు.

# ఎన్నిసార్లు ఓడినా.. మార్పురాదా?

>> ఎంపిలుగా మనదేనని పదేళ్లలో అవినీతి రహిత పాలన అందించామని, అదిచూసే ప్రజలు మరోసారి మాకు అవకాశమిచ్చారని గత పదేళ్లలోప్రపంచ దేశాల్లో దేశప్రతిష్ట మరింతపెరిగిందని, ఇవాళ ప్రపంచమంతా మనవైపు చూస్తోందని, భారత్‌ప్రథమ్ అనే మా విధాన ఒమరింత ముందుకు తీసుకెళతామని అన్నారు. కొన్ని దశాబ్దాలపాటు దేశంలో బుజ్జగింపు రాజకీయాలు కొనసాగాయని దేశం ఎంతో తీవ్రంగా నష్టపోయిందన్నారు. 2014లో దేశం నిరాశ నిస్పృహలతో కూరుకున్నదని, ప్రజలంతా మార్పుకోరుకున్నారని, అప్పుడు ఏపేపర్‌చూసినా కుంభకోణాల వార్తలే అని గత ప్రభుత్వాల పాలనలో రూపాయిలో 50పైసలు అవినీతిజరిగేదన్నారు. గతంలో గ్యాస్ కెనెక్షణ్లకోసం ఎంపిలచుట్టూ తిరిగేపరిస్థితి ఉందని రేషన్ బియ్యం దొరకడం కష్టంగా ఉండేదని వీటన్నింటితోప్రజలు విసుగెత్తిపోయారన్నారు. మమ్మల్ని ఎన్నుకున్న తర్వాతే ఈ మార్పు వచ్చిందని ప్రజల్లో ఆత్మవిశ్వాసం పెరిగిందన్నారు. దశాబ్దకాలానికి ముందు దేశంలోకి ఉగ్రవాదులు చొరబడి దేశంలో ఎక్కడపడితే అక్కడ దాడులుచేసారని, మేం వచ్చాకే ఉగ్రవాదంపై ఉక్కుపాదంమోపామన్నారు. మెరుపుదాడులుచేసామని, రాజ్యాంగాన్ని తలపై పెట్టుకుని చిందులేస్తున్నవారు జమ్ముకాశ్మీర్‌లో అమలుచేయలేక అంబేద్కర్‌ను అవమానించారన్నారు. జమ్ముకాశ్మీర్‌లో 370వ అధికరణం తొలగించాకే అక్కడ శాంతిభద్రతలు మెరుగయ్యాయని అక్కడ రాళ్ల దాడులు తగ్గాయన్నారురు. గతంలో దోషులు చట్టంనుంచి తప్పించుకున్నారని, 2014 తర్వాత దోషుల ఇళ్లవద్దకూడా బుల్లెట్ల వర్షంక ఉరిసిందని అన్నారు. మేం వచ్చాకే తుప్పుపట్టిన చట్టాలన్నీ రద్దుచేసామనిమోడీ పేర్కొన్నారు.

**పిల్లాడి తీరులో మార్పురాలేదు..రాహుల్‌పై ఛలోక్తులు**

ఇండియాకూటమి నేతగా వచ్చినరాహుల్‌పై ప్రధానిమోడీ ఛలోక్తులతోసభలో నవ్వులు కురిపించారు. చిన్నపిల్లాడి మనస్తత్వం ఇంకా పోలేదని, చట్టసభలో ఆలింగనంచేసుకుంటారు. కన్నుగీటి వెళతారని ఎద్దేవాచేసారు. కాంగ్రెస్ పార్టీ ఒక పరాన్నజీవి వంటిదని, ఆపార్టీమిత్ర పక్షాల ఓట్లను సైతం తినేస్తుందని సెటైర్లువేసారు. రాజకీయంగా యువరాజుకు ఇంకా పరిణతి రాలేదన్నారు. పిల్లాడి తీరు మారాల్సి ఉందని తననికొడుతున్నారంటూ దొంగ ఏడ్పులు ఏడ్చాడని అన్నారు. ఆ పిల్లాడు సభలో కన్నుకొట్టిన తీరును అంతాచూసారన్నారు. కాంగ్రెస్‌పార్టీపై ధ్వజమెత్తిన మోడీ హిందువులను ఉగ్రవాదులుగా చూస్తున్నదని ఆరోపించారు. ఒబిసి వర్గాలను దొంగలుగా చిత్రిస్తోందని, అబద్దాల రాజకీయాలు ఎంతోకాలం నిలబడవన్నారు. చివరకు ఈవిఎంలపైనా బురదజల్లారన్నారు. రాజ్యాంగం రిజర్వేషన్లున రాఫెల్‌పైనా దుష్ప్రచారంచేసారన్నారు. ఎల్ఐసి బ్యాంకులు, అగ్నివీర్‌లోనూ అబద్ధాలు చెప్పారన్నారు. రైతులకు ఎంఎస్‌పి ఇవ్వడంలేదని అన్నారని ఇలాంటి కల్లబొల్లి కబర్లు ప్రజలు నమ్మలేదన్నారు. ఎస్సీ ఎస్టీలకు కాంగ్రెస్ వ్యతిరేకం అని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చెప్పారని, నెహ్రూ ప్రభుత్వ విధానాలు నచ్చకే ఆయన రాజీనామాచేసారని ప్రధానిమోడీ గుర్తుచేసారు.


మంగళవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ముతో భేటీఅయిన కేంద్ర మంత్రులు అమిత్ షా, బండి సంజయ్

## డ్రగ్స్ నిర్మూలనకు పోలీసులు నిరంతరం కృషి చేయాలి

### హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ కాపాడాలి: సిఎం రేవంత్

**హైదరాబాద్, జులై 2, ప్రభాతవార్త:** తెలంగాణలో అతిపెద్ద సమస్యగా మారుతున్న మాదకద్రవ్యాలను సమూలంగా నిర్మూలించాల్సిన అవసరం వుందని, ఈ విషయ ంలో పోలీసులు సరిహద్దులో సైనికుల్లా నిరంతరం కృషి చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. పోలీసులు రాజకీయ నిఘాలను పక్కన పెట్టి నేరాల నియంత్రణకు ప్రాధాన్యం ఇవ్వాలని సిఎం కోరారు. బంజారాహిల్స్‌లోని పోలీసు కమాండ్ కంట్రోల్‌లో మంగళవారం నాడు హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషన రేట్ల పోలీసు ఉన్నతాధికారులతో జరిగిన సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఒకప్పుడు రాష్ట్రంలో గుడుంబా సమస్యగా వుండేదని, నేడు ఇది లేకున్నా డ్ర గ్స్ మహమ్మారిలా మారుతోందని అన్నారు. పట్టణ ప్రాంతాల నుంచి గ్రామీణ ప్రాంతాల వరకు డ్రగ్స్ సమస్య తీవ్రరూపం దాలుస్తోందని, దీనిని మొగ్గ దశలోనే తుం చి వేయాలని ఆయన తెలిపారు. యువత దీనికి బానిసలుగా మారకుండా చూడాల్సిన బాధ్యత పోలీసులపై వుందని సిఎం అన్నారు. ఎంత ఉన్నతవంతులు, సంపన్న వంతులైనా తమ పిల్లలు డ్రగ్స్ బారినపడితే చూస్తూ ఊరుకోలేరని, ఈ క్రమంలో మాదక ద్రవ్యాల విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరించాలని ఆయన ఆదేశి ంచారు. ఆంధ్రప్రదేశ్, ఒడిషాల నుంచి తెలంగాణకు గంజాయి వస్తున్నట్లు పోలీసుల వద్ద వున్న సమాచారం చెబుతోందని, దీనిపై ఉక్కుపాదం మోపాలని ఆయన కో రారు. ఈ విషయంలో సరిహద్దులో సైనికుల్లా పోలీసులు సమిష్టిగా వ్యవహరించి గంజాయి రాకను అడ్డుకోవాలని, ఇతర మాదకద్రవ్యాలను కూడా నిరోధించాలని ఆ యన కోరారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పోలీసు శాఖలో సిఐడి, ఎసిబి, గ్రే హౌండ్స్, ఆక్టోపస్ వంటి విభాగాలు ఏర్పాటు చేశారని, ప్రస్తుతం సైబర్ నేరా లు, మాదకద్రవ్యాల సమస్య ఎక్కువైనందున యాంటి నార్కోటిక్ బ్యూరో, సైబర్ సెక్యూరిటీ బ్యూరో విభాగాలు కొత్తగా ఏర్పాటు చేసినట్లు సిఎం తెలిపారు. ఈ రెం డు విభాగాల పనితీరు అద్భుతంగా వుందని, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఇందులో పనిచేసే అధికారులు మరింత అప్‌డేట్ కావాలని ఆయన కోరారు. ఇం దుకు అవసరమైన సామర్థాలను పెంచుకుని, నేరగాళ్ల భరతం పట్టాలని, బాధితులకు న్యాయం అందించాలని సిఎం అభిలషించారు. డ్రగ్స్‌ను నిర్మూలన, సైబర్ నేరా ల నివారణలో ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని సిఎం కోరారు. దేశ వ్యాప్తంగా అమల్లోకి వచ్చిన కొత్త క్రిమినల్ చట్టాలపై పోలీసులు పూర్తిగా అవగాహన పెంచుకోవా లని, ఇందుకు అవసరమైన శిక్షణను పొందాలని రేవంత్ రెడ్డి కోరారు. సుశిక్షితులైన పోలీసులు తమ విధుల్లో మెరుగ్గా రాణించగలరని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 03-07-2024, బుధవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
ద్వాదశి ఉ.7.11
రోహిణి తె.4.07
వర్జ్యం రా.8.17-9.51
దు.ము.11.53-12.46
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**వృషభం :** కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు. సోదరుల నుండి ధనలాభం.

**మిథునం:** రుణాలను కొంతవరకు తీరుస్తారు. చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు.

**కర్కాటకం:** శ్రమాధికం. పనులలో జాప్యం పెరిగిన చివరికి పూర్తి చేస్తారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**సింహం :** వృత్తి వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఆకస్మిక ధనలాభం పొందుతారు.

**కన్య :** సోదరులతో ఏర్పడిన తగాదాలు పరిష్కరించుకొంటారు. ధనలాభం.

**తుల :** నూతన మిత్రులు పరిచయమై కొత్త పనులకు శ్రీకారం చుడతారు. వాహన, భూయోగాలు పొందుతారు.

**వృశ్చికం:** దూర ప్రయాణాలు లాభిస్తాయి. మిత్రులను కలిసి కష్టసుఖాలు పంచుకుంటారు.

**ధనుస్సు:** పాత మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**మకరం:** సంతానం నాకు నూతన ఉద్యోగవకాశాలు పొందుతారు. విద్యా, వివాహ యత్నాలు అనుకూలిస్తాయి.

**కుంభం :** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. వివాదాలకు కోపతాపాలకు దూరంగా వుండండి.

**మీనం :** ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## 'నీట్' లీకేజీలపై కఠిన చర్యలు

>> ప్రసంగించిన మోడీ నీట్‌ప్రశ్నాపత్రి లీక్ నిందితులను కఠినంగా శిక్షిస్తామన్నారు. విద్యావ్యవస్థను బలోపేతంచేసే చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం చర్చ సందర్భంగా లోక్‌సభలోప్రసంగించినమోడీ లీక్‌ఘటన పైవేగంగా దర్యాప్తు జరుగుతున్నదన్నారు. ఇప్పటికే సిబిఐకి దర్యాప్తు అప్పగించామని, మూడు రాష్ట్రాల్లో కేసులు నమోదయ్యాయని, ఆరుగురుకిపైగా అరెస్టు చేసారన్నారు. ప్రతిపక్షాలు భావిస్తున్నట్లు నీట్‌పై ప్రభుత్వం ఎప్పటికీ వెనకడుగు వేయదన్నారు. పరీక్ష నిర్వహణను మరింతగా పటిష్టంచేస్తున్నట్లు చెప్పారు. నీట్ లీకేజి అంశాన్ని ప్రతిపక్షాలు రాద్ధాంతంచేస్తున్నాయని, రాజకీయం చేస్తున్నాయని మండిపడ్డారు.

## 213 మంది ఖైదీలు నేడు విడుదల

>> కూడా వున్నారు. కాగా విడుదలవుతున్న ఖైదీల పునరావాసం కోసం చర్లపల్లి జైలు వద్ద ప్రత్యేకంగా జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నారు. వీరిలో మెజారిటీ ఖైదీలకు జైళ్ల శాఖ పెట్రోల్ బంకుల్లో ఉద్యోగం ఇవ్వానున్నారని తెలిసింది. బాగా చదువుకున్న వారు, సాంకేతిక పరిజ్ఞానం వున్న వారు, సాఫ్ట్‌వేర్ రంగంపై నైపుణ్యం కలిగిన వారి కోసం ప్రైవేటు కంపెనీలను జైళ్ల శాఖ పిలిపించింది. ఈ కంపెనీల ప్రతినిధులు విడుదల కానున్న ఖైదీలను ఇంటర్వ్యూ చేసి తగిన ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నారు. అంతకన్నా ముందు విడుదలవుతున్న ఖైదీలకు జైళ్ల శాఖ భవిష్యత్తులో ఎలా బతకాలనేదానిపై కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇవ్వ నుంది. ఈ కార్యక్రమం జైళ్ల శాఖ డిజి డాక్టర్ సౌమ్యామిశ్రా ఆధ్వర్యంలో జరగనుంది.

## భారీ ఎన్‌కౌంటర్

>> ఎస్టీఎఫ్ బీఎస్‌ఎఫ్ ఐటీబీటీ భద్రతా బలగాలు ఉమ్మడి కూంబింగ్ నిర్వహించారు. కూంబింగ్ చేస్తున్న భద్రతా బలగాలకు మావోలు తారసపడడంతో ఇరువురు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. కాల్పుల్లో 11 మంది మావోయిస్టులు మృతిచెందగా మరికొంత మంది గాయపడినట్లు ఛత్తీస్‌ఘడ్ పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. మృతిచెందిన మావోయిస్టుల మృతదేహాలను అటవీ ప్రాంతం నుంచి తరలించేందుకు పోలీసు అధికారులు కృషి చేస్తున్నారు.

## పారిశ్రామికవేత్త విజయ్‌మాల్యాపై వారంట్లు జారీ



**ముంబయి, జులై 2:** వాణిజ్యబ్యాంకులకు రుణాలు ఎగవేసి పరారీ అయ్యారన్న ఆరోపణలు ఎదు ర్కొంటున్న వ్యాపార వేత్త విజయ్ మాల్యాపై నాన్ బెయిలబుల్ వారంట్ జారీ అయింది. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకుకు చెందిన 180 కోట్ల రుణం ఎగవేసిన కేసులో ముంబ యిలోని ప్రత్యేక కోర్టు ఈ వారంట్ జారీచేసింది. 29న ప్రత్యేక సిబిఐ కోర్టు న్యాయ మూర్తి నాయక్ నింబాల్కర్ ఈ వారంట్‌ను జారీచేసారు. పూర్తి ఉత్తర్వులు జులై 1న వెలుగులోకి వచ్చాయి. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ మాజీ ప్రమోటర్ అయిన మాల్యాపై 2007 నుంచి 2012 మధ్య కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ కోసం ఐఒబి బ్యాంకు నుంచి పొందిన రుణాలను మాల్యా ఎగవేతకు పాల్పడ్డారంటూ సిబిఐ కేసు నమోదు చేసింది.

ఉద్దేశపూర్వకంగా చెల్లింపుల ఎగవేతకు పాల్ప డ్డారని పేర్కొంది. దీనితో ప్రభుత్వ బ్యాంకుకు రూ.180 కోట్లకుపైగా నష్టం వాటిల్లిందని తెలిపింది. ఛార్జిషీట్‌లోని వివరాలను పరిగణనలోనికి తీసుకున్న సిబిఐ ప్రత్యేక కోర్టు విజయ్ మాల్యాను రప్పించేందుకు ఓపెన్ ఎండెడ్ నాన్‌బెయిలబుల్ వారంట్‌ను జారీచేయ డానికి ఇదే సరైన కేసు అని పేర్కొంది.

# ఇక నుంచి ఆన్‌లైన్‌లో సిఎంఆర్‌ఎఫ్ దరఖాస్తుల స్వీకరణ

### సచివాలయంలో వెబ్‌సైట్‌ను ప్రారంభించిన సిఎం రేవంత్‌రెడ్డి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 2:** ముఖ్యమంత్రి సహాయ నిధి(సిఎంఆర్‌ఎఫ్) దరఖాస్తులను ఇక నుంచి ఆన్‌లైనలో స్వీకరించనున్నారు. సిఎంఆర్‌ఎఫ్ నిధులు పక్కదారి పట్టకుండా పారదర్శకతతో నిర్వహించాలని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇందుకోసం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో వెబ్‌సైట్‌ను రూపొందించారు. సచివాయ లంలో సిఎం రేవంత్‌రెడ్డి ఈ వెబ్‌సైట్‌ను మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో సిఎంఆర్‌ఎఫ్ నిధులు పక్కదారి పెట్టిన నేపథ్యంలో ఈ విధానాన్ని రూపొందిం చారు. ఇక ముందు ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తులను ఈ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. సిఎం ఆర్‌ఎఫ్ కోసం తమ వద్దకు వచ్చేవారి వివరాలు తీసుకొని ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలు తమ సిఫార్సు లేఖను జత చేసి అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అప్లికేషన్‌లో సంబం ధిత దరఖాస్తుదారుల బ్యాంక్ అకౌంట్ నెంబర్ తప్పనిసరిగా ఇవ్వాలి. అప్‌లోడ్ చేసిన తర్వాత సిఎంఆర్‌ఎఫ్‌కు సంబంధించిన ఒక కోట్ ఇస్తారు. ఆ కోడ్ ఆధారంగా ఒరిజనల్ మెడికల్ బిల్లులను సచివాలయంలో అందజేయాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ ద్వారా అప్లికేషన్‌ను సంబంధిత ఆసుపత్రులకు పంపించి నిర్ధారించుకుంటారు. అన్ని వివరాలు సరిగ్గా ఉంటే సిఎంఆర్‌ఎఫ్ అప్లికషన్‌ను ఆమోదించి చెక్‌ను సిద్ధం చేస్తారు. చెక్‌పైన తప్పనిసరిగా దరఖాస్తుదారుడి అకౌంట్ నెంబర్‌ను ముద్రిస్తారు. దీని వల్ల చెక్ పక్కదారి పట్టే అవకాశం ఉండదు. ఆ తర్వాత ప్రజాప్రతినిధులు చెక్‌లను స్వయంగా దరఖాస్తుదారులకు అంద జేస్తారు. ఈనెల 15 తర్వాత సిఎంఆర్‌ఎఫ్ దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా మాత్రమే స్వీకరిస్తారు. సిఆర్‌ఎఫ్‌తెలంగాణ గవర్నమెంట్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు అందుబాటులో ఉంటుంది.

## చిత్రహింసలు, మనోవేదనకు గురై అశ్వారావుపేట ఎస్సై ఆత్మహత్యాయత్నం

### ఉన్నతాధికారులు, కిందిస్థాయి సిబ్బంది వేధింపులు

**కొత్తగూడెం, జులై 2, ప్రభాతవార్త:** ఉన్నతస్థాయి అధికారితోపాటు ఆయన అండదండలతో తన కింది స్థాయి సిబ్బంది కూడా కులదూషణ చేయడం, సూటిపూటి మాటలతో చిత్రహింసలకు గురి చేయడం, విధినిర్వహణలో సైతం తనపట్ల చులకన భావంతో ఉండటంతో వెరసీ తీవ్ర మనోవేదనకు గురైన సబ్ ఇన్‌స్పెక్టర్ పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తీరా పురుగులమందు తాగిన తర్వాత తన భార్య, పిల్లలు గుర్తుకురావడంతో వారి కోసమైనా బతకాలనే ఆశతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

అశ్వారావుపేట ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న శ్రీరాముల శ్రీనివాస్ తన పైఅధికారి సీఐ రెడ్డి, తన కిందిస్థాయి కానిస్టేబుళ్లు నలుగురు తనను చిత్రహింసలకు గురి చేస్తున్నారని, ఇబ్బందులు కలిగిస్తున్నారని, వారి వల్లనే తాను పురుగుల మందు సేవించి ఆత్మహత్యా యత్నానికి పాల్పడు తున్నట్లు తన ఫోన్ నుంచి బంధువులకు ఆఖరి మెసేజ్ చేశాడు. ఆ విషయం బయటికి రావడంతో వాస్తవాలు వెలుగు చూస్తున్నాయి.

**ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని కుల సంఘాల డిమాండ్**

ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యా యత్నానికి కారకులైన సీఐ, కానిస్టేబుళ్లపై ఉన్నతస్థాయి విచారణ జరిపించి ఎస్సైకి న్యాయం చేయాలని కుల, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. కుల దూషణ చేయడం, వేదింపులకు గురి చేయడం సరికాదని, అలాంటి అధికారులను గుర్తించి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీని కలిసి వినతి పత్రాలు కూడా అందించారు. దళిత పోలీస్ అధికారుల పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించే వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వారు కోరుతున్నారు.

## ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసిన ప్రభుత్వం

## మారనున్న దేవాలయాల రూపురేఖలు

**హైదరాబాద్, జులై 2, ప్రభాతవార్త :** తెలంగాణలో దేవాలయాల రూపురేఖలు మారనున్నాయి. దేవాలయాల్లో మరమ్మ తులు, అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. దేవాదాయ శాఖ, ఆర్కియాలజీ శాఖలతో సంయుక్త కమిటీ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆలయాలచారిత్రక, వారసత్వ సం పదను పరిరక్షించాలని లక్ష్యంతో ప్రభు త్వం ఈ కమిటీని ఏర్పాటు చేసింది. పలు దేవాలయాలు శిథిలావస్థలో ఉన్నట్లు ప్రభు త్వం గుర్తించింది. వాటిలో కొన్ని దేవాదాయ శాఖ పరిధిలో ఉండగా, మరి కొన్ని ఆర్కియాలజీ శాఖ ఆధ్వర్యంలో ఉన్నాయి. ఈ రెండు శాఖలు సమన్వ యంతో పనిచేసి ఆలయాల చారిత్రక, వారసత్వ సంపదను పరిరక్షించాలని ప్రభుత్వం భావించింది. ఇందుకు అను గుణంగా రెండు శాఖలతో సంయుక్త కమిటీని ఏర్పాటు చేసింది. సంయుక్త కమిటీకి ఛైర్‌పర్సన్‌గా దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి, కన్వీనర్‌గా హెరిటేజ్, ఆర్కియాలజీ శాఖ డైరెక్టర్ వ్యవహరిస్తారు. దేవాలయాలకు అవసరమైన మరమ్మత్తులు, పునర్నిర్మాణం, ఇతర అభివృద్ధిపై కమిటీ ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వనుంది.

## గందరగోళంగా జడ్పీ సర్వసభ్య సమావేశం

### మధ్యలోనే వెళ్లిపోయిన కరీంనగర్ జిల్లా కలెక్టర్

### డిఇఓను సస్పెండ్ చేయ్యాలి: ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**కరీంనగర్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా ప్రజా పరిషత్ చివరి(23వ) సర్వసభ్య సమావేశం గందర గోళంగా కొనసాగింది... మంగళవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని జడ్పీ సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం జడ్పీ ఛైర్ పర్సన్ కనుమల్ల విజయ అధ్యక్షతన కొనసాగింది... అందులో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జడ్పీ సీఈవో, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, జిల్లా జడ్పీటీసీ, ఎంపీపీలు, అధికారులు పాల్గొన్నారు... సర్వసభ్య సమావేశంలో వివిధ అంశాలపై చర్చ జరగాల్సి ఉండగా మధ్యలోనే సభ నిలిచిపోయింది... మొదట హెల్త్‌పై చర్చ జరుగగా అందులో అధికారులు ఇచ్చిన నివేదికల ప్రజాప్రతినిధులు ప్రశ్నించారు... జిల్లాలో ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం కృషి చేయాలన్నారు... తర్వాత అంశం విద్యాశాఖపై చర్చ వచ్చే సరికి హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మొదట లేచి డీఈఓను సస్పెండ్ చేయాలని పట్టుబట్టడంతో కలెక్టర్ మధ్యలో వెళ్లిపోతుండగా బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు అడ్డుకొని నిరసన తెలిపారు.... నిరసన పట్టించుకోకుండా కలెక్టర్ వెళ్ళిపోయారు.. అదేవిధంగా డిఈఓ కూడా వెంటనే సభ నుండి వెళ్ళిపోయారు.

**ఐదేళ్లలో అభివృద్ధి చేశాము: జడ్పీ ఛైర్ పర్సన్** గత ఐదేండ్ల కాలంలో కరీంనగర్ జిల్లాను అభివృద్ధి చేశామని జడ్పీ ఛైర్ పర్సన్ కనుమల్ల విజయ తెలిపారు.. అన్ని విషయాల్లో సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికారులకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

**డిఇఓకు నోటీసులు పంపిస్తా: ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి** హుజురాబాద్ నియోజక వర్గంలో గతంలో విద్య వ్యవస్థ బలోపేతం కోసం రివ్యూ మీటింగ్ పెడితే, మండల విద్యాశాఖ అధికారులు ఇద్దరికి ఎందుకు పంపించారో జిల్లా విద్యాశాఖ అధికారి తెలపాలని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు... అప్పుడు సభలో గందరగోళం నెలకొంది.. దీంతో కలెక్టర్ సమావేశం నుండి వెళ్లిపోయారు... సభలో డీఈఓ సస్పెండ్ చేయాలని కోరుతూ తీర్మానం చేయడంతో సమావేశం కొనసాగింది... స్పీకర్‌తో భేటీ అనంతరం ప్రివిలేజ్ కమిటీ నోటీసులు పంపిస్తానని ఎమ్మెల్యే అన్నారు... చట్టపరంగా తన హక్కుల కోసం పోరాడతానని తెలిపారు. కేసీఆర్ కిట్స్ పంపిణీ చేయాలని ఎమ్మెల్యే పట్టుబట్టారు.

# దేవాదాయ భూముల్లో సోలార్ పవర్‌ప్లాంట్ల ఏర్పాటు

### త్వరలో ఉద్యోగుల బదలీలు, ప్రమోషన్లకు మార్గదర్శకాలు: మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, జులై 2, ప్రభాతవార్త :** దేవాదాయ భూముల పరిరక్షణ, ఆదాయమే లక్ష్యంగా దేవాదాయ శాఖ భూముల్లో సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు కార్యాచరణకు రూపొందిం చాలని ఆ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారు లను ఆదేశించారు. ఆదాయం లేని శిథిలావస్థకు చేరుకున్న దేవాలయాల పురోగతికి సీజీఎఫ్ నిధులు వెచ్చించి సార్థకత చేకూర్చాలని అధికారులకు సూచించారు. మంగళవారం సచివాలయంలో దేవాదాయ భూముల్లో సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు, బోనాల ఉత్సవాలకు నిధుల మంజూరు, తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి కొండా మాట్లాడుతూ దేవాలయాల ఉపరితలాలపై సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు పరిశీలించాలని సూచించారు. ప్రాథమికంగా భద్రకాళి దేవాలయం, యాదగిరిగుట్ట దేవాలయాలపై ఎన్టీపిసి ఆధ్వర్యంలో రూఫ్ టాప్ సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు కార్యాచరణ రూపొందించాలన్నారు. దీంతో దేవాదాయ శాఖకు ఉచిత విద్యుత్ లభించడంతో పాటు ఆదాయం కూడా సమకూరుతుందనీ, ప్రభుత్వ పాలసీని అనుసరించి పంచాయతీరాజ్, రెడ్కో, టీఎస్ డిస్కమ్‌తో చర్చించి మార్గదర్శకాలు రూపొందించాలన్నారు.

సీజీఎఫ్ నిధులకు సంబంధించి ప్రత్యేకంగా హెడ్ ఆఫ్ అకౌంట్‌ను రూపొందంచాలనీ, దేవాలయాల పునరుద్ధరణకు ఆ నిదుల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మరికొన్ని రోజుల్లో బోనాల ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో దేవాలయాలకు నిధులు విడుదల ప్రారంభించాలని ఆధికారులను ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డితో కలసి జాతర పోస్టర్‌ను ఆవిష్కరించనున్నట్లు వెల్లడించారు. అలాగే, దేవాదాయ శాఖలో ఏళ్లుగా ప్రమోషన్‌కు నోచుకోని ఉద్యోగులతో పాటు బదిలీల విషయంలో త్వరలోనే మార్గదర్శకాలు జారీ చేస్తామన్నారు. దేవాదాయ శాఖ పరిధిలోని భూములు, షాపుల లీజ్‌లకు సంబంధించి కొత్త మార్గదర్శకాలు రూపొందించాలనీ, ధర్మపురి సంస్కృత కళాశాలలో సిబ్బంది నియామకాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లాలని సమావేశం నిర్ణయించింది. అలాగే, వేములవాడ గోశాలలో కోడెలు మృత్యువాత పడుతున్న అంశంపై ఆరా తీసిన మంత్రి కొండా వాటికి పోషకాహారాన్ని అందించడంతో పాటు ఇతర కోడెల నుంచి వేరు చేసి పోషించాలని సూచించారు.

## రైలు ఢీకొని తండ్రీకూతురు మృత్యువాత

### ఆత్మహత్య చేసుకోబోతున్న తండ్రిని కాపాడబోయిన కూతురు

### మహబూబ్‌నగర్ జిల్లా నవాబుపేటలో ఘటన

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 2, ప్రభాతవార్త:** కుటుంబ కలహాల కారణంగా ఆత్మహత్య చేసుకోబోతున్న తండ్రిని కాపాడబోయి కూతురు కూడా మృత్యు వాత పడ్డ ఘటనలో మహబూబ్‌నగర్ జిల్లా నవాబుపేట మండలంలో చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. నవాబుపేట మండలం చౌడాపూర్ గ్రామానికి చెందిన శివానంద్(52) మహబూబ్‌నగం ఏనుగొండలోని ఎస్‌వీఎస్ దవా ఖాన యజమాని కారు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. తన కూతురు చందన కూడా అదే దవాఖానలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నది. అయితే కుటుంబ కలహాలతో శివానంద్ సోమవారం రాత్రి ఆత్మహత్య చేసుకు నేందుకు రైలు పట్టాలపైకి వెళ్లాడు. గమనించిన కూతురు చందన తండ్రిని బతిమిలాడి కాపాడడానికి వెళ్లింది. అదే క్రమంలో రైలు రావడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. తండ్రి కూతురు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



మారేడ్‌పల్లి కస్తూర్భాగాంధీ కళాశాల గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో జ్యోతిప్రజ్వలన కార్యక్రమంలో ఐటి మంత్రి శ్రీధర్‌బాబు

## రాష్ట్రంలో నిలిచిన 520 మెగావాట్ల విద్యుత్

**హైదరాబాద్, జులై 2, ప్రభాతవార్త :** రాష్ట్రంలో రెండు వేర్వేరు ప్రాంతాల్లోని యూనిట్లలో ఏర్పడిన సమస్యల కారణంగా విద్యుత్ ఉత్పత్తికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఒక యూనిట్‌లో పిడుగు పాటు కారణంగాను, మరో కేంద్రంలో ట్యూబ్ లీక్ అయి విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. ఈ విధంగా 520 మెగావాట్ల విద్యుత్ ఉత్ప త్తికి అంతరాయం ఏర్పడింది. కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని కేటీ పీఎస్‌లో ఉద్యోగులు సమ్మె, వార్షిక మరమ్మతుల కారణంగా 250 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి బ్రేక్ ఏర్పడింది. అలాగే మణుగూరులోని భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో పిడుగు పడటంతో 270 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి అవాంతరాలు ఏర్పడ్డాయి. వీటిలో కేటీపీ ఎస్ ప్లాంట్ పునరుద్ధరణకు 20 రోజుల సమయం, బీటీపీఎస్ ప్లాంట్ మరమ్మతు పనులకు రెండు నెలల సమయం పట్టనున్నట్లు అంచనా.

## విభజన సమస్యలపై ఇద్దరు సిఎంల భేటీ శుభపరిణామం: ప్రొ.కోదండరామ్

**హైదరాబాద్, జులై 2, ప్రభాతవార్త :** విభజన సమస్యల పరిష్కారంపై రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు భేటీ కానుండటం శుభ పరిణామమని టీజేఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరాం అన్నారు. పదేండ్ల సమస్యలపై ప్రజలు ఇప్పటికీ ఏడుస్తున్నారనీ, ఈ భేటీతో సమస్య ముగుస్తుందని భావిస్తున్నానని పేర్కొన్నారు. మంగళవారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ చంద్రబాబు ఏపీ ప్రజల ప్రతినిధిగా, రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల ప్రతి నిధిగా చర్చిస్తారన్నారు. పబ్లిక్ రంగ సంస్థల ఆస్తుల పంపకం, నదీజలాలు, ఉద్యోగుల విభజన వంటి అంశాలపై పరిష్కారం దొరుకుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలి

### మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

**హైదరాబాద్ (కంటోన్మెంట్), జులై 2, ప్రభాతవార్త:** మహిళలు విద్యాపరంగా అభివృద్ధి చెంది సమాజాభివృద్ధి కోసం పాటుపడాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. సికింద్రాబాద్ వెస్ట్ మారేడ్‌పల్లిలోని శ్రీ కస్తూర్భాగాంధీ డిగ్రీ, పిజి కళాశాల స్థాపించి 50 వసంతాలు పూర్తైన సందర్భంగా మంగళవారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన గోల్డెన్ జూబ్లీ స్వర్ణోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందిస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారన్నారు. ఈ సందర్భంగా ఈ కళాశాలలో పూర్వ విద్యార్థినీ డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క సతీమణి, అమ్మ పౌండేషన్ ఛైర్మన్ మల్లు నందినీని ఐటీ మంత్రి శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

కళాశాల ఛైర్మన్ అశోక్ గోపాతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉస్మానియా గ్రాజ్‌వేషన్ అసోసియేషన్ ఎగ్జిబిషన్ సొసైటీ ప్రతినిధులు ప్రొఫెసర్ టీ.వి.గోపాలచారి, డాక్టర్ డి.గంగాధర్ రావ్, సత్యేందర్ వనం, బి.హన్మంతరావ్, మహ్మద్ ఫైముద్దీన్, జి.ఉమా మహేశ్వర్ రావ్, డి.సురేశ్‌కుమార్, డాక్టర్ శైలజా రాజ్, ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా విస్తరించిన రుతుపవనాలు

### ఎపిసహా పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు : ఐఎండి

### అరెంజ్ అలర్ట్ జారీచేసిన వాతావరణ శాఖ

**న్యూఢిల్లీ, జులై 2 :** నైరుతి రుతుపవనాలు నిర్ణీత సమయానికంటే ముందే దేశవ్యాప్తంగా విస్తరించాయని భారత వాతావరణశాఖ వెల్లడించింది. రాజస్థాన్, హర్యానా, పంజాబ్‌లోని మిగతా ప్రాంతాలను రుతుపవనాలు తాకాయని ఐఎండీ పేర్కొంది. ఇంతకుముందు జులై 8 వరకు విస్తరించే అవకాశం ఉందని అంచనా వేసిన ఐఎండి.. తాజాగా మంగళవారం దేశ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలను రుతుపవానాలను తాకాయని పేర్కొంది. ఈ ఏడాది రుతుపవనాలు సాధారణం కంటే ముందే కేరళ, ఈశాన్య ప్రాంతాలకు విస్తరించిన విషయం తెలిసిందే. మరోవైపు రాబోయే పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ రెడ్, ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది. మంగళవారం ఉత్తరాఖండ్, అసోం, మేఘాలయలో భారీ వర్షాలు కురుస్తా యని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఐఎండి రెడ్ అలెర్ట్‌నుప్రకటించింది. గుజరాత్, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసేసూచనలున్నాయంటూ ఆరెంజ్ అలర్ట్‌ను జారీచేసింది. 3న దేశరాజధానితోపాటు పదిరాష్ట్రాలకు ఆరెంజ్ అలర్ట్ జారీచేస్తే ఆంధ్రప్రదేశ్ సహా తొమ్మిది రాష్ట్రాలకు కూడా ఆరెంజ్ అలర్ట్ సూచించింది. నాలుగున ఉత్తరాఖండ్, రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాలకు ఆరెంజ్ జారీచేస్తే జమ్ముకాశ్మీర్, లడక్, హర్యానా ఢిల్లీకి ఎల్లో అలర్ట్‌నుప్రకటించింది. ఇదిలా ఉండగా భారత్‌లో వాతావరణపరిస్థితులు లానినాపై ఆధారపడి ఉంటుందని వాతా వరణ శాఖ నిపుణులు వెల్లడించారు. ఆగస్టు సెప్టెంబరులో లానినా పరిస్థితులు ప్రభావంచూపించే అవకాశం ఉందని, దీనితో భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.


## బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన

BAJAJ FINSERV

### బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

### రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్‌జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్టీ/ఆర్టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.

(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.

(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(11-07-24) చౌటుప్పల్ - మార్కెట్ ఏరియా; P56MSGL7479402, 7719068, 7718820. జగిత్యాల - ధర్మపురి రోడ్; PU61SGL7509217, 7552432, 7579178. కాగజ్‌నగర్ - పటేల్ రోడ్; P71MSGL7437407, 7685563, 7744317. కరీంనగర్ - సీవీఆర్ఎన్ రోడ్; P565SGL7437571, 7540094, 7615393, 7642508, 7657347, 7686583, 7686709, 7687343, 7684827, 7700283, 7720986, 7747338. కోరుట్ల; PV44SGL7497749, 7506268, 7553663, 7589658, 7601597, 7668746, 7749362. (12-07-24) హాలియా - దేవరకొండ మేన్ రోడ్; P96UGOL5785849, 7134006, 7497903, 7534873, 7641100. మిర్యాలగూడ; P7B7SGL7437310, 7643994, 7672179, 7706201, 7733248. నల్గొండ; P558SGL7466480, 7520116, 7519948, 7573878, 7573429. నర్సంపేట - జయ శ్రీ థియేటర్; P23DSGL7747879, 7747646. పెద్దపల్లె - సుభాష్ నగర్; PZ33SGL7495955, 7495438, 7508675, 7606547, 7607149, 7606941, 7631711, 7632181, 7632429, 7645243, 7645487, 7659794. సదాశివపేట్ - రాచయ్యా నగర్; P91HSGL7436840, 7470180, 7590012, 7590368, 7614759, 7627202, 7674406, 7731241. యెల్లందు - బుగ్గవాగు; P20QGOL7465473, 7536813, 7614481, 7629991, 7637067, 7742923. (13-07-24) హుస్నాబాద్ - అక్కన్నపేట్ చౌరాస్తా; P59MSGL7438789, 7466338, 7479717, 7562266, 7561855, 7605423, 7631161, 7629279, 7675481, 7705983. ఇబ్రాహింపట్నం; P19WSGL7456769, 7616177, 7634325. కొత్తగూడెం - మధుర బస్తి; P7B6SGL6892126, 7019689, 7702397, 7717302, 7720544, 7743799. మణుగూరు - అశోక్ నగర్; P21QSGL7178873, 7383379, 7507173, 7655390, 7704071. సహదేనగర్ - వెంకటేశ్వర కాలోనీ; P22DGOL5973848, 7566896. వరంగల్ - స్టేషన్ రోడ్; P04IGOL5790601, 6847180, 7633095. (16-07-24) ఆదిలాబాద్ - ద్వారకా నగర్; PV97SGL7452482, 7453146, 7468533, 7484260, 7568600, 7577326, 7606571, 7628499, 7688646, 7705896. ఆర్మూర్ - అంబేడ్కర్ చౌరాస్తా; PB56SGL7673280, 7743546, 7747832. భద్రాచలం - ఆర్టీసీ బస్ స్టాండ్; PX73SGL7436651, 7485159, 7563732, 7562916, 7563175, 7576599, 7642736, 7647918, 7673646, 7701311. భోంగీర్ - హైదరాబాద్ రోడ్; P93HSGL7426260, 7438311, 7467982, 7508714, 7660650, 7721321, 7720598, 7733582, 7741801. ఖమ్మం - గాంధీ చౌక్; PB54SGL7454818, 7519129, 7580255, 7704366, 7730073, 7747551. నిజామాబాద్ - కపిలా హోటెల్ రోడ్; PB94SGL7426472, 7437404, 7736917. సతుపల్లి - సూపర్ మార్కెట్; P94HSGL7485200, 7537814, 7594826, 7627146, 7658679, 7657925, 7661000, 7658096, 7658385, 7658249, 7658524, 7666893, 7688924, 7717191, 7731932, 7747952. వరంగల్ - కేయూ క్రాస్ రోడ్; P592GOL6488659, 7079163, 7121303, 7156618, 7206814, 7386276, 7436895, 7434811, 7466348, 7465620, 7480322, 7498641, 7576800, 7576966, 7627902, 7719482, 7728444. (17-07-24) బాన్స్వాడ - బస్ స్టాండ్; P55MSGL7539405, 7649234. భోధన్ - నాందేడ్ మైన్ రోడ్; P90HSGL7435394, 7479296, 7521063, 7642889, 7685536, 7688959, 7704009. ఖమ్మం - జమ్మిబండ రోడ్; P546SGL6155840, 7102608, 7454276, 7453966, 7482521, 7494678, 7551242, 7561346, 7565629, 7574960, 7604509, 7627220, 7630779, 7641929, 7658493, 7686203, 7712940, 7733989. మెదక్ - టీఎల్ బ్రాహ్మణ్ స్ట్రీట్; P92HSGL7458876, 7453583, 7480880, 7542354, 7551494, 7550579. నిర్మల్ - గంగా కాంప్లెక్; PU60SGL6858202, 7645843, 7704592, 7719253, 7729056. నిజామాబాద్ - వినాయక్ నగర్; P561SGL7428686, 7478179, 7524493, 7524196, 7522914, 7566361, 7592749, 7681233, 7718142, 7713080. వనపర్తి - రాజీవ్ చౌక్; PU55SGL7425770, 7453628, 7491895, 7495017, 7505861, 7559708, 7644089, 7643487, 7654724. (18-07-24) భూపాలపల్లి - మేన్ రోడ్; PZ34SGL7451934, 7458565, 7519289, 7564056, 7606911, 7605063, 7656300, 7667121, 7667502, 7670405, 7682798, 7682354, 7681034, 7750360. గోదావరిఖని - కళ్యాణ్ నగర్; P6W4SGL7565575, 7680018, 7698808. మంచిర్యాల - హైదరాబాద్ రోడ్; P544SGL7534858, 7547329, 7636807, 7653531, 7654151, 7712451, 7713843, 7747255, 7742570. పట్టన్‌చెరు; PY29SGL7536388, 7550889, 7642748. శంషాబాద్; PY30SGL6276856, 7498682, 7735373. సిద్దిపేట్ - మేదక్ రోడ్; PU57SGL7550898, 7576465, 7667436, 7686542. (19-07-24) గద్వాల్ - రాజీవ్ మార్గ్; P4J7SGL7426554, 7426329, 7464924, 7479941, 7498154, 7512472, 7540154, 7608021, 7626975, 7659936, 7680519, 7731185, 7735299. గజ్వేల్ - పీడ్బేడ్; P99CSGL7413237, 7429066, 7493709, 7689794, 7698870. నాగర్‌కర్నూల్; P21DSGL7697198, 7743346. సంగారెడ్డి; P4D3GOL7479832, 7479683, 7539409, 7581592, 7640622, 7655786, 7654643, 7671123, 7730661, 7729382, 7745273, 7744500, 7741108. (20-07-24) జనగాం - బాలాజీ నగర్; PZ29SGL7576710, 7696978, 7706146, 7729701. కామారెడ్డి - నిజామ్‌సాగర్ రోడ్; P86QGOL7425947, 7437626, 7437512, 7472626, 7471875, 7483058, 7535497, 7543265, 7537564, 7546818, 7562289, 7567963, 7565870, 7561691, 7576388, 7592228, 7592047, 7634038, 7632239, 7626521, 7628854, 7644657, 7646260, 7659701, 7659955, 7660204, 7666991, 7684545, 7689896, 7697898, 7718079, 7714782, 7715072, 7715867, 7714809, 7712928, 7732363, 7731411, 7734260, 7736563, 7734196, 7746709, 7742862, 7741721, 7747469, 7749344. వరంగల్ - సూబేదారీ; PB55SGL7564690, 7565291, 7563933, 7564361, 7644434, 7667265, 7669311, 7688577, 7689012.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

మన జీవితానికి ఒక ఉద్దేశ్యం, ఒక లక్ష్యం ఉంటేగాని అది జీవితం అనిపించుకోదు.

-రాచెల్

# కొత్త చట్టాలతో 'న్యాయం' జరిగేనా?

భారత న్యాయవ్యవస్థలో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. మనదేశంలో బ్రిటిష్ పాలన నుంచి కొనసాగుతున్న భారత శిక్షాస్మృతి(ఐపిసి), నేరశిక్షాస్మృతి (సిఆర్‌పిసి), భారత సాక్ష్యాధార చట్టాలు కనుమరుగు కాబోతున్నాయి. వాటి స్థానంలో గత యేడాది పార్లమెంటులో ఆమోదించిన భారతీయ న్యాయ సంహిత(బిఎన్‌ఎస్), భారత్ నాగరీక్ సురక్షా సంహిత (బిఎన్‌ఎస్‌ఎస్), భారతీయ సాక్షా అధినియమం బిఎస్‌ఎ), చట్టాలు ఆదివారం అర్థరాత్రినుంచి అమలులోకివచ్చాయి. అయితే ఈ చట్టాలవల్ల జరిగే ప్రయోజనాలు, నష్టాల గూర్చి సమగ్రచర్చ జరగకపోవడం పట్లవిమర్శలు వెల్లుబుకుతున్నాయి. అధికారపక్షం ఈ చట్టాలను పూర్తిగా సమర్థిస్తుండగా కొందరు మేధావులతోపాటు విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. భారత నేర న్యాయవ్యవస్థ నేరాల దర్యాప్తు విచారణ ప్రక్రియలో ఈ కొత్తచట్టాలు వేగం తీసుకువచ్చి, ఆధునిక న్యాయవ్యవస్థను అందించబోతున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. బ్రిటిష్ పాలననాటి చట్టాలు శిక్షలకు ప్రాధాన్యతఇస్తే తాము తెచ్చిన చట్టాలు న్యాయానికి పెద్దపీట వేస్తాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు. ఈ కొత్తచట్టాల ప్రకారం క్రిమినల్ కేసుల్లో విచారణ పూర్తయిన నలభైఐదు రోజుల్లోగా తీర్పు వెలువడాలి. అంతేకాదు తొలివిచారణ జరిగిన అరవై రోజుల లోపల చార్జిషీట్‌దాఖలు చేయాల్సి ఉంటుంది. వ్యవస్థీకృత నేరాలను, ఉగ్రచర్యలను కొత్త చట్టాల్లో స్పష్టంగా నిర్వచించారు. అయితే రాజద్రోహం అనే పదాన్ని తొలగించి దేశ సౌభ్రాతృత్వం, సమగ్రతకు భంగం కలిగించేచర్యలను శిక్షార్హం చేశారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల కోసం పటిష్టమైన కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. ఈ చట్టంప్రకారం చిన్నారులపై అత్యాచారానికి పాల్పడితే మరణశిక్ష, లేదా యావజ్జీవ కారాగారశిక్ష పడుతుంది. బాధిత మహిళలను పిల్లలను ఆస్పత్రుల్లో చేర్చగానేవారికి మొదట ఉచితంగా వైద్యం అందించాల్సి ఉంటుంది. అలాగే మూకదాడిని హత్యతో సమానంగా పరిగణించి విచారిస్తారు. శిక్ష అమలులో భాగంగా నిందితులతో సామాజిక సేవలు చేయించడం అనే కొత్తనిబంధనను ప్రవేశపెట్టారు. ప్రస్తుతమున్న సిఆర్‌పిసి ప్రకారం తొలుత ఎఫ్‌ఐఆర్ దాఖలు చేసిన తర్వాతనే విచారణప్రారంభించాలి. వివాహ సంబంధిత వివాదాలు, వ్యాపార గొడవలు వంటి కొన్నింటిలో తొలుత విచారణ జరిపి ఆ తర్వాత అవసరమైతే ఎఫ్‌ఐఆర్ దాఖలు చేస్తారు. కానీ కొత్త చట్టం ప్రకారం పోలీసులు ఏ కేసుల్లోనైనా తొలుత ప్రాథమిక విచారణ జరిపి అవరమైతేనే ఎఫ్‌ఐఆర్ దాఖలు చేయాల్సి ఉంటుంది. అన్నింటికంటే ముఖ్యంగా పోలీసుస్టేషన్ పరిధిలో సంబంధం లేకుండా సంఘటనఎక్కడ జరిగినా ఏ పోలీసు స్టేషన్‌లోనైనా ఎఫ్‌ఐఆర్‌దాఖలు చేసే వెసులుబాటు కల్పించారు. దీనిని జీరో ఎఫ్‌ఐఆర్‌గా వ్యవహరిస్తారు. పోలీసు స్టేషన్‌కు వెళ్లకుండానే ఏదైనా సంఘటనపై ఫోన్ తదితర సమాచారం ద్వారా ఫిర్యాదుచేయవచ్చు. అరెస్టు చేసిన వ్యక్తుల వివరాలను పోలీసు స్టేషన్‌లో అందరికీ కన్పించేలా ప్రదర్శించాలి. దాంతో ఆ వ్యక్తికి సంబంధించిన బంధుమిత్రులు న్యాయపరమైన చర్యలు తీసుకోవడానికి అవకాశాలు ఉంటాయి. ప్రస్తుతం నిందితుల ఆస్తులను జప్తుచేసే అధికారం ఇడికి ఉన్నట్లే ఆస్తులను జప్తు చేసే అధికారం ఈ కొత్త చట్టప్రకారం దర్యాప్తు అధికారులకు ఉంటుంది. ఈ చట్టంపై భిన్నవాదనలు వినిపిస్తున్నాయి. చట్టాన్ని లోక్ సభలో ప్రవేశపెట్టినప్పుడే విపక్ష సభ్యులు అభ్యంతరాలు వ్యక్తంచేశారు. దేశంలో కొందరు ముఖ్యమంత్రులు కూడా ఈ చట్టంపట్ల సానుకూలత వ్యక్తంచేయడం లేదు. ప్రజాస్వామ్యం వర్ధిల్లుతున్న భారతదేశంలో ప్రజలు తమ సమస్యలను పరిష్కారం కొరకు ఆందోళనలు, నిరసనలు లాంటి కార్యక్రమాలు చేపట్టడం సహజం. ఈ చట్టంవల్ల కొన్ని ఇబ్బందులు ఎదురుకావచ్చనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రధానంగా బిఎన్‌ఎస్ చట్టంలోని 226 ప్రకారం ఎవరైనా ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకొంటానని బెదిరించడం ద్వారా అవతలి వ్యక్తితో పని చేయించుకోవాలని ప్రయత్నిస్తే పోలీసులు కేసు నమోదు చేసి చర్యలు తీసుకొనే అవకాశాలున్నాయి. నేర స్వభావం కల్గిన వ్యక్తుల విషయంలో పర్వాలేదు కానీ విద్యార్థులు, కార్మికులు, ఎందరో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కొరకుఆత్మార్పణకు ప్రయత్నాలు చేస్తారు. అలాంటి వారిపై ఈచట్టం ప్రకారం కేసులు నమోదయ్యే అవకాశాలున్నట్లు సామాజిక ఉద్యమకారులు ఆందోళన చెందుతున్నారు. ఏదిఏమైనా ఈ నూతన చట్టాలపై విభిన్న అభిప్రాయలు వ్యక్తమౌతున్నాయి. మరింత లోతుగా అధ్యయనంచేసి ప్రజలకు అవగాహనకల్పించి అమలుకు శ్రీకారం చుట్టి ఉంటే బాగుండేదేమో. ఇక ఈ చట్టాలను అమలుచేసే విషయంలో పాలకులు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉంది. అవి దుర్వినియోగంకాకుండా చూడాల్సిన బాధ్యతపాలకులపై ఉంది. అదే సమయంలో నేరస్తులు చట్టాల నుండి తప్పించుకోకుండా చూడాలి. అందుకు ఈచట్టాలను అమలుచేసే అధికార యంత్రాంగానిదే కీలక బాధ్యత. గతంలో ఎన్నోచట్టాలు చేశారు. అమలులో త్రికరణశుద్ధి లోపం కారణంగా నేరస్తుల్లో భయభక్తులు లేకుండా పోయాయి. అందుకు నిర్భయ చట్టాన్ని ఉదహరించవచ్చు. ఆ చట్టంతో మహిళలపై జరుగనున్న నేరాలుపూర్తిగా కనుమరుగవుతాయని ఎవరూ ఆశించలేదు కానీ తగ్గుముఖం పడతాయని అందరూ ఊహించారు. కానీ ఆ తరువాత బాగా పెరిగిపోయాయి. ముఖ్యంగా మారిన పరిస్థితులకు అనుగుణంగా పోలీసు శాఖలో కూడా సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉంది.

సంస్కారం, సభ్యత అనేవి ఎక్కడికి వెళ్లినా గౌరవం లభింపచేసే పాస్‌పోర్టులు.



-జాన్సన్

సక్రమ మార్గంలో చేసిన పని ఏదైనా సత్ఫలితాలను ఇవ్వకుండా ఉండదు.



-సర్‌జె రొనాల్డ్స్

# ప్లాస్టిక్ సంచుల నిషేధం అమలయ్యేదెన్నడు?

**ప్లాస్టిక్ వ్యర్థాలు సరిగ్గా నిర్వ హించబడనప్పుడు తరచుగాసముద్రాలలో చేరుతాయి. అక్కడ అది సముద్ర కాలుష్యాన్ని పెంచుతుంది. సముద్ర జీవులు, పర్యావరణ వ్యవస్థలపై భారీనష్టాన్ని కలిగిస్తుంది. ప్లాస్టిక్ కాలుష్యం ప్రత్యక్ష ప్రభావాలవల్ల ప్రతి సంవత్సరం కనీసం మూడు లక్షల సముద్ర జంతువులు మరణిస్తున్నాయని అంచనా. ప్లాస్టిక్ ఉత్పత్తి, పారవేయడం, మండించడం వలన గ్రీన్‌హౌస్ వాయువులు విడుదలవుతాయి.ఇది గ్లోబల్ వార్మింగ్‌కు దోహదం చేస్తుంది. ప్లాస్టిక్ ఉత్పత్తిని అరికట్టేందుకు ప్రపంచ దేశాలు ఇప్పటికైనా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సరైన వ్యూహాలను అను సరించడం ద్వారా మన భూమిని ప్లాస్టిక్ రహితం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.**



డి.జె.మోహనరావు

ప్రపంచవ్యాప్తంగా ప్రతి నిమిషానికి పది లక్షలకుపైగా ప్లాస్టిక్ సంచులు వినియోగించబడుతున్నాయి. ఇదే వినియోగ విధానాలు వ్యర్థ పదార్థాల నిర్వహణ పద్ధతులు కొనసాగితే 2050 నాటికి పర్యావరణంలో దాదాపు పన్నెండువందల కోట్ల టన్నులకుపైగా ప్లాస్టిక్ చెత్త ఉంటుంది అని ఐక్యరాజ్యసమితి నివేదికలు చెపుతున్నాయి. 2021 నుండి ప్లాస్టిక్ వ్యర్థాలు 7.11 శాతం పెరిగాయి. 2024లో 220 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు ఏర్పడతాయని ప్లాస్టిక్ ఓవర్‌షూట్ డే 2024 నివేదిక తెలిపింది. ప్లాస్టిక్ ఓవర్‌షూట్ డే అనేది పర్యావరణ కాలుష్యానికి దారితీసే ప్రపంచాన్ని నిర్వహించగల సామర్థ్యాన్ని మించి ఉత్పత్తి చేయబడిన ప్లాస్టిక్ వ్యర్థాల మొత్తాన్ని సూచించింది. చైనా, భారతదేశం, యునైటెడ్ స్టేట్స్, జపాన్ దేశాలు 51 శాతం ప్లాస్టిక్ వ్యర్థాలు ఉత్పత్తి చేస్తాయని ఈ నివేదిక తెలిపింది. భారతదేశం 3,91,879 టన్నుల మైక్రోప్లాస్టిక్‌లను విడుదల చేస్తుందని ప్రపంచంలో చైనా (787,069 టన్నులు) తర్వాత జలవనరుల కాలుష్యంలో రెండవ అగ్రగామిగా నిలుస్తుందని స్విస్ ఎర్త్ యాక్షన్ విశ్లేషణలో తేలింది. 2008లో కేవలం ప్లాస్టిక్ బ్యాగ్‌లు, ప్లాస్టిక్ ప్యాకేజింగ్ నిషేధం ద్వారా ప్లాస్టిక్ రహిత దేశంగా ప్రపంచంలోనే మొట్టమొదటి దేశంగా రువాండా నిలిచింది. 1930 ప్రారంభంలో ఇంగ్లాండ్‌లోని నార్త్‌విచ్‌లోని ఒక రసాయన కర్మాగారంలో అనుకోకుండా పాలిథిన్‌ను సృష్టించినప్పుడు సాధారణంగా ఉపయోగించే ప్లాస్టిక్ ఆవిర్భవించింది. మొదటిసారిగా దీనిని రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో బ్రిటిష్ సైన్యం వారి చేతి తొడుగుల కోసం రహస్యంగా ఉపయోగించారు. 1965 నాటికి పాలిథిన్ షాపింగ్ సంచులపై స్వీడిష్ కంపెనీ సెల్లోప్లాస్ట్ పేటెంట్ పొందింది. ఇంజినీర్ స్టెన్ గుస్టాఫ్ తులిన్ రూపొందించిన ప్లాస్టిక్ బ్యాక్ యూరోప్‌లో వస్త్రం, ప్లాస్టిక్‌ను భర్తీ చేసింది. ఐరోపాలో 80 శాతం బ్యాగ్ మార్కెట్‌ను నియంత్రించిన తర్వాత ప్లాస్టిక్ సంచులు విదేశాలకు ఎగుమతి చేయబడ్డాయి.1979 సంవత్సరం వచ్చే సరికి యునైటెడ్ స్టేట్స్‌లో విరివిగా ఉపయోగించబడ్డాయి. ప్లాస్టిక్ కంపెనీలు సంచులను కాగితం, పునర్వినియోగ సంచుల కంటే అధికంగా విక్రయించడం ప్రారంభించాయి. 1997లో సముద్ర పరిశోధకుడు చార్లెస్ మూర్ 1.6 మిలియన్ చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో తేలియాడే ప్లాస్టిక్ చెత్త గ్రేట్ పసిఫిక్ గార్బేజ్ ప్యాచ్ కనుగొన్నారు. 2019 నాటికి ప్లాస్టిక్ భూగోళం అంతటా వ్యాపించింది. మరియానా ట్రెంచ్‌లో సముద్రపు ఉపరితలం నుంచి 35,849 అడుగుల దిగువన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కణాలు కనిపించాయి. ఒక్కసారి మాత్రమే ఉపయోగించిన తర్వాత పారవేసే ప్లాస్టిక్ వస్తువులను సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అంటారు. ఇవి 50 మైక్రాన్ల కంటే తక్కువమందం కలిగి ఉంటాయి. వాటిని డిస్పోజబుల్ ప్లాస్టిక్స్ అని కూడా పిలుస్తారు. సాధారణంగా వీటిని ప్యాకేజింగ్‌లో ఉపయోగి



స్తారు. వీటిలో కిరాణా సంచులు, ఆహార ప్యాకేజింగ్, సీసాలు, స్ట్రాస్, కంటైనర్లు, కప్పులు, కత్తిపీట లాంటివి ఉన్నాయి. చాలా ప్లాస్టిక్‌లు నేలలో కలవవు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ భూమిలో కలిసిపోయి క్షీణించడానికి సుమారు 700 నుండి వెయ్యి సంవత్సరాలు పడుతుంది. నెమ్మది నెమ్మదిగా మైక్రోప్లాస్టిక్స్ అని పిలువబడే చిన్న ముక్కలుగా విచ్ఛిన్నమవుతాయి. యేటా మిగిలిపోతున్న ప్లాస్టిక్ వ్యర్థాల్లో కేవలం తొమ్మిది శాతం మాత్రమే రీసైకిల్ చేస్తుండగా మరో 12 శాతం వ్యర్థాలను కాల్చివేస్తున్నారు. మిగిలిన 78శాతం వ్యర్థాలు భూమ్మీద, సముద్రంలోనూ యేటేటా మేటలుగా పేరుకుపోతున్నాయి. సముద్ర పర్యావరణంతోసహా భూసంబంధమైన, జల జీవావరణ వ్యవస్థలపై చెత్తతో నిండిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల ప్లాస్టిక్‌వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలు ప్రపంచవ్యాప్తంగా గుర్తించబడ్డాయి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులవల్ల వచ్చే కాలుష్యాన్ని పరిష్కరించడం అన్ని దేశాలు ఎదుర్కొంటున్న ముఖ్యమైన పర్యావరణ సవాలుగా మారింది. 2002లో వినాశకరమైన వరదల సమయంలో డ్రైనేజీలకు ప్లాస్టిక్ సంచులు అడ్డుకుంటున్నాయని సన్నని ప్లాస్టిక్ సంచులపై నిషేధాన్ని అమలుచేసిన మొట్టమొదటి దేశంగా బంగ్లాదేశ్ ప్రపంచంలో నిలిచింది. అప్పటి నుండి చైనా, ఇజ్రాయెల్, దక్షిణాఫ్రికా, నెదర్లాండ్స్, మొరాకో, కెన్యా, రువాండా, మౌరిటానియా, శ్రీలంక, పావువా, న్యూగినియా, వనాటు, అల్బేనియా, జార్జియా దేశాలు క్రమక్రమంగా ప్లాస్టిక్ సంచులను నిషేధించాయి. 1979లో హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రం ప్లాస్టిక్ షాపింగ్ బ్యాగ్‌లను నిషేధించిన మొదటి రాష్ట్రంగా ఆవిర్భవించింది. అప్పటి నుండి కొన్ని సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌లను నిషేధించడానికి భారతదేశంలో ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. 2017లో దేశ రాజధాని నగరం ఢిల్లీలో బ్యాగ్‌లు, కత్తులు, కప్పులు, ప్లేట్‌లతో కూడిన నిషేధాన్ని ఆమోదించింది. మనదేశంలో 1 జులై 2022 నుండి దేశవ్యాప్తంగా తక్కువ వినియోగం, అధిక చెత్తను పోసే అవకాశం ఉన్న గుర్తించబడిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల తయారీ, దిగుమతి, నిల్వ, పంపిణీ, అమ్మకం, వినియోగాన్ని నిషేధించింది. నిషేధిత వస్తువుల జాబితాలో ప్లాస్టిక్ కర్రలతో కూడిన ఇయర్‌బడ్స్, బెలూన్‌లకు ప్లాస్టిక్ కర్రలు, ప్లాస్టిక్ జెండాలు, క్యాండి స్టిక్స్, ఐస్‌క్రీమ్‌స్టిక్స్, అలంకరణ కోసం పాలిస్టైరిన్ (థర్మోకోల్) ప్లాస్టిక్ ప్లేట్లు, కప్పులు, గ్లాసులు, ఫోర్కులు, స్పూన్లు, కత్తులు, స్ట్రా, ట్రేలు, స్వీట్ బాక్సుల చుట్టూచుట్టడం లేదా ప్యాకింగ్ ఫిల్ముు, ఆహ్వాన కార్డులు, సిగరెట్ ప్యాకెట్లు, వంద మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ లేదా పివిసి బ్యానర్‌లు, స్టిరర్లు ఉన్నాయి. ప్లాస్టిక్ ఉత్పత్తుల నుండి వెలువడే విష రసాయనాలు మానవులు, జంతువులలో అనేక ఆరోగ్య ప్రమాదాలను కలిగిస్తాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు సరిగ్గా నిర్వహించబడనప్పుడు తరచుగాసముద్రాలలో చేరుతాయి. అక్కడ అది సముద్ర కాలుష్యాన్ని పెంచుతుంది. సముద్ర జీవులు, పర్యావరణ వ్యవస్థలపై భారీనష్టాన్ని కలిగిస్తుంది. ప్లాస్టిక్ కాలుష్యం ప్రత్యక్ష ప్రభావాలవల్ల ప్రతి సంవత్సరం కనీసం మూడు లక్షల సముద్ర జంతువులు మరణిస్తున్నాయని అంచనా. ప్లాస్టిక్ ఉత్పత్తి, పారవేయడం, మండించడం వలన గ్రీన్‌హౌస్ వాయువులు విడుదలవుతాయి. ఇది గ్లోబల్ వార్మింగ్‌కు దోహదం చేస్తుంది. ప్లాస్టిక్ ఉత్పత్తిని అరికట్టేందుకు ప్రపంచ దేశాలు ఇప్పటికైనా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సరైన వ్యూహాలను అనుసరించడం ద్వారా మన భూమిని ప్లాస్టిక్ రహితం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. •

# చేనేత రంగానికి చేయూతను అందివ్వాలి

మోటె చిరంజీవి


మానవాళికి వస్త్రాన్ని అందించి నాగరికతను నేర్పిన చేనేత రంగం రోజురోజుకు కష్టాల పాలవుతుంది. ఆర్డర్లు లేక నేతన్నలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. దేశంలో వ్యవసాయరంగం తర్వాత రెండవ స్థానాన్ని ఆక్రమించినటువంటి చేనేత రంగంలో కనీస వేతనాలు లేక నేతన్నలు ఇబ్బంది పడుతూ, కార్మికుల కష్టాలను కూడా తీర్చలేకపోతుంది. అగ్గిపెట్టెలో ఇమిడే చీరను నేసి ప్రపంచానికి చేనేత కళావైభవాన్ని చాటిచెప్పిన నేతన్నలు అర్ధాకలితో అలమటిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో చేనేత వస్త్ర శాఖ పూర్తిగా ఆగిపోయింది. నేతన్నల నుంచివస్త్రాలను సేకరించి ప్రభుత్వం సంస్థలకు అందచేసేందుకు ఏర్పాటు చేసినటువంటి పథకాలన్నీ కూడానిలిచిపోయాయి. ఒక్కస్కూల్‌పిల్లల యూనిఫార్మ్ తప్ప ప్రభుత్వం ఇస్తున్నటువంటి ఆర్డర్లన్నీ ఆగిపోయాయి. దీంతో చేతినిండా పనిలేక వస్త్ర శాఖలోని ఉద్యోగులకు, నేతన్నలకు పని లేకుండాపోయింది. గత ప్రభుత్వంలో అవసరమైనటువంటి వస్త్రాలను నేతన్నల ద్వారానే తయారు చేసేవారు. ఈ విధంగా ప్రతి యేటా రూ.600 కోట్లవరకు విలువైన బట్టల తయారీకి నేతన్నలకు ప్రభుత్వం ఆర్డర్లను ఇచ్చేది. ఫలితంగా రాష్ట్రంలోని సుమారు 35వేల పైచీలుకు నేతన్నలకు ప్రతినెల రూ. 15వేల నుండి రూ.20వేలవరకు ఆదాయంలభించేది. గత ప్రభుత్వంలో నేతన్నలకు ఇబ్బంది లేకుండా వారి జీవనం సాగిందని చెప్పొచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచినప్పటికీ కేవలం స్కూల్ యూనిఫార్మ్ మినహా ఇతర ఆర్డర్లు వారికిఇవ్వలేదు. పాఠశాలలు కూడా తెరుచుకున్నాయి. పనులు లేక నేతన్నలంతా ఖాళీగా ఉన్నారు. తమ జీవనం సాగించడానికి కూలి పనులకు వెళ్లే దుస్థితి దాపురించింది. కాలానికి అనుకూలంగా మన చేనేత కళా కారులు తమ కళను, నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుంటూ, అంతర్జాతీయంగా ఖ్యాతినిగడిచింది. వివిధ రకాల డిజైన్లను తయారు చేయడంలో నేతన్నలు నైపుణ్యం సాధించారు. పోచంపల్లి వస్త్రాలు అమెరికా, స్విడ్జర్లాండ్, సింగాపూర్, లండన్, ఆస్ట్రేలియా, జర్మనీ వంటి దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. ఇవేకాకుండా కాటన్ బెడ్‌షీట్స్, డ్రెస్ మెటీ రియల్స్‌కు కూడా అంతర్జాతీయంగా డిమాండ్ ఉంది. రాష్ట్రంలో యూన్సిలరీ వర్కర్లు సహా చేనేత కార్మికులు 40,533 మంది ఉండగా, పవర్‌లూమ్‌పై ఆధారపడి జీవిస్తున్నటువంటి కార్మికులు 35,762 మంది. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్నటువంటి చేనేత సహకార సంఘాలు 336 కాగా రాష్ట్రంలో చేనేత సహకార గ్రూపులు 615, ఇందులో పవర్ లూమ్ సహకార సంఘాలు, 157, గార్మెంట్ సొసైటీలు 122గా ఉన్నాయి. అలాంటి నేతన్నల బతుకు ఆధునిక యంత్రాలతో పోటీపడలేక ఛిద్రమైంది. కళపై ఉన్నటు వంటి మక్కువతో మగ్గం మీద నేసినటువంటి వాటికి గిట్టుబాటు ధర లేక దళారుల దోపిడీకి గురై, మరమగ్గానికి దూరం కావలసినటువంటి పరిస్థితి దాపురించింది. గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టినటువంటి కొన్ని సంక్షేమ పథకాలు కూడా నిలిచిపోయాయి. తెలంగాణ వీవర్స్ ఫండ్ సేవింగ్ అండ్ సెక్యూరిటీ స్కీం కింద నేతన్నలు పొదుపు చేసుకున్న సొమ్ముకు మరో రెండింతలు ప్రభుత్వం కలిపి వారిబ్యాంకు ఖాతాల్లో జమ చేసేది. బట్టల తయారీకి సంబంధించి యార్న్, డైస్, కెమికల్స్, తదితర ముడిసరుకుపై ప్రభుత్వం 40శాతం సబ్సిడీ ఇచ్చేది. రైతు బీమా తరహాలో నేతన్న బీమా స్కీం కింద గత ప్రభుత్వం ఏదైనా కారణం చేత నేతన్నలు చనిపోతే రూ. ఐదు లక్షల బీమాను కుటుంబ సభ్యులకు అందచేసేది. అంతేకాకుండా పావలా వడ్డీ, మార్కెటింగ్ సపోర్ట్, క్యాష్ క్రెడిట్ సపోర్ట్ స్కీం తదితర పథకాలు అన్నీ కూడా ప్రస్తుత ప్రభుత్వంలో నిలిచిపోయాయి. వీటిని తక్షణమే అమలు పరచాలి. గత కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులు ఉపాధి లేమితో రాష్ట్రవ్యాప్తంగా కొంత మంది నేతన్నలు ఆత్మహత్య చేసుకున్నారు. మానవీయ కోణంలో ఆలోచించి ఇప్పటి ప్రభుత్వం నేతన్నలకు అండగా ఉండాలి. వారికి కావలసిన వనరులను సబ్సిడీ కింద సమకూర్చాలి. గతంలో ఉన్న పథకాలన్నీ ఇప్పుడు కూడా వర్తింప చేయాలి. •

# పాఠ్యపుస్తక ప్రణాళికలో సమాజ అవసరాలు



గిరిజ పైడిమర్రి

నేడు ప్రధానంగా చర్చ జరుగుతున్న అంశాలలో విద్యావిధానం ముఖ్యమైంది. పాఠశాల స్థాయి నుంచి విశ్వవిద్యాలయం స్థాయి వరకు ఈ విషయమై మేధావులు, విద్యావేత్తలు, రాజకీయ నాయకులు, విద్యార్థులు, తల్లిదండ్రులలో వారి వారి స్థాయిని బట్టి చర్చ కొనసాగుతున్నది. ఏ పని అయినా విజయవంతంగా చేయడానికి ప్రణాళిక చాలా అవసరం. విద్య కేవలం సర్టిఫికేట్స్ కొరకుకాకుండా సమాజాన్ని అర్థం చేసుకొని, సమాజ ప్రగతికి, వ్యక్తి అభివృద్ధికి తోడ్పడే విధంగా విద్యావిధానం ఉండాలి. అంటే ఆయా సమాజాల అవసరాలు, సమస్యలు దృష్టిలో పెట్టుకొని వాటిని సాధించడానికి వీలుగా పాఠ్యపుస్తకాల ప్రణాళిక ఉండాలి. సమాజ అవసరాలు మారితే పాఠ్యపుస్తకాల ప్రణాళికలో కూడా మార్పులు రావాలి. విద్యాప్రణాళిక రచనలలో సమానత్వం, గుణాత్మకత, నిబద్ధత ఉండాలని కొఠారి కమిషన్ నొక్కి చెప్పింది. 1986నాటి జాతీయ నూతన విద్యా విధానాన్ని అనుసరించి ప్రణాళికలో కొన్ని మౌలిక అంశాలు చేర్చాలి. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమ చరిత్ర, రాజ్యాంగ బాధ్యతలు, ఏకత్వభావన, జాతీయ సార్వజనీన వారసత్వం–సంస్కృతి, సమసమాజం, ప్రజాస్వామ్యం, లౌకిక చట్టాలు, స్త్రీపురుష సమానత్వం, స్త్రీలను గౌరవించడం, వాతావరణ పరిరక్షణ, పర్యావరణ భావన, సామాజిక రుగ్మతలు, అవరోధాలు, మూఢాచారాల నిర్మూలన చిన్నకుటుంబ భావన, శాస్త్రీయ దృక్పథం ఉండాలి. రాష్ట్ర విద్యాపరిశోధనా సంస్థ ఈ ప్రణాళికను రాష్ట్రమంతటా ప్రచారం చేస్తూ అమలు చేస్తుంది. రాష్ట్రస్థాయిలో వివిధ బోధనాంశాలకు పాఠ్య ప్రణాళికా నిర్మాణ సంఘాలను రాష్ట్రప్రభుత్వం నియమిస్తుంది. ఈ సంఘాలలో ప్రాథమిక స్థాయి నుంచి విశ్వవిద్యాలయ స్థాయివరకు ఆయా విషయాలను బోధించే ఉపాధ్యాయులు, విషయనిపుణులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు మొదలైన వారు సభ్యులుగా ఉంటారు. విస్తృత చర్చల తర్వాత పాఠ్యపుస్తకాలు రూపుదిద్దుకుంటాయి. అవి నాలుగైదేళ్లు అమలులో ఉండి, తిరిగి ఆనాటి అవసరాల మేరకు మళ్లీ కొత్తగా రూపొందించబడతాయి. విద్యావిధానంలో పాఠ్యపుస్తకం ఒక ఆయుధం లాంటిది. దీనిని సమర్థవంతంగా రూపొందించి, ఉపయోగిస్తేనే సామాజికాభివృద్ధి సాధ్యమవుతుంది. దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపొందించబడుతుంది కాబట్టి, పాఠ్యపుస్తకాల ప్రణాళిక సూత్రాలు విద్యార్థులకు అందాలంటే పాఠ్యపుస్తకం రచన చాలా జాగరూకతతో సాగాలి. ముఖ్యంగా పాఠ్యపుస్తకాలను విద్యార్థుల స్థాయిని బట్టి రచించాలి. 29 జులై 2020న కేంద్ర ప్రభుత్వం నూతన విద్యావిధానాన్ని ప్రకటించింది. మే ఒకటో తేదీన ప్రధాన మంత్రి దీనిని సమీక్షిస్తూ మన విద్యావిధానానికి ఆన్‌లైన్ విద్యాబోధన గుండెకాయలా ఉండబోతుందని ప్రకటించారు. ప్రపంచ స్థాయిని అందుకోవడానికి ఇది దోహదం చేస్తుందని అభిప్రాయపడ్డారు. కొంత వరకు ఇది నిజమే కావొచ్చు. కానీ ఆన్‌లైన్ బోధనవల్ల విద్యాప్రమాణాలు పెరిగినట్టు ఎక్కడా సాక్ష్యాలు లేవు. ఉపాధ్యాయునికి విద్యార్థికి ఉన్న ప్రత్యక్ష సంబంధాన్ని ఇది



దూరం చేసింది. నూతన విద్యా విధానంలో పేర్కొన్న మరి కొన్ని అంశాలను పరిశీలిస్తే తరగతి గదిలో రూపు దిద్దుకునే దేశ భవిష్యత్తు ఎటుదారి తీస్తుందో తేలికగానే అర్థంచేసుకోవచ్చు. ప్రైమరీ స్థాయిలోనే వృత్తివిద్యాకోర్సులను ప్రవేశపెట్టడం అందులో ఒకటి. డిగ్రీలో మూడేళ్లలో ఎప్పుడైనా విద్యార్థి చదువు మానేసి సర్టిఫికేట్ పొంది వృత్తులను ఎంపిక చేసుకునే విధంగా అవకాశం ఇవ్వడం రెండోది. దీనివల్ల ఏంజరుగుతుంది? పేదల చదువులకు ధనికుల చదువులకుమధ్య అగాధం ఏర్పడుతుంది. చాలావరకు పేద పిల్లలు మాత్రమే మధ్యలో చదువు మానేస్తారు. పేద పిల్లలు వృత్తి నైపుణ్యాల వైపు, ధనికుల పిల్లలు ఉన్నత విద్య, పరిశోధన, పాలనారంగాలవైపు వెళ్లేందుకు మార్గం పడుతుంది. దీనితో దేశంలో పేదరికం మరింత పెరిగే అవకాశంఉంది. ప్రతిభను ప్రాతిపదికను ముందుకు తేవడం మూడోది. దీనివల్ల కింది స్థాయి పిల్లలు అవకాశాలు దోచుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. అంతేకాదు అంబేద్కర్ పుణ్యమా అని ఇప్పటి వరకూ అమలవుతున్న రిజర్వేషన్లు కూడా కోల్పోయే ప్రమాదం పొంచిఉంది. ఇటీవల పాఠ్య పుస్తకాలలో తొలగించిన పాఠ్యాంశాలను గమనిస్తే నేటి యువతరానికి అంతంత మాత్రంగా ఉన్న సైన్సు టెంపర్మెంటు కాస్తాపోతుంది. ఎందుకంటే శాస్త్రీయ దృక్పథాన్ని కలిగించే ఆవర్తన పట్టిక, శక్తివనరులు మొదలైన పాఠ్యాంశాలను తీసివేశారు. పదవ తరగతి సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకంలోని ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యానికి సవాళ్లు అనే పాఠాలను తొలగించారు. దీనితో భారతదేశంలో సెక్యులరిజం అంతరించే ప్రమాదం ఉంది. కరోనా వలన విద్యార్థులస్థాయి వెనుకబడి విద్యార్థుల మీద ఒత్తిడి పెరిగిందని అందువలన కొన్ని పాఠ్యాంశాలను తొలగించాలని ఎన్‌సిఇఆర్‌టి అధికారులు వెల్లడించారు. మన విద్యావిధానం అంతర్జాతీయ స్థాయిని అందుకోవాలంటే శాస్త్ర సాంకేతిక జ్ఞానాన్ని అందిపుచ్చు కుంటూ పేద, ధనిక, కులమతాల తారతమ్యాలులేకుండా సమసమాజంవైపు అడుగులువేస్తూ విశ్వమానవ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించుకునేలా పాఠ్యపుస్తకాల రూపకల్పన జరగాలి. విద్యావిధానంలో ఊహలు, కల్పితాలు, రెచ్చగొట్టే విధానాలు చొరబడకుండా చూడాలి. ముఖ్యంగా ఎలాంటి రాజకీయశక్తులు తలదూర్చడం సరికాదు. ప్రస్తుతం రాష్ట్రంలో వివిధ పాఠ్యపుస్తకాలు అమలులోఉన్నాయి. రాష్ట్రప్రభుత్వ విద్యావిధానంలోనియత, అనియత అని రెండు పద్ధతులున్నాయి. సార్వత్రిక పాఠశాలలు మరో కోవకు చెందుతాయి. ఒకటినుంచి ఐదో తరగతి వరకు ఆయా పాఠ్యపుస్తకాల రచయితలు రాసిన పాఠాలు ఎక్కువగా ఉన్నాయి. ఆరు, ఏడు తరగతులలో కొన్ని ఆయా రచయితలు రాసినవి, మరికొన్ని ఇతర రచయితల రచనల నుంచి తీసుకున్నవి ఉన్నాయి. ఎనిమిదినుంచి పదో తరగతి వరకు ఇతర రచయితల రచనల నుంచి తీసుకొనివాటికి అభ్యాసాలు మాత్రం పాఠ్యపుస్తక రచయితలు రాశారు. ఇవి విద్యార్థుల స్థాయిని బట్టిఉన్నాయా? అన్నది వివాదాంశం. ఆరో తరగతి నుంచి పదో తరగతివరకు పద్యభాగం, గద్యభాగం విడివిడిగా ఉండేవి. ప్రస్తుతం ఉన్న పాఠ్యపుస్తకాలలో పద్య, గద్యభాగా లు రెండూ కలిసే ఉన్నాయి. ఇంతకు మునుపు ఎనిమిదో తరగతిలో ఉన్న ఛందస్సు, సంస్కృత సంధులనుప్రస్తుతం ఆరవ తరగతిలోనే పరిచయం చేశారు. అన్నప్రాసన నాడే ఆవకాయ అన్నం తినిపించినట్టు ఉంది. ఇది పాఠ్యపుస్తకాల రచయితలకు తరగతి గది అనుభవం కంటే ఎన్‌సిఇఆర్‌టి ఆఫీసు అనుభవమే ఎక్కువగా ఉండడం దీనికి కారణం కావచ్చు. ఇకపోతే అన్ని తరగతుల పాఠ్యాంశాలకు సంబం ధించి ఇచ్చిన దాదాపు అన్ని ప్రాజెక్టులు వారి వారి స్థాయిని మించి ఉన్నాయి. ఇది కూడా విద్యార్థులతో వారికి ప్రత్యక్ష సంబంధం లేదనడానికి సాక్ష్యం. తరగతి గది బోధన, విద్యార్థులతో నిరంతరం ప్రత్యక్ష సంబంధం కలిగి ఉన్న ఉపాధ్యాయులు పాఠ్యపుస్తక రచయితలుగా ఉంటే ఇలాం టివి పునరావృతం కాకుండా ఉంటాయి. •

# ప్రజావాక్కు



### కొత్త ప్రభుత్వం ముందు సవాళ్లు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాత సీసాలో కొలువైన కొత్త బ్రాండెడ్ సారాయిలా తనని తానే గొప్పగా ప్రమోట్ చేసుకోగలిగిన పరిచయం అక్కరలేని పార్టీ, ఆ పార్టీ సీనియర్‌నేత ఆధ్వర్యంలో బోలెడన్ని సవాళ్లను ముందుపెట్టుకుని కొత్తప్రభుత్వం కొలువుదీరింది. గెలిచినోళ్లకు మాండ్యేటు, ఓడినోళ్లకు మ్యానిపులేటు. ఈ సందేహాలన్నీ పక్కన పెడితే తిరుగులేని పూర్తిస్థాయి మెజారిటీ సాధించుకున్న కూటమికి గత ప్రభుత్వంతో పోలిస్తే ఇప్పుడు బోలెడన్ని సానుకూలాంశాలు ఏర్పడ్డాయి. ముందుగా చెప్పుకోవాల్సింది. ఒకప్పుడు దేశ, రాష్ట్ర ఆర్థికపరిస్థితులను కృంగదీసిన కరోనాలాంటి వైరస్ ప్రభుత్వంలేదు. శాసనసభలో పూర్తిమెజారిటీతో నిర్ణయాధికారానికి అవకాశముంది.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### ఎవరూ తక్కువ కాదు

రెండు పర్యాయాలు ఘోర పరాజయం పాలై లోక్‌సభలో కనీసం ప్రతిపక్ష హోదా దక్కించుకోలేకపోయిన కాంగ్రెస్ ఇటీవల జరిగిన ఎన్నికల్లో పుంజుకుని లోక్‌సభ స్థానాలను గణనీయంగా పెంచుకోగలిగింది. అలాగేపది సంవత్సరాలపాటు ప్రతిపక్షంలో ఉండి తెలంగాణలోను అధికారంలోకి రాగలిగింది. ఎపిలో ఐదు సంవత్సరాలు ప్రతిపక్ష పార్టీగా ఉన్న తెలుగుదేశం 2024 శాసనసభ ఎన్నికల్లో ఘన విజయం సాధించి అధికార పీఠాన్ని అధిష్టించగలిగింది. రాష్ట్రంలోనూ దేశంలోనూ ఇలా ఎన్నోసార్లు జరిగింది. ప్రతిపక్షంగా ఉన్న పార్టీలు అధికార పక్ష పార్టీలుగా మారిన సందర్భాలు ఉన్నాయి. రాజకీయాల్లో జరుగుతున్న ఈ పరిణామాలను గమనిస్తూకూడా తెలంగాణకు చెందినబిజెపి నాయకులు మూర్ఖంగా మాట్లాడుతున్నారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### సంపదను వెలికి తీయాలి

మనదేశంలో రాజులకాలంలో, బ్రిటిష్ వారికాలంలో నిధులు, నిక్షేపాలు భూగర్భంలో నిక్షిప్తం చేశారు. అదంతా వెలికి తీస్తే మనదేశంలో పేదరికం పోతుంది. అలాగే భూగర్భంలో ఉంటే ప్రయోజనం ఏముంది. కావునా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఈ విషయంపై ఫోకస్ పెట్టాలి. అలాగే మనదేశంలో బంగారం, వెండి, వజ్రాల గనుల అన్వేషణ ప్రభుత్వమే చేపట్టాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

### కొత్త చట్టాలపై అవగాహన ఏది?

కొత్త న్యాయ, నేర చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయసాక్షా అధినియమ్ అమలు ప్రారంభమైంది. స్వదేశీ న్యాయవ్యవస్థ ఉండాలనే ఉద్దేశ్యంతో బ్రిటిష్ కాలంనాటి చట్టాలకు స్వస్తిపలికి కేంద్రం వీటిని అమల్లోకి తెచ్చింది. ఇదివరకే ఉన్న జీరో ఎఫ్‌ఐఆర్ మరింత పక్కాగా కొనసాగించడంతోపాటు పోలీసు స్టేషన్‌కు వెళ్లకుండానే ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయడం పౌరులకు ఎంతో ఉపయోగకరం. ఎలక్ట్రానిక్ మాధ్యమాలతో సమన్లుజారీ లాంటి అత్యాధునిక పద్ధతులు కొత్త చట్టాలతో న్యాయవ్యవస్థ పరిధిలోకి రావడంపై సానుకూల స్పందన ఉంది. కొత్త చట్టాలలో సెక్షన్ల కుదింపు వల్ల గందరగోళ పరిస్థితికి తెరదించారు. త్వరితగతిన కేసులు పరిష్కారానికి నూతన చట్టాలు దోహదపడనున్నాయి. కొత్త చట్టాలపై పోలీసులకే కాక సాధారణ ప్రజలకు కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### మళ్లీ సంకీర్ణ ప్రభుత్వం

అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడానికి ఐదు సంవత్సరాల సమయం ఉన్నా అధికార పీఠంఎక్కిన రెండు రోజులకే ఒక గ్యారంటీని అమలు చేసింది. కాంగ్రెస్ ఆ తరువాత ఏమాత్రం ఆలస్యం చేయకుండా మిగిలిన గ్యారంటీలను అమలు చేసే ప్రజలకిచ్చిన మాట నిలబెట్టుకుంది ప్రభుత్వం. అయితే ఈ గ్యారంటీలను బిజెపి మొదటి నుంచి అవహేళన చేస్తూ ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయలేదని అసలవి గ్యారంటీల కావని గారడీలు అంటు విమర్శిస్తూ వచ్చింది. లోక్‌సభ ఎన్నికల ప్రచార సభల్లో కూడా కాంగ్రెస్ గ్యారంటీలపై విష ప్రచారం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతో తాను పార్టీ ఘన విజయం సాధిస్తుందన్నారు.

-మిథునం, హైదరాబాద్

### కఠిన చర్యలు తీసుకోవాలి

పొగాకును సమాజం నుంచి దూరం చేయగలిగితే 40 శాతం క్యాన్సర్ కేసులను నివారించవచ్చని వైద్యనిపుణులు చెబుతున్నారు. కాబట్టి రైతులు పొగాకుసాగు మానుకొని, ఆహార ఉత్పత్తులవైపు దృష్టి మళ్లించాలి. పాలకులు కూడా పొగాకుని సమాజం నుంచి దూరం చేయడానికి కఠిన చర్యలు తీసుకోవాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

## ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# నీట్ అవకతవకలపై పార్లమెంటులో చర్చించాల్సిందే

## ప్రధాని మోడీకి లేఖ రాసిన రాహుల్‌గాంధీ



**న్యూఢిల్లీ,జులై 2:** నీట్ యుజి పరీక్షల్లో జరిగిన అవకతవకలపై చర్చలు జరపాలని ఇండియాకూటమి నేత రాహుల్‌గాంధీ ప్రధాని మోడీకి లేఖరాసారు. ఓపక్క సిబిఐ నీట్ యుజి అవకతవకలపై దర్యాప్తును ముమ్మరం చేసింది. దర్యాప్తు సంస్థ ఇప్పటివరకూ ఆరుగురిని అరెస్టు చేసింది. బీహార్ పోలీసులు ఈసందర్భంగా తన కుమారుడి విజయంకోసం ఒక బీహార్ వైద్యుడు నాలుగు లక్షల రూపాయలు పరీక్ష జవాబుపత్రం తయారీదారుకు చెల్లించినట్లు గుర్తించారు. భారీ ఎత్తున జరిగిన అవకతవకలపై మూడో తేదీనే చర్చించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆయన కోరారు. 24 లక్షలమంది నీట్ అభ్యర్థుల ఆకాంక్షల మేరకు తాము చర్చను కోరుతున్నామని, వీరందరికీ ఎన్డీయే ప్రభుత్వం జవాబుదారీ అని ఆయన అన్నారు. మీనేతృత్వంలోనే చర్చ జరగాలన్నది అభ్యర్థుల అభిమతమని అన్నారు. 18వ లోక్‌సభ మొదటి సెషన్ జరుగుతోందని, రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరుగుతున్న చర్చ వెనువెంటనే నీట్ యుజి అవకతవకలపై చర్చలు జరిపించాలని కోరారు. ఇప్పటికే ఇండియా కూటమి తరపున తాము అనేక సార్లు నీట్ యుజిపై చర్చ జరగాలని పట్టుబడుతున్నామని, ఇప్పటికైనా ప్రభుత్వం తమ తప్పును తెలుసుకుని చర్చకు రావాలని కోరారు. ఇదిలా ఉంటే నీట్ పరీక్షలో వెల్లువెత్తిన అవకతవకలపై సిబిఐ తన దర్యాప్తు ముమ్మరంచేసింది. ఐదు రాష్ట్రాల్లో కేసులునమోదు చేసారు. బీహార్, రాజస్థాన్, గుజరాత్‌లలో కూడా కేసులు నమోదయ్యాయి. సిబిఐ మొత్తం ఐదురాష్ట్రాల్లోని కేసులను స్వాధీనంచేసుకుని తన సొంత ఎఫ్ఐఆర్‌ను నమదోఉచేసింది. మొత్తం ఆరుకేసులు నీట్‌పరీక్షకు సంబంధించి నమోదయ్యాయి. విద్యాశాఖ సిబిఐకు లేఖరాసిని తర్వాతనే ఏజెన్సీ దర్యాప్తు చేపట్టింది. ఇప్పటి వరకూ ఆరుగురిని అరెస్టుచేసింది. జార్ఖండ్‌లోని హజారిబాగ్‌లోని ఒయాసిస్ స్కూలులో ప్రిన్సిపల్, వైస్‌ప్రిన్సిపల్ ఇద్దరినీ సిబిఐ అరెస్టు చేసింది. గుజరాత్‌లోని జేజలారామ్ స్కూలు యజమాని, ఒక జర్నలిస్టును కూడా అరెస్టు చేసారు. పరీక్షలో పాస్ చేయించేందుకు జలంరామ్ స్కూలు యజమాని పది లక్షలు చొప్పున అభ్యర్థుల నుంచి డిమాండ్ చేసారు. అలాగే ప్రయాగ రాజ్ నైనీ ప్రాంతంలో ఒక వైద్యుడు తన కుమారుడిని గట్టెక్కించేందుకు నాలుగు లక్షల రూపాయలు చెల్లించినట్లు అంగీకరించాడు. ప్రస్తుతం వీరిద్దరూ కూడా పరారీలో ఉన్నారు.



# ఆరు పైసలు క్షీణించిన రూపాయి

## డాలర్ వర్సెస్ రూపాయి 83.50

**ముంబయి,జులై 2:** డాలరుతో రూపాయి మారకం విలువలు ఆరుపైసలు క్షీణించాయి. మంగళవారం రూపాయి విలువలు 83.50గా కొనసాగాయి. విదేశీ మార్కెట్‌లో డాలర్ కొంతమేర పటిష్టంకావడంతో రూపాయి విలువలు క్షీణించాయి. అంతేకాకుండా ప్రపంచ వ్యాప్తంగా ముడిచమురు ధరలపైనా ప్రభావంచూపించాయి. దేశీయ ఈక్విటీలు, విదేశీ ఫండ్ సంస్థలనుంచి పెట్టుబడులు వెనక్కిమళ్లడం, ఇన్వెస్టర్ సెంటిమెంట్లు, విదేశీ ట్రేడింగ్‌కూడా డాలర్‌పైనే ఎక్కువ జరగడంతో రూపాయి విలువలపై ప్రభావం చూపించినట్లు తేలింది. ఇంటర్ బ్యాంకు విదేశీ కరెన్సీ మార్పిడి మార్కెట్‌లో స్థానిక రూపాయి డాలరుకు 83.51వద్ద ప్రారంభం అయింది. ఇంట్రాడేలో 83.47గా నమోదయింది. ఆ తర్వాత 83.56వద్దస్థిరపడింది. చివరకు ట్రేడింగ్‌ముగిసేసమయానికి ఆరుపైసలు క్షీణించి 83.50గా నడిచింది. సోమవారం కూడా రూపాయి 83.44 వద్ద ముగిసింది. అంటే పది పైసలు క్షీణించినట్లు ఫోరెక్స్‌ట్రేడర్లు చెప్పారు. ముడిచమురుధరలపరంగా డాలర్ మరింత పటిష్టం కావడంతో రూపాయి క్షీణత మరింత ఉంటుందని అంచనావేసారు. విదేశీ పెట్టుబడులు ఈక్విటీఫండ్ మార్కెట్లలో వస్తే కొంత మేర రూపాయి పటిష్టం అవుతుందని, రానున్న రోజుల్లో డాలరుతో రూపాయి మారకం విలువ 83.20నుంచి 83.75 మధ్యలోట్రేడ్ కావచ్చని బిఎన్‌పి పరిబాస్ ఫారెక్స్ విశ్లేషకుడు అనూజ్ చౌదరి అన్నారు. ఆరు విదేశీ కరెన్సీలతో పోలిస్తే డాలరు కొంతమేర 0.09శాతం పెరిగింది. ఇక బ్రెంట్ ముడిచమురు ఫ్యూచర్లు 0.76 శాతం పెరిగి బ్యారెల్‌కు 87.26 డాలర్లుగా నడిచింది. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు క్యాపిటల్ మార్కెట్లలో ఎక్కువ అమ్మకాలకే మొగ్గుచూపించారు. 426.03కోట్ల విలువైన షేర్లను అమ్ముకున్నారు.

## కుష్వాహాకు రాజ్యసభ ఆఫర్..

# ఆర్ఎల్ఎఫ్ నేతకు ఎన్డీయే పక్షాల బంపరాఫర్



**పాట్నా,జులై 2:** జెడియుమాజీ సీనియర్ నేత ప్రస్తుత రాష్ట్రీయలోక్‌మోర్చా అధ్యక్షుడు ఉపేంద్ర కుష్వాహాకు ఎన్డీయే రాజ్యసభ సభ్యునిగా ఎంపికచేస్తోంది. వచ్చే 2025 అసెంబ్లీ ఎన్నికల కోసం రాజకీయ పార్టీలన్నీ కూడా బీహార్‌లో అత్యధికంగా ఉన్న కుష్వాహ్ ఓటు బ్యాంకును చేజిక్కించుకునేందుకు ఇపుడు ఉపేంద్ర కుష్వాహాకు ఎన్డీయే గ్యాలం వేస్తోందని తెలుస్తోంది. వాస్తవానికి ముందు ఆర్జేడీ ఎమ్మెల్సీపై అనర్హత వేటు పడిన తర్వాత ఆస్థానం ఆర్ఎల్ఎఫ్‌కు కేటాయిస్తారని భావించారు. అయితే కేంద్ర మంత్రిగాపనిచేసిన అనుభవం ఉండటంతో కుష్వాహాను రాజ్యసభకు ఎంపికచేస్తున్నట్లు తేలింది. ఇదిలా ఉంటే మరో జెడియుసీనియర్ నాయకుడు భగవాన్‌సింగ్ కుష్వాహ్ మంగళవారం ఎమ్మెల్సీ ఎన్నిక కోసం తన నామినేషన్ పత్రాలను దాఖలుచేసారు. ఉప ముఖ్య మంత్రులు సామ్రాట్‌చౌదరి, విజయ్‌కుమార్ సిన్హాలు కూడా ఎమ్మెల్సీ అభ్యర్థి వెంట ఉన్నారు. గడచిన లోక్‌సభ ఎన్నికల్లో బిజెపితో జరిగిన సీట్ల పంపకంలో కుష్వాహ్ పోటీచేసినా ఓటమి పాలయ్యారు. అయితే ఆర్ఎల్ఎం చీఫ్ మీడియాతో మాట్లాడుతూ తనను రాజ్యసభకు పంపిస్తున్నట్లు ఎన్డీయే భాగస్వాములు చెప్పారని వెల్లడించారు. బిజెపి, నితీష్‌జీ, మాంఝిజి, చిరాగ్‌పాశ్వాన్‌జీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గడచిన ఏడాదిగా ఆయన జెడియు నుంచి వైదొలగడమే కాకుండా ఎమ్మెల్సీ స్థానా నికి కూడా రాజీనామా చేసారు. ఇపుడు మీసా భారతి లోక్‌సభకు రావడంతోను, వివేక్‌ఠాకూర్ కూడా బిజెపినుంచి లోక్‌సభకు రావడంతో ఉప ఎన్నికలు అనివార్యం అవుతున్నాయి. అందు వల్లనే ఇపుడు కుష్వాహ్ తనకు రాజ్యసభ ఖాయం అన్న ధీమాతో ఉన్నారు. ఇదిలా ఉంటే పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, రాంబలిసింగ్ చంద్ర వంశిపై అనర్హత వేటు వేసారు. అదటుంచితే ఈసారి ఎన్నికలకు ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి ఆర్జేడి ఎవ్వరినీ పోటీ పెట్టకపోవడం విశేషం. మంగళవారం ఎమ్మెల్సీ నామినేషన్ల దాఖలుకు చివరిరోజుకాగా ఉపసంహరణ కూడా శుక్రవారం చివరిరోజు. ఓటింగ్ ఈనెల 12వ తేదీ జరుగుతుంది.

# నెదర్లాండ్స్ ప్రధానిగా మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్

## డిక్ స్కూఫ్ ప్రధానిగా ప్రమాణ స్వీకారం



**హేగ్(నెదర్లాండ్స్), జులై 2:** డచ్ నిఘా వ్యవస్థ మాజీ చీఫ్ డిక్ స్కూఫ్ నెదర్లాండ్స్ ప్రధాన మంత్రిగా మంగళవారం ప్రమాణస్వీకారం చేసారు. గతంలో ఎన్నడూలేనంతగా కఠినమైన ఇమ్మిగ్రేషన్; శరణార్థి విధానాలను అమలు చేస్తామని ప్రకటించారు. 67 ఏళ్ల డిక్ స్కూఫ్ ప్రస్తుత ప్రధాని మార్క్ రుట్టెపై గెలిచారు. అంతేకాకుండా మార్క్‌రూట్స్ నాటోకు తదుపరి సెక్రటరీ జనరల్‌గా వెళుతున్నారు. 14 ఏళ్ల తర్వాత నాటో సెక్రటరీ జనరల్‌పదవి నెదర్లాండ్స్‌కు వచ్చింది. ప్రధాన కార్యాలయం కూడా హేగ్‌లోనే ఉంది. మొట్టమొదటిసారిగా రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఏ ఒక్క రాజకీయ పార్టీకి చెందని మాజీ అధికారి డచ్ దేశ ప్రధానమంత్రిగా ప్రమాణం చేసారు. స్కూఫ్ గతంలో కౌంటర్ టెర్రర్‌చీఫ్‌గా పనిచేసారు. అలాగే ఆదేశ ఇమ్మిగ్రేషన్ క్రమబద్ధీకరణ విభాగం చీఫ్‌గా కూడా కొనసాగారు. డచ్ రాజు కింగ్ విల్లెమ్ అలెగ్జాండర్ దేశ కొత్తప్రభుత్వం చేత ప్రమాణంచేయించారు. ఇస్లాం వ్యతిరేక పార్టీ ఏడునెలల క్రితం జరిగిన ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచింది. కొత్తప్రధాని డిక్ స్కూఫ్‌తోపాటు మరో 15 మంది మంత్రులు కూడా ప్రమాణం చేసారు. గీర్ట్‌వైల్డర్స్ పార్టీ భారీ ఎత్తున మెజార్టీ స్థానాలు గెలిచినా ప్రభుత్వ ఏర్పాటుకు 223 రోజులు పట్టింది. కొన్ని అంశాలకు సంబంధించి డిక్‌స్కూఫ్ ఒక అడుగు వెనక్కివేయడంతో ప్రధాని పదవి ఖరారు అయింది. ఇస్లామిక్ పాఠశాలలు, మసీదులు, ఖురాన్‌పై నిషేధం ఉపసంహరణకు కలిసి రావాలని తేల్చింది. తన సంకీర్ణ భాగస్వాములను సంతృప్తిపరిచేందుకు యూరోసహజనిర్ణయాలను కొంత సడలించుకోవాల్సి వచ్చింది. దీనితో సంకీర్ణంలోని ఫేమర్స్ పార్టీ బిబిబి, లిబరల్ కన్సర్వేటివ్ వివిడి, కొత్త అవినీతి వ్యతిరేక ఎన్ఎస్‌సి పార్టీలు ప్రధాని రేసునుంచి తప్పుకుంటామని హామీ ఇచ్చాయి. వాస్తవానికి ప్రధాని రేసులో స్కూఫ్ ఐదో వ్యక్తిగా నిలిచారు. వైల్డర్స్ పార్లమెంట్‌లో ఫ్రాయిస్ రోనాల్డ్ ప్లాస్టర్క్ కాగా ఆయన మెడికల్‌పేమెంట్ మోసం కేసు ఒకటి ఎదుర్కొంటుండటంతో వెనక్కి తగ్గారు. మంత్రుల్లో ఫెంకే వీర్స్మా వ్యవసాయ శాఖబాధ్యతలు స్వీకరిస్తూ తన మాతృభాష ఫ్రిసియన్‌లో డిక్లరేషన్ ఇచ్చారు. ప్రమాణ స్వీకారం అనంతరం స్కూఫ్ మాట్లాడుతూ తాను నెదర్లాండ్స్ ప్రజలందరి తరపున ప్రధానిగా ఉండాలని అభిలషిస్తున్నట్లు తెలిపారు. కేవలం ఒక్క వైల్డర్స్ అభ్యర్థిగా మాత్రమే కొనసాగనని స్పష్టంచేసారు. దేశంలో కఠినతరమైన ఇమ్మిగ్రేషన్; శరణార్థుల కట్టడి విదానం అమలు చేస్తామని వెల్లడించారు.

# పూరీ జగన్నాథ రథయాత్రకు రెండురోజుల సెలవులు

## ఒడిశా సీఎం మోహన్‌చరణ్ మాఝీ వెల్లడి



**పూరి,జులై 2:** ఒడిశాలో అత్యంత వైభవంగా జరిగే పూరీ జగన్నాథ రథయాత్రకు సంబంధించి రెండురోజుల శెలవులు ప్రకటించారు. ఈనెల 7,8 తేదీల్లో పూరీ జగన్నాథ రథయాత్రకు 53 ఏళ్ల పూర్తవుతున్న సందర్భంగా ప్రత్యేకించి రెండురోజుల శెలవులు ప్రకటించారు. ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ ఈ ప్రకటనచేసారు. జగన్నాథుడు ఆయన సోదరిలు యాత్రకు అంతర్జాతీయ స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. రెండురోజులపాటు జరిగే ఈ యాత్రలో 1971లో మాత్రమే నిర్వహించారు. రథయాత్ర రెండురోజులపాటు జరుగుతుందని, అధికారులందరినీ కూడా ప్రభుత్వ శెలవు దినాలుగా ప్రకటించాలని సూచించినట్లు చెప్పారు. ఈ వేడుక సజావుగా ఎలాంటి సమస్యలు రాకుండా నిర్వహించాలని, ఒడిశా, పూరీ రెండుప్రాంతాలకు కూడా ప్రతిష్టాత్మకమని మాఝీ వెల్లడించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రథయాత్ర వేడుకల్లో పాల్గొనేందుకు వస్తారని, ఈనెల 6వతేదీ ఆమె పర్యటిస్తారని జగన్నాథ రథయాత్రలో పాల్గొంటారని అన్నారు. సనాగౌ బానా దర్శన్; నేత్ర ఉత్సవ, గుండిచా యాత్రలు ఎలాంటి ఆటంకాలు లేకుండా సాగేందుకు అన్ని ఏర్పాట్లుచేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఇద్దరు డిప్యూటి సిఎంలు కెవి సింగ్‌దేవ్, ప్రవతి పరీదాలతోపాటు అనేక మంది మంత్రులు, సీనియర్ అధికారులు రథయాత్ర సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

# మాకు 80 సీట్లు వచ్చినా ఇవిఎంలను విశ్వసించం

## ఎస్పీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్



**న్యూఢిల్లీ, జులై 2:** పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో భాగంగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై జరుగుతోన్న చర్చల్లో విపక్ష నేతలు మోడీ సర్కార్‌పై విరుచుకుపడుతున్నారు. తాజాగా ఎస్పీ అధినేత, ఎంపి అఖిలేష్‌యాదవ్ పేపర్‌లీక్, ఇవిఎంలు, అయోధ్య ఎన్నికల ఫలితాలు, ఉత్తరప్రదేశ్‌లో అవినీతి గురించి మాట్లాడారు. ఎన్నికల సమయంలో 400 సీట్లు అంటు వారు ప్రచారం చేశారు. కానీ ప్రజలు మాకు నైతిక విజయం కట్టబెట్టారు. ప్రస్తుత ప్రభుత్వం ఎక్కువకాలం ఉండదని అంతా చెబుతున్నారు. వ్యక్తిగత లక్ష్యాల ఆధారంగా దేశాన్ని నడిపించలేరు అని బిజెపి నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ఉత్తరప్రదేశ్‌లో జరుగుతోన్న అవినీతి గురించి మాట్లాడుతూ అభివృద్ధి పేరిట దోపిడీ జరుగుతోందన్నారు. ఒకప్పుడు తాము నిర్మించిన రోడ్లపై విమానాలు దిగాయని, కానీ ఇప్పుడు ప్రధాన నగరంలో పడవలు తిరుగుతున్నాయని ఎద్దేవా చేశారు. ఇదేం స్మార్ట్ సిటీనో అంటూ ప్రభుత్వ పథకాలపై విమర్శలు గుప్పించారు. నీట్ అవకతవకలపై మాట్లాడుతూ అసలు పేపర్ లీక్‌లు ఎందుకు జరుగుతున్నాయి? యువతకు ఉద్యోగాలు ఇవ్వొద్దనే ఉద్దేశంతో ప్రభుత్వమే ఇలాంటి చర్యలకు ఒడిగడుతోంది అని మండిపడ్డారు. ఇవిఎంలపై నాకు ఎప్పుడూ నమ్మకం లేదు. మాకు 80కి 80 సీట్లు వచ్చినా ఆ నమ్మకం కుదరదు. ఇవిఎంల సమస్య ఇంకా అలాగే ఉంది అని ఆందోళన వ్యక్తం చేశారు. అయోధ్యలో బిజెపి ఓటమి పరిణితి సాధించిన ఓటరు విజయమని వ్యాఖ్యానించారు. కులగణనకు మేం అనుకూలం. అలాగే అగ్నివీర్ స్కీమ్‌ను మేం ఎప్పటికీ అంగీకరించం. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే దానిని రద్దు చేస్తాం. పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించలేదు. ఉద్యానవన పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలి అని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

# రాహుల్ వ్యాఖ్యలు రికార్డుల నుంచి తొలగింపు

## స్పీకర్‌కు ప్రతిపక్ష నేతలేఖ!



**న్యూఢిల్లీ, జులై 2:** రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై లోక్‌సభలో జరిగిన చర్చలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ మోడీ సర్కారుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన సంగతి తెలిసిందే. అయితే రాహుల్ ప్రసంగంలోని కొన్ని వ్యాఖ్యలను పార్లమెంట్ రికార్డుల నుంచి తొలగించారు. ఈ మేరకు లోక్‌సభ సెక్రటేరియట్ తాజాగా వెల్లడించింది. స్పీకర్ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. హిందువులు, ప్రధాని మోడీ,బీజేపీ, ఆర్ఎస్ఎస్, అగ్నివీర్, నీట్ పరీక్షల్లో అక్రమాలపై రాహుల్ చేసిన వ్యాఖ్యలను తొలగించినట్లు వివరించింది. తన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించడంపై రాహుల్ గాంధీ విస్మయం వ్యక్తం చేశారు. తన స్పీచ్ నుంచి తొలగించిన భాగాలు, వ్యాఖ్యలకు సంబంధించి లోక్‌సభలో విపక్షనేత,కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు.తన ప్రసంగంలో తొలగించిన వ్యాఖ్యలను పునరుద్ధరించాలని స్పీకర్‌కు రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు. తన ప్రసంగంలోని కొన్ని వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించిన తీరు తనకు దిగ్భ్రాంతి కలిగించిందని, ఇది పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి విరుద్ధమని లేఖలో రాహుల్ పేర్కొన్నారు. కాగా, లోక్‌సభ ప్రసంగంలో రాహుల్ వ్యాఖ్యలపై పాలకపక్ష నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.రాహుల్ గాంధీ పార్లమెంట్ వేదికగా తప్పుడు సమాచారం అందించారని బీజేపీ ఎంపీ మనోజ్ తివారీ మండిపడ్డారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం, ప్రజలను తప్పు దారి పట్టించేందుకు పార్లమెంట్ వేదిక కారాదని బయటపెట్టారని మనోజ్ తివారీ పేర్కొన్నారు. సభా వేదికపై అసత్యాలు మాట్లాడితే వాటిని రికార్డుల నుంచి తొలగించడం సభా సంప్రదాయాల్లో భాగమని బీజేపీ ఎంపీ మనోజ్ తివారీ స్పష్టం చేశారు.

# 31యేళ్ల తర్వాత చిక్కిన ముంబయి అల్లర్ల నిందితుడు..

**ముంబయి, జులై 2:** మూడు దశాబ్దాల క్రితం నాటి ముంబయి అల్లర్ల కేసులో తప్పించుకు తిరుగుతున్న ఓ నిందితుడు ఎట్టకేలకు చిక్కాడు. గుట్టుచప్పుడు కాకుండా ఇంటికి వెళుతుండగా పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 1993లో ముంబయిలో అల్లర్లు చెలరేగాయి. ఆ సమయంలో నగరంలో చట్టవిరుద్ధంగా జనాలను పోగు చేసిన కేసుతో పాటు ఓ హత్య ఘటనలో సయ్యద్ నాదిర్ షా అబ్బాస్ ఖాన్ (65) అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం బెయిల్‌పై విడుదలైన అతడు అప్పటి నుంచి కనిపించకుండా పోయాడు. దీంతో కోర్టు అతడిని పరారీలో ఉన్న నిందితుడిగా ప్రకటించి నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. సెంట్రల్ ముంబయి సేవ్రీలోని నిందితుడి ఇంటికి పోలీసులు అనేకసార్లు వెళ్లినా ఆచూకీ గుర్తించలేకపోయారు. చివరకు బంధువుల ఫోన్ల రికార్డులను పరిశీలించగా ఎట్టకేలకు ఆచూకీ లభ్యమైంది. జూన్ 29న తన ఇంటికి వెళుతున్నట్లు సమాచారం అందింది. దీంతో ప్రణాళిక ప్రకారం వ్యవహరించిన పోలీసులు వలపన్ని అతడిని అరెస్టు చేశారు. 1993 కేసులో నిందితుడిని మళ్లీ అరెస్టు చేశామని, తదుపరి విచారణ కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.



# అమెరికాలో బిలియన్ డాలర్ల స్కామ్‌లో భారతీయులకు జైలు



**న్యూయార్క్, జులై 2:** అమెరికాలో భారత సంతతి వ్యాపారవేత్తలు బిలియన్ డాలర్ల స్కామ్‌కు పాల్పడినట్లు తేలడంతో జైలుశిక్ష విధించారు. ఒకప్పుడు చికాగోలోనే అత్యంత వేగంగా ఎదిగిన స్టార్టప్ మోసాలకు పాల్పడినట్లు ఈ సందర్భంగా న్యాయస్థానం పేర్కొంది. ఔట్‌కమ్ హెల్త్ పేరిట రిషి షా, శ్రద్ధా అగర్వాల్ ఓ హెల్త్ మీడియా సంస్థను 2006లో ఏర్పాటు చేశారు. ఈ కంపెనీ డాక్టర్ల వద్ద స్క్రీన్‌లు, టాబ్లెట్లను ఏర్పాటు చేసింది. వీటిల్లో పేషెంట్లను టార్గెట్ చేసుకొని వివిధ కంపెనీల మెడికల్ అడ్వర్టైజింగ్ ప్రకటనలు ప్రసారం చేసేది. ఈ సృజనాత్మక ఆలోచనకు అమెరికాలో మంచి స్పందన లభించింది. దేశవ్యాప్తంగా కంపెనీకి కాంట్రాక్టులు లభించాయి. 2010లో ఆ దేశ టెక్, హెల్త్‌కేర్ ఇన్వెస్ట్‌మెంట్లలో ఉన్నత స్థానానికి చేరింది. దీంతో భారీ పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షించింది. గోల్డ్‌మన్ సాక్స్, ఆల్ఫాబెట్, జెబి ప్యాట్రిక్స్ వెంచర్ క్యాపిటల్స్ వంటి సంస్థలు భారీగా ఇన్వెస్ట్‌మెంట్లు చేశాయి. చికాగో కార్పొరేట్ సర్కిల్స్‌లో షా అప్పట్లో ఓ స్టార్ అయిపోయాడు.

కానీ, రిషి, శ్రద్ధా, సిఎఫ్ఒ బ్రాడ్ పార్డీలు కంపెనీ ఆపరేషనల్, ఫైనాన్షియల్ కార్యకలాపాలను పెంచి చూపిస్తున్నట్లు గుర్తించారు. కంపెనీ డెలివరీ చేయగలిగిన స్థాయి కంటే ఎక్కువగా వాణిజ్య ప్రకటనల ఇన్వెంటరీని విక్రయిస్తున్నట్లు తేలింది. ఫార్మా జెయింట్ నోవో నార్డ్స్క్, మరికొన్ని కంపెనీలు ఈ అంశాన్ని గుర్తించాయి. మరోవైపు షా విలాసవంతమైన జీవనశైలి ఇన్వెస్టర్లలో అనుమానాలు పెంచింది. అతడు 10 మిలియన్ డాలర్లు వెచ్చించి ఇల్లు కొనుగోలు చేశారు. ఈ మొత్తం వ్యవహారంపై వాల్‌స్ట్రీట్ జర్నల్ 2017లో కథనం ప్రచురించింది. ఆ తర్వాత గోల్డ్‌మన్ సాక్స్, ఆల్ఫాబెట్ వంటి ఇన్వెస్టర్లు కోర్టులో కేసు ఫైల్ చేశారు.

షాపై 2023 ఏప్రిల్‌లో డజను కౌంట్స్‌కుపైగా మనీ లాండరింగ్ కేసు నమోదైంది. మిగిలిన ఇద్దరిని కూడా దీనిలో భాగస్వాములను చేశారు. ఈ కేసు విచారణ జరిపిన న్యాయస్థానం జూన్ 26 నుంచి షాకు ఏడేళ్ల ఆరు నెలలు, జూన్ 30 నుంచి శ్రద్ధాకు మూడేళ్ల హాఫ్‌వే హౌస్‌లో ఉండేలా, పార్డీకి రెండేళ్ల మూడు నెలల జైలు శిక్ష విధించింది. మరోవైపు తాను చేసిన పనికి సిగ్గుపడుతున్నట్లు షా తన నేరం అంగీకారంలో వెల్లడించారు.

# కేజ్రీవాల్ అరెస్టుపై సీబీఐకి ఢిల్లీ హైకోర్టు నోటీసులు!



**న్యూఢిల్లీ, జులై 2:** ఎక్సైజ్ పాలసీ కేసులో సీబీఐ అరెస్టును వ్యతిరేకిస్తూ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వేసిన పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు తాజాగా దర్యాప్తు సంస్థకు ఆదేశాలు జారీ చేసింది. కేజ్రీవాల్ అరెస్టుపై సమగ్రమైన సమాధానం ఇవ్వాలంటూ సీబీఐకి హైకోర్టు మంగళవారం నోటీసులు ఇచ్చింది. రిజాయిండర్ ఏదైనా ఉంటే రెండ్రోజుల్లోను, సమగ్రసమాధానం 7రోజుల్లోనూ తమకు సమర్పించాలని జస్టిస్ నీనా బన్సాల్ కృష్ణతో కూడిన హైకోర్టు బెంచ్ ఆదేశించింది. తదుపరి విచారణను జులై 17వ తేదీకి వాయిదా వేసింది. కాగా, విచారణ సందర్భంగా అరవింద్ కేజ్రీవాల్ తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి తన వాదనను వినిపిస్తూ, ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ ను సీబీఐ అరెస్టు చేయాల్సిన అవసరమేమి లేదని అన్నారు. సీబీఐ 2022 ఆగస్టులో ఎఫ్ఐఆర్ నమోదు చేసిందని, 2023 ఏప్రిల్‌లో సమన్లు పంపి 9గం.ల సేపు ప్రశ్నించిందని, అప్పట్నించీ సీబీఐ చేసిందేమీ లేదని,ఎప్పుడో ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఇప్పుడు అరెస్టు చేసిందన్నారు. అరెస్టు మెమో అంటే కనీసం కొన్ని కారణాలైన ఉండాలని, ఏ కారణంతో చర్యతీసు కుంటున్నారనేది ఉండాలని వాదించారు. నిందితుడు ఉగ్రవాది అయినా, పరారయ్యే అవకాశం ఉన్నా అరెస్టు చేయవచ్చని అన్నారు. ఎక్సైజ్ పాలసీ కేసులో తనక్లయింట్ జ్యూడిషియల్ కస్టడీలో ఉన్నందున ఆయనను అరెస్టు చేయాల్సిన అవసరం లేదని సింఘ్వి వాదించారు. అరెస్టు మెమో సైతం కేవలం ఒక పేరాలో, అది కూడా నాలుగు లైన్లలో ఉందని కోర్టు దృష్టికి తెచ్చారు.

## అప్పడే హెచ్చరికలు.. అంతలోనే బాంబుల మోత..

# ఖాన్‌యూనిస్‌లో విధ్వంసం: 9 మంది మృత్యువాత, 50మందికి పైగా గాయాలు

**ఖాన్‌యూనిస్, జులై 2:** దక్షిణ గాజాలోని ఖాన్ యూనిస్ నగరం మరోసారి బాంబులతో దద్దరిల్లింది. హమాస్ ఉగ్రవాదులే లక్ష్యంగా ఇజ్రాయెల్ సేనలు మెరుపుదాడికి దిగాయి. స్థానిక ప్రజలను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని ఆదేశించిన గంటల వ్యవధిలోనే ఐడిఎఫ్ తుపాకుల మోత మోగించింది. ఈ కాల్పుల్లో 9 మంది ప్రాణాలు కోల్పోయినట్లు పాలస్తీనా ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. మృతుల్లో ముగ్గురు చిన్నారులు, ఇద్దరు మహిళలు ఉన్నట్లు తెలిపారు. 50 మందికిపైగా సామాన్య ప్రజలకు గాయాలైనట్లు పేర్కొన్నారు. ఖాన్ యూనిస్ నగరాన్ని ఖాళీ చేయాలంటూ స్థానిక పాలస్తీనియన్లను ఇజ్రాయెల్ సోమవారమే ఆదేశించింది. అంతలోనే దాడులకు పాల్పడటం గమనార్హం. ఖాన్ యూనిస్ నుంచి ఇజ్రాయెల్ సరిహద్దు ప్రాంతాలపై హమాస్ ఉగ్రవాదులు రాకెట్లతో దాడులకు దిగారని, అందుకే ప్రతిదాడులు చేయాల్సి వచ్చిందని టెల్‌అవీవ్ సమర్థించుకుంటోంది. ఖాన్ యూనిస్‌లోని నిస్సార్ ఆస్పత్రిలో ఉగ్రవాదులు ఉన్నారని పసిగట్టిన ఇజ్రాయెల్ సేనలు సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత అక్కడికి చేరుకున్నాయి. ఖాళీ చేయాలని ముందే హెచ్చరించినందున కాల్పులకు దిగాయి. అప్పటికే చాలావరకు రోగులను సురక్షిత ప్రాంతాలకు తరలించామని, ఈ ప్రక్రియ చివరి దశలో ఉండగానే సైన్యం బాంబుదాడులు చేసిందని నిస్సార్ ఆస్పత్రి డైరెక్టర్ తెలిపారు. దీనివల్లే 9 మంది ప్రాణాలు కోల్పోయినట్లు చెప్పారు. మరోవైపు అక్కడికి దగ్గర్లోని యూరోపియన్ ఆస్పత్రి చుట్టుపక్కల భవనాలపైనా ఇజ్రాయెల్ భీకర దాడులు చేసింది. ఆ భవనాలన్నీ నేలమట్టమయ్యాయి. అయితే, ఈ దాడుల్లో ఇప్పటివరకు ఎంతమంది ప్రాణాలు కోల్పోయారన్న దానిపై స్పష్టత లేదు. ఖాన్ యూనిస్ జనాభా 14 లక్షలు. గాజా జనాభాలో సగం ఇక్కడే ఉండేది. హమాస్ అంతమే లక్ష్యం గా గత యేడాది అక్టోబర్ 7న యుద్ధం మొదలు పెట్టిన ఇజ్రాయెల్.. డిసెంబరులో ఈ నగరంపైకి సేన లను పంపించింది. హమాస్ ఉగ్రవాదులకు కీలక స్థావరంగా ఉన్న ఈ ప్రాంతాన్ని జల్లెడ పట్టింది. ఒకప్పుడు భారీ భవంతులు, వాణిజ్య సముదా యాలతో కళకళలాడిన ఈ నగరం.. ఇజ్రాయెల్ దాడులతో నామరూపాల్లేకుండా పోయింది. ఖాన్‌యూనిస్ ప్రాంతం నుంచి తమ సైన్యాన్ని ఉపసంహరించుకుంటున్నట్లు ఇజ్రాయెల్ దళాలు ఈ యేడాది ఏప్రిల్‌లో ప్రకటించాయి. దీంతో కొన్ని నెలలుగా తమ నివాసాలకు దూరంగా తలదాచుకున్న వేలకుటుంబాలు సొంతగూటికి తిరిగి చేరుకున్నాయి. ఈ తరుణంలో ఇజ్రాయెల్ మరోసారి దాడులకు దిగడంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు.



# విమానంలో కుదుపులు.. ఓవర్‌హెడ్ బిన్‌లో ఇరుక్కుపోయిన ప్రయాణికుడు



**మాడ్రిడ్, జులై 2:** ప్రయాణిస్తోన్న విమానంలో ఒక్కసారిగా కుదుపులు రావడంతో ప్రయాణికులంతా భయభ్రాంతులకు గురయ్యారు. ఆ కుదుపుల తీవ్రతకు కొందరు సీట్లలో నుంచి ఎగిరిపడ్డారు. ఒక వ్యక్తి ఏకంగా ఓవర్‌హెడ్ బిన్ వద్ద ఇరుక్కుపోయాడు. మిగతా ప్రయాణికులు అతడిని కిందికి దించుతున్న దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. ఈ ఘటనలో 30 మందికి పైగా గాయపడ్డారు. విమానయాన సంస్థ ఎయిర్ యురోపాకు చెందిన బోయింగ్ విమానం 325 మంది ప్రయాణికులతో స్పెయిన్ నుంచి ఉరుగ్వేకు బయల్దేరింది. ఆ సమయంలో ఒక్కసారిగా కుదుపులకు లోనయింది. ప్రయాణికులు ఎగిరపడడమే కాకుండా సీలింగ్ ప్యానెల్, సీట్లు దెబ్బతిన్నాయి. చిన్నారులు భయంతో ఏడుపు లంకించుకున్నారు. ఈ ఘటనతో విమానాన్ని అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. బ్రెజిల్‌లోని నాటల్ ఎయిర్‌పోర్టులో దింపారు. దీనిపై ఎయిర్ యురోపా సంస్థ స్పందించింది. విమానం సురక్షితంగా ల్యాండ్ అయిందని, గాయపడిన వారికి చికిత్స అందిస్తున్నామని తెలిపింది. ఈ ఘటనపై ఓ ప్రయాణికుడు మాట్లాడుతూ ఐరోపా టూర్ ముగించుకుని తాను స్వదేశానికి తిరిగి వస్తున్నప్పుడు ఇలా జరిగిందని చెప్పారు. మార్గ మధ్యంలో ఉండగా కుదుపుల గురించి కెప్టెన్ వార్నింగ్ ఇచ్చారు. సీట్‌బెల్ట్ బిగించి పెట్టుకోవాలని సూచించారు. సీట్‌బెల్ట్ సరిగా పెట్టుకోనివారు గాల్లోకి ఎగిరిపడ్డారు. ఆ అనుభవం భయానకంగా అనిపించిందని మరో ప్రయాణికుడు వెల్లడించారు. ఇదిలా ఉంటే ప్రయాణికులను తరలించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు విమానయాన సంస్థ వెల్లడించింది.

# పోడు భూములపై చెంచులకు హక్కు కల్పిస్తాం


చెంచులతో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

●సాగు భూములను కొనసాగించాలని కలెక్టర్, డీఎఫ్ఓలకు ఆదేశం ●విద్య, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట ●3.50 కోట్లతో నిర్మించిన కెజిబివి పాఠశాల ప్రారంభం ●మహిళా సంఘాలకు రూ.50.10 కోట్ల వడ్డీలేని రుణాలు ●పంచాయతీరాజ్ శాఖ, స్త్రీ, శిశుసంక్షేమ మంత్రి సీతక్క

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జులై 2, ప్రభాతవార్త:** నల్లమల్ల ప్రాంతంలో తిండి తిప్పలు లేక అవస్థలు పడుతూ జీవనం కొనసాగిస్తున్న చెంచులకు వారు సాగు చేసుకునే పోడు భూములపై హక్కు కల్పించి వారి జీవనోపాధికి మనుగడ అందించే విధంగా చర్యలు తీసుకుంటామని పంచాయతీ రాజ్ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు దనసరి సీతక్క పేర్కొన్నారు. చెంచులు సాగు చేస్తున్న పోడు భూముల్లో చెంచులకే పూర్తి హక్కులు అందించాలని కలెక్టర్, డీఎఫ్ఓలకు మంత్రి సూచించారు. మంగళవారం నల్లమల్ల ప్రాంతంలో పర్యటించిన పంచాయతీ రాజ్ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు దనసరి సీతక్క మన్ననూరు అతిథి గృహంలో చెంచులతో ముఖాముఖి సమావేశాన్ని నిర్వహించారు. కొత్తగా చెట్లను నరికి సాగు చేయవద్దని చెంచు ప్రజలకు తెలిపారు. అడవిని కాపాడటంతో అడవి సంపదతో వనరులను సృష్టించుకోవాలని ఆమె సూచించారు. ఇందిరాగాంధీ, నెహ్రూ ఐటీడీఎలను ఏర్పాటు చేసి ఎస్టీలుగా గుర్తింపు తీసుకొచ్చి పోడు భూములను సాగు చేసుకునే హక్కు, రిజర్వేషన్లు అనేక చట్టాలు ఏర్పాటు చేశారని ఆమె గుర్తు చేశారు. నల్లమల్ల బిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్‌రెడ్డి ఈ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఐటీడీఎలు వెనుకబాటుకు గురయ్యాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. చెంచు ప్రజలకు సరైన వైద్యం, ఆహారం, విద్య, ఇండ్లు ఉండేలా ఏర్పాట్లు చేస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు వృత్తిరీత్యా వైద్యులు అయిన వంశీకృష్ణ దంపతులు నల్లమల్ల ప్రజలకు ఎంతో సేవలు చేస్తున్నారని ఆమె గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా అంతరించిపోయే జాతుల్లో చెంచుజాతి కూడా ఉందని, ఆ జాతిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని తెలిపారు. పోడు భూముల విషయంలో అధికారులు, చెంచు ప్రజలు సామరస్యంగా సమస్యను పరిష్కరించుకోవాలని, చెంచు ప్రజలు తమ పొలాల్లో హార్టికల్చర్ విధానంతో పండ్ల తోటల పెంపకాన్ని ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. అడవిని కాపాడుకోవడంతో చెంచులకు జీవనోపాధి లభిస్తుందని తెలిపారు. నల్లమల్ల ప్రాంతం చెంచుల అభివృద్ధికై ఎమ్మెల్యేతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

**విద్యా, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట..**

విద్యా, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, విద్యార్థులకు సంస్కారంతో కూడిన విద్యను అందించాలని మంత్రి సీతక్క అన్నారు. అమ్రాబాద్ మండలంలో తెలుగుపల్లిలో రూ.3.50 కోట్ల నిధులతో నిర్మించిన కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల నూతన భవనాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణతో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ కస్తూర్బా పేరిట అందమైన అత్యాధునికమైన నూతన విద్యా లయంగా నల్లమల్ల ప్రాంతంలోని తెలుగపల్లి కేజీబీవీ నిలిస్తుందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ఉన్నారనడానికి ఈ దేశాన్ని పాలించిన ఇందిరమ్మ, ఈ దేశానికి మొదటి రాష్ట్రపతిగా ఆదివాసీ మహిళ ఉదాహరణ అని, ప్రతి రంగంలో మహిళలు ముందంజలోకి వస్తున్నారని ఆమె గుర్తు చేశారు. కస్తూర్బా పాఠశాలకు ప్రహరిగోడ, సీసీ రోడ్డు నిర్మించాలని మంత్రి సీతక్కను పాఠశాల అధ్యాపకులు కోరడంతో ఆమె నిధుల నుంచి తక్షణమే మంజూరు చేస్తున్నానని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు ఏకరూప దుస్తులను, పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం అమ్రాబాద్ మండల కేంద్రంలో రూ.20లక్షల నిధులతో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరిగోడ నిర్మాణానికి మంత్రి సీతక్క చేతుల మీదుగా శంకుస్థాపన చేపట్టారు. రాయలగండి గ్రామంలో రూ.33 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణానికి మంత్రి సీతక్క శంకుస్థాపన చేపట్టారు.


ప్రజావాణిలో ఏర్పాటు చేసిన అన్నపూర్ణ క్యాంటిన్‌ను పరిశీలిస్తున్న జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి

## ప్రజావాణికి అందిన 601 దరఖాస్తులు

**హైదరాబాద్ (బేగంపేట), జులై 2, ప్రభాతవార్త :** మహాత్మా జ్యోతి బా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.జి.చిన్నారెడ్డి పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజలు చిన్నారెడ్డిని ప్రజాభవన్ అధికారులను కల్సి వినతి పత్రాలు అందజేసారు. మంగళవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 601 దరఖాస్తులు అందాయి. వీటిలో రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 142, పౌరసరఫరాల శాఖ కు సంబంధించి 87, మున్సిపల్ శాఖకు సంబంధించి 53, హోంశాఖకు సంబంధించి 47దరఖాస్తులు, పంచా యతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖకు సంబంధించి 52, ఇతర శాఖలకు సంబం ధించి 220 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజావాణి ప్రత్యేక అధికారి దివ్యాదేవరాజన్ ఇతర అధికారులు ప్రజల నుంచి వచ్చిన దరఖాసు_లను స్వీకరించడంతో పాటు వారి సమస్యలను అడిగి తెల్సుకున్నారు.

**ప్రజాభవన్ ప్రాంగణంలో అన్నపూర్ణ క్యాంటిన్ ప్రారంభం**

ప్రజాభవన్ ప్రాంగణంలో మంగళవారం అన్నపూర్ణ ఐదురూపాయల భోజనం క్యాంటిన్‌ను జీహెచ్‌ఎంసీ అధికారులు ప్రారంభించారు. ఈ కేంద్రాన్ని జోనల్ కమీషనర్ అనురాగ్ జయంతి పరిశీలించారు.

నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి చేపట్టిన

## దీక్ష విరమించిన మోతీలాల్‌నాయక్

**హైదరాబాద్ (సికిందరాబాద్), జులై 2, ప్రభాతవార్త:** నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఒయు జెఎసి నాయకుడు మోతీలాల్‌నాయక్ గాంధీ ఆసుపత్రి ప్రాంగణంలో చేపట్టిన నివరధిక నిరాహారదీక్ష మంగళవారం కొబ్బరి నీళ్లు తాగి విరమించారు. ఆరోగ్యం క్షీణించడంతో దీక్షను విరమిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. తొమ్మిది రోజులపాటు జరిగిన దీక్ష కారణంగా లంగ్స్, కిడ్నీలు పనిచేయని పరిస్థితికి చేరుకున్నాయని మోతీలాల్ నాయక్ తెలియ జేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నిరుద్యోగుల డిమాండ్ల కోసం తొమ్మిది రోజులుగా దీక్ష చేస్తున్నానని చెప్పారు. అయినా ఇంతవరకు ప్రభుత్వం స్పందించలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. కొత్త ప్రభుత్వం రాగానే తమ డిమాండ్లను పరిష్కరిస్తామని తెలిపారని, కాని ఆ దిశగా అడుగులు మాత్రం పడలేదన్నారు. 50వేల ఉద్యోగాలు ఇచ్చేవరకు ఉద్యమాన్ని తీవ్రం చేస్తామన్నారు. దీక్షకు మద్దతు తెలిపిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివల్యూషన్ సంస్థ సభ్యులకు 6న జాతీయ పురస్కారాలు

**హైదరాబాద్, జులై 2, ప్రభాతవార్త :** హైదరాబాద్ కేంద్రంగా గత ఒకటిన్నర దశాబ్దాలుగా పర్యావరణ రంగంలో పనిచేస్తున్న కౌన్సిల్ ఫర్ గ్రీన్‌రివల్యూషన్ సభ్యులను నాలుగు ప్రతిష్టాత్మక జాతీయ పురస్కారాలు వరించాయి. దేశ రాజధాని ఢిల్లీకి చెందిన ప్రతిష్టాత్మక పౌర సంస్థ క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ పర్యావరణ జాతీయ అవార్డు డా.కె.తులసీ రావు, నూకల నరోత్తమ్‌రెడ్డి జాతీయ అవార్డు దిలీప్ రెడ్డి, ప్రొ.టి.శివాజీరావు జాతీయ అవార్డు దొంతి నర్సింహ్మారెడ్డి, ఎర్త్‌కేర్ ఎన్విరాన్‌మెంట్ జాతీయ అవార్డును డా.ఎ.కిషన్ రావుకు ప్రకటించింది. సిఎంరేవంత్ రెడ్డి 6న నల్సార్ విశ్వ విద్యాలయంలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డులను అందజేయనున్నారు. కార్యక్రమం లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే మరో అతిధిగా పాల్గొంటారని కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవొల్యూషన్ సంస్థ తెలిపింది.

## దోస్త్-2024 మూడోవిడత దరఖాస్తు గడువు 4 వరకు పెంపు

వెబ్‌ఆప్షన్లకు పెంచిన గడువు

దోస్త్ కన్వీనర్, ఉన్నత విద్యామండలి చైర్మన్ లింబాద్రి

**హైదరాబాద్, జులై 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2024 మూడో విడతలో దరఖాస్తు చేసుకోవ డానికి గడువును పెంచారు. జూన్ 26 నుంచి మూడో విడతలో దరఖాస్తుకి అవకాశం కల్పించగా.. మంగళవారం(జులై 2)తో గడువు ముగియగా.. దానిని కాస్త మరో రెండురోజులు పొడిగిస్తూ ఈ నెల 4 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్, దోస్త్ కన్వీనర్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే మూడో విడతలో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తమ వెబ్‌ఆప్షన్లను ఇవ్వడానికి కూడా గడువును ఈ నెల 4 వరకు పొడిగించినట్టు తెలిపారు. విద్యార్థులు పొడిగింపు తేదీలను వినియోగించుకోవాలని సూచిం చారు. మూడోవిడతలో సుమారు 50వేలమంది వరకు వెబ్‌ఆప్షన్లు ఇచ్చినట్టు తెలిసింది. కొత్తగా సుమారు 20వేల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకు న్నట్టు సమాచారం. దోస్త్ రెండో విడతలో 41,533 మంది విద్యార్థులకు సీట్ల కేటాయింపు చేశారు. సీట్లు పొందిన విద్యార్థులు జూన్ 26 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి అవకాశం కల్పించారు.

## టిజిపిఎస్సీ ముట్టడికి ఎబివిపి యత్నం

అడ్డుకున్న పోలీసులు..

విద్యార్థి నాయకుల అరెస్ట్

**హైదరాబాద్, జులై 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అఖిల భారత విద్యార్థి పరిషత్ ఎబివిపి విమర్శించింది. ఈమేరకు మంగళవారం ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఎబివిపి ఆధ్వర్యంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిజిపిఎస్‌సి) కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. తక్షణమే ఉద్యోగ ఖాళీలభర్తీకి నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా కార్యాలయంలోకి దూసుకెళ్లే ప్రయత్నం చేయగా నిరుద్యోగులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారు అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. పోలీసులు వారిని అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈసందర్భంగా ఏబివిపి నాయకులు మాట్లాడుతూ తక్షణమే మెగా డిఎస్సీ విడుదల చేయాలని, గ్రూప్ 2పోస్టులు పెంచి నోటిఫికేషన్లు ఇవ్వాలన్నారు. అలాగే ఉపాధ్యాయ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ, జాయింట్ సెక్రటరీ పృథ్వీ, కళ్యాణి, శ్రీనాథ్, ప్రణీత్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత

మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

వ్యవసాయ ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారులతో మంత్రి సమీక్ష

**హైదరాబాద్ (అత్తాపూర్), జులై 2, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం మొట్టమొదటి ప్రాధాన్యత రైతు సంక్షేమమేనని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు. మంగళవారం రాజేంద్రనగర్‌లోని తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్‌లో నూతనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ ల్యాబ్ కాంప్లెక్స్ భవన సముదాయాన్ని స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంకతో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం వ్యవసాయ ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వ మొట్టమొదటి ప్రాధాన్యత రైతు సంక్షేమమేనని రానున్న మూడు నెలల కాలంలో 50వేల నుండి 60వేల కోట్ల రూపాయలు రైతుల రుణమాఫీ, రైతు భరోసా, పంట బీమా, రైతు బీమా, పథకాలతో ఖర్చు చేయబోతుందన్నారు. వ్యవసాయ శాఖ ఉద్యాన వనశాఖ అధికారులు బాధ్యతతో నిబ్ధతతో వారి విధులను నిర్వర్తించాలని కోరారు. రానున్న పదేళ్ల కాలంలో అన్ని వనరులు పుష్కలంగా ఉన్న తెలంగాణ రాష్ట్రమును వ్యవసాయ రంగంలో అగ్రగామిగా నిలబెట్టే గురుతర బాధ్యత మన మీద ఉందని తెలిపారు. వానకాలంలో విత్తనాల సరఫరా రాష్ట్రం అంతటా బాగున్నపటికి ఒకటి రెండు కంపెనీల విత్తనాల విషయంలో ఒకట్రెండు జిల్లాలో ఇబ్బందులు తలెత్తితే అది రాష్ట్రమంతటా ఉన్నట్లు ప్రచారం జరిగింది. అందుకనే డిఎఓలు, డిహెచ్ఎస్ఓలు రైతులకు సంబంధించిన ప్రతి విషయంలో ముందుగా ప్రణాళిక వేసుకొని దాని ప్రకారం ముందుకు పోవాలన్నారు. రైతు బీమాలో కూడా 1222 క్లేయిమ్స్ వివిధ దశలలో పెండింగ్‌లో ఉన్నాయి. ఇంత పెద్దమొత్తంలో పెండింగ్ ఉంటే చనిపోయిన రైతు కుటుంబాలకు మనం అందించే ఆసర సకాలంలో అందుతుందా లేదా అన్నది ఏపట్టికప్పుడు పరిశీలించుకోవాలన్నారు. రైతులకు అనినన రకాల ఇన్‌పుట్‌లు నాణ్యమైనవి అందుతున్నాయనా లేదా నిర్ధేశించిన ధరలకు దొరుకుతున్నాయా లేదా? చూడాలి పంటల నమోదు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించడానికి ప్రతి 5 వేల ఎకరాలకు ఒక ఎఈఓ ఉన్నాడు కాబట్టి పంటల నమోదులో ఖచ్చితత్వం ఉండాలి అన్నారు. ఇక నుండి ప్రతివారం శాస్త్రవేత్తలు, అధికారులు కలిసి ఒక బృందంగా ఏర్పాడి జిల్లాలో కనీసం వారానికి రెండు మండలాలు సందర్శించి సలహాలివ్వాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, వ్యవసాయ కార్యదరినశ రఘునందన్ ,వ్యవసాయ డైరెక్టర్ గోపి, ఉద్యానవన డైరెక్టర్ యాస్మిన్ భాష, కోఆపరేటివ్ డైరెక్టర్ ఉదయ కుమార్, వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధన సంచాలకులు రఘురామిరెడ్డి, రాజేంద్రనగర్ మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మిభాయి, మార్క్ ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



మట్టి, విత్తనాలు, ఫర్టిలైజర్ పరీక్ష ల్యాబ్‌లా నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి నాగేశ్వరరావు, ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ తదితరులు


వైద్య మంత్రి దామోదర రాజనర్సింహకు వినతిపత్రాన్ని అందజేసిన కోదండరామ్, వేదిక ప్రతినిధులు

## ఆర్‌ఎంపి, పిఎంపిలకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు ఇవ్వాలి

ప్రభుత్వానికి ఉమ్మడి వేదిక వినతి

**హైదరాబాద్ (సైఫాబాద్), జులై 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఆర్‌ఎంపి, పిఎంపిలకు శిక్షణ ఇచ్చి సర్టిఫికేట్లు జారీ చేయాలని తెలంగాణ ఆర్‌ఎంపి, పిఎంపి సంఘాల ఉమ్మడి వేదిక ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు తెలంగాణ జన సభ అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం.కోదండరామ్, జన విజ్ఞాన వేదిక ప్రతినిధి ఆధ్వర్యంలో మంగళవారం వేదిక ప్రతినిధి బృందం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు వినతి పత్రం సమర్పించింది. అనంతరం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చొప్పరి శంకర్‌ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ టి.మోహన్, డాక్టర్ వెంకట్‌రెడ్డి తదితరులు మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి సిఎంగా ఉన్నప్పుడు తొలి విడతగా 13 వేల మందికి ఆర్‌ఎంపి, పిఎంపిలకు జివొ నెంబరు 1273 ద్వారా శిక్షణ ఇచ్చి పరీక్షలు నిర్వహించారని, కాని వారికి సర్టిపికేట్స్ ఇచ్చేలోగా చనిపోవడం జరిగిందని విచారం వ్యక్తం చేశారు. ఇంకా రాష్ట్రంలో 30 వేల మంది ఆర్‌ఎంపిలు, పిఎంపిలు ఉన్నారని, వీరందరికి శిక్షణ ఇచ్చి పరీక్షలు నిర్వహించి, అందరికి సర్టిఫికెట్స్ ఇవ్వాలని వారు కోరారు. ఈ సమావేశంలో వేదిక ప్రతినిధులు డాక్టర్ బాలసుబ్రమణ్యం, డాక్టర్ హుసేన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విజువల్ హ్యాండికేప్డ్ అభ్యర్థులకు 4 నుంచి కంటిపరీక్షలు

27 వరకు సరోజినీదేవి ఆస్పత్రిలో కంటిపరీక్షల నిర్వహణ

ప్రకటించిన టిజిపిఎస్సీ

**హైదరాబాద్, జులై 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లోని 8039 గ్రూప్-4 పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన గ్రూప్-4 పరీక్షల ఫలితాల అనంతరం సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం ఎంపికైన అభ్యర్థుల జాబితాను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్‌సీ) ప్రకటించింది. ఇందుకు సంబంధించిన మెరిట్ జాబితాలను ఇప్పటికే కమిషనన తన అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. వారిలో విజువల్ హ్యాండీకేప్‌లుగా ఉన్న వారికి ఈ నెల 4 నుంచి 27 వరకు కంటి పరీక్షలను నిర్వహించనున్నట్టు కమిషన్ కార్యదర్శి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెహిదీపట్నంలోని సరోజిని కంటి ఆసుపత్రిలో అభ్యర్థులకి ఉదయం 8 గంటల నుంచి కంటి పరీక్షలను నిర్వహించనున్నట్టు ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ నెల 4 నుంచి 27 వరకు ఏ రోజు ఎంత మంది అభ్యర్థులు కంటి పరీక్షలకి హాజరు కావాలనే వివరాలను కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్టు పేర్కొన్నారు. ఆయా తేదిల వారీగా అభ్యర్థులు కంటి పరీక్షలకి హాజరు కావాలని సూచించారు. కంటి పరీక్షలకి హాజరయ్యే అభ్యర్థులు తమ గ్రూప్-4 హాల్ టికెట్స్‌తోపాటు.. ఇతర కమిషన్ సూచించిన సర్టిఫికెట్స్‌తో కంటి పరీక్షలకి హాజరు కావాలని సూచించారు. 8039 గ్రూప్-4 పోస్టుల భర్తీ కోసం 2022 డిసెంబర్ 1వ తేదిన నోటిఫికేషన్ నంబర్ 19-2022ను టీజీపీఎస్‌సీ జారీ చేసింది. జులై 2023లో పరీక్షను నిర్వహించింది.

## భాషా పండితులకు పదోన్నతులు ఇవ్వాలి

కమిషనర్ శ్రీదేవసేనకు

ఆర్‌యుపిపి-టిఎస్ కృతజ్ఞతలు

**హైదరాబాద్, జులై 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 18,942 మంది ఉపాధ్యాయులకి పదోన్నతులు లభించాయి. పదోన్నతులు పొందిన వారిలో భాషా పండితులు కూడా ఉన్నారు. భాషా పండితుల నుంచి స్కూల్‌న అసిస్టెంట్ (లాంగ్వేజెస్)గా పదోన్నతులు పొందారు. రాష్ట్రంలో సుమారు 10వేల మంది భాషా పండితుల నుంచి స్కూల్ అసిస్టెంటు (ల్యాంగేజెస్)గా పదోన్నతులు పొందారు. ఈ నేపథ్యంలో భాషా పండితుల నుంచి ఎస్ఏలుగా పదోన్నతులు కల్పించడంలో ప్రక్రియను సజావుగా నిర్వహించిన పాఠశాల విద్య కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్య అడిషనల్‌న డైరక్టర్ లింగయ్యలకి రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్-తెలంగాణ స్టేట్ నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. దశాబ్ధాలుగా పదోన్నతుల కోసం ఎదురు చూసిన తమకు పదోన్నతులు కల్పించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పాఠశాల విద్య కమిషనర్ శ్రీదేవసేన, అడిషనల్ డైరక్టర్ లింగయ్యకి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జగదీష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శానమోని నర్సింహులు కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సన్మానించారు. రాష్ట్రంలో ప్రమోషన్లు రాకుండా మిగిలిపోయిన భాషా పండితులను కూడా భర్తీకాకుండా మిగిలిపోయిన స్కూల్ అసిస్టెంట్ భాషల క్లియర్ వెకెన్సీ పోస్టుల్లో ప్రమోషన్ ఇవ్వాలని కోరినట్టు

## 'నీట్' లీకేజీపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలి

రౌండ్‌టేబుల్ సమావేశంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల


సమావేశంలో అభివాదం చేస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 2, ప్రభాతవార్త:** 'నీట్' పరీక్షను రదునద చేసి లీకేజీపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జ్‌చే న్యాయ విచారణ జరిపించి పరీక్ష రాసిన 24లక్షల మంది విద్యార్థులకు న్యాయం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో 'నీట్ పరీక్షా విధానాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గొడుడు మహేష్‌యాదవ్ ఆధ్వర్యంలో అఖిలపక్ష విద్యార్థి సంఘాల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్‌గౌడ్, యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు కనకాల శ్యామ్ కురుమ, పీడీఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆజాద్, టిజెఎస్ నేత అరుణ్, లక్ష్మీనారాయణ, బీసీ మహిళావిభాగం అధ్యక్షుడు మణిమంజరి, నర్సింహానాయక్, లక్ష్మణ్, శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు. జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ 'నీట్' పరీక్ష నిర్వహించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఎ)ని రద్దు చేయాలని, ప్రశ్నాపత్రాల లీకేజీలకు బాధ్యులైన వారినని వెంటనే అరెస్టుచేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దేశ విద్యార్థుల భవిష్యత్తుకు అంశంపై ప్రధానీ మోదీ నోరు విప్పకపోవడం దుర్మార్గమైన చర్య అని, సీబీఐ దర్యాప్తు పేరుతో ఈ అంశాన్ని మరుగునపడేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. నీట్ విద్యార్థులకు న్యాయం జరిగేంతవరకు పోరాటం చేస్తామన్నారు. ఎమ్మెల్సీ, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ మాట్లాడుతూ 'నీట్' ప్రశ్నాపత్రాల లీకేజీపై విచారణ జరిపించాలని పార్లమెంట్‌లో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ డిమాండ్ చేసినప్పటికీ స్పీకర్ అనుమతించకపోవడం బాధాకరమని అన్నారు. 'నీట్'పై జాతీయ స్థాయిలో ఉద్యమం కొనసాగిస్తామన్నారు. 4న ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తామన్నారు.

## నీట్‌కు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలి

పరీక్ష నిర్వహణ కోసం సిఎం కేంద్రానికి లేఖ రాయాలి

ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర కమిటీ డిమాండ్

**హైదరాబాద్, జులై 2, ప్రభాతవార్త:** నేషనల్ ఎలిజిబిలిటీ ఎంట్రన్స్ టెస్ట్(నీట్), నూతన జా తీయ విద్యావిధానానికి వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయా లని అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. దేశంలో పేపర్ లీకేజీ జరిగిన నీట్ పరీక్షను రద్దు చేయాలని, రాష్ట్రా స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్ష రద్దుకై రాష్ట్రాలను సంప్రదించకుండా తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం-2020ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ ప్రభుత్వాన్ని కోరారు. నీట్ నిర్వహణ రాష్ట్రాలకి అప్పగించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్రానికి లేఖ రాయాలని కోరారు. తమిళనాడు ప్రభుత్వం ఇప్పటికే నీట్, జాతీయ విద్యావిధానానికి వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మా నం చేసిందని.. తెలంగాణలోనూ ప్రభుత్వం నీట్‌కి, ఎన్ఈపీకి వ్యతిరేకంగా తీర్మానం చేసి, నీట్ పరీక్ష నిర్వహణను రాష్ట్రాలకు ఇవ్వాలని కోరుతూ కేంద్రానికి సిఎం లేఖ రాయాలని మణికంఠరెడ్డి, లక్ష్మణ్ డిమాండ్ చేశారు.


ప్రసంగిస్తున్న రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ మాజీ చైర్మన్ అయాచితం శ్రీధర్

## నిత్యసాహితీ కృషీవలుడు ఆచార్య కొలకలూరి ఇనాక్

రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ అయాచితం శ్రీధర్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 2, ప్రభాతవార్త:** పరిశోధన, ముందుమాట, సమీక్ష ఎలా చేయాలి, వస్తువును ఎలా స్వీకరించాలి, ఎవరి కోసం రాయాలి, ఎందుకోసం రాయాలి వంటి ప్రశ్నలకు ఒకే ఒక్క సమాధానం ఆచార్య కొలకలూరి ఇనాక్ అని తెలంగాణ గ్రంథాలయ పరిషత్ పూర్వ చైర్మన్ డాక్టర్ అయాచితం శ్రీధర్ అన్నారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్, ప్రఖ్యాత సాహితీవేత్త ఆచార్య కొలకలూరి ఇనాక్ రచించిన భిన్న సాహితీ ప్రక్రియలపై వారం రోజులపాటు జరిగే 'సాహితీ సమాలోచన సప్తాహం' కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాత్రి త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన రెండో రోజు ఆచార్య ఇనాక్ పరిశోధన సాహిత్యంపై ఆచార్య ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడు ఆచార్య రాచపాళెం చంద్రశేఖరరెడ్డి ప్రసంగించారు. అయాచితం శ్రీధర్ మాట్లాడుతూ తెలుగు కథానిక సాహిత్యంలో మరువగూడని రచయిత ఆచార్య కొలకలూరి ఇనాక్ అని అన్నారు.

అణచివేతకు, పీడనకు వ్యతి రేకంగా దళితులను జాగృతం చేయడం, తిరుగుబాటుకు సిద్ధం చేయడం, కర్తవ్యాన్ని బోధించడం కథా రచనల్లో లక్ష్యాలు అని అన్నారు. ఆయన తన రచనల్లో వర్గాలుగా, వర్ణాలుగా దర్శిస్తూ, వర్గరహిత, వర్ణరహిత సమాజం కోసం కథారచనలు చేశారన్నారు. రెడ్డి మాట్లాడుతూ సృజనాత్మక రచయితగా, సాహిత్య విమర్శ, సారస్వత పరిశోధకుడిగా ప్రాచుర్యం సంపాదించారన్నారు. సభలో గుంటూరు నుంచి వచ్చిన సుబ్బారావు, గానసభ పాలకమండలి సభ్యుడు బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల సిఎంల కీలక భేటీకి ఏర్పాట్లు

## విధివిధానాలు, చర్చించే అంశాలపై సిఎం రేవంత్ సమీక్ష

## విలీన గ్రామాలపై చర్చించాలని సిఎంకు మంత్రి తుమ్మల లేఖ



సిఎం రేవంత్‌రెడి మంగళవారం సాయంత్రం సచివాలయంలో డిప్యూటీ సిఎం మల్లు భట్టు విక్రమార్కతో కలిసి సమీక్ష చేశారు. ఈ సందర్భంగా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 2:** తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఎనుముల రేవంత్‌రెడ్డి, చంద్రబాబు నాయుడు మధ్య ఈ నెల 6న సమావేశం జరగనుంది. ఈ కీలక భేటీకి అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. విభజన సమస్యలు పరిష్కరించుకునేందుకు సమావేశం ఏర్పాటు చేయాలని చంద్రబాబు రాసిన లేఖకు సిఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. అయితే ఈ సమావేశంలో చర్చించాల్సిన అజెండాను ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. అతాగే ఇతర ఏర్పాట్లు చేయాలని అధికార యాంత్రాంగాన్ని ఆదేశించినట్లు సమాచారం. చంద్రబాబుతో భేటీ సందర్భంగా చర్చించాల్సిన అంశాలు, విధివిధానాలపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి పదేళ్లు కావడంతో హైదరాబాద్‌లోని ఆస్తులు, ఇతర పెండింగ్ అంశాలపై లోక్‌సభ ఎన్నికల ముందే చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించిన అంశాలను గతంలోనే కేబినెట్ సమావేశం ఎజెండాలో పొందుపరిచింది. అయితే లోక్‌సభ ఎన్నికల పోలింగ్ వరకు ఆ అంశాలపై చర్చించవద్దని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేయడంతో ఈ విషయాన్ని పక్కన పెట్టింది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం మారి చంద్రబాబు ముఖ్యమంత్రి కావడంతో విభజన సమస్యల పరిష్కారానికి చొరవ చూపి లేఖ రాశారు. ఈ నేపథ్యంలో ఈనెల 6న చర్చించాల్సిన అంశాలపై ఎజెండాను అధికార యంత్రాంగం సిద్ధం చేస్తోంది. పునర్విభజన చట్టంలోని 9వ షెడ్యూల్‌లో ఉన్న ఆర్టీసి, రాష్ట్ర ఆర్థిక సంఘం తదితర 23 కార్పొరేషన్ల ఆస్తులపై రెండు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. 10వ షెడ్యూల్‌లోని తెలుగు అకాడమీ, అంబేడ్కర్, తెలుగు యూనివర్సిటీ వంటి 30 సంస్థల ఆస్తులు, సేవవలపై కూడా రెండు రాష్ట్రాలపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. రాజ్‌భవన్, హైకోర్టు, లోకాయుక్త, కార్మిక సంక్షేమ నిధి, వాణిజ్య పన్నులు, విద్యుత్ సంస్థల బకాయిల పైనా వివాదాలు ఉన్నాయి. వీట న్నిం టిపై రెండు రాష్ట్రాల అధికారులతో కేంద్ర హోంశాఖ పలు సమావేశాలు నిర్వ హించి నప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు. ముఖ్య మైన చిక్కులను ముఖాముఖి చర్చలతో పరిష్కరించు కోవాల్సిన అవసరం ఉందని ఏపీ సిఎం చంద్రబాబు చొరవ చూపడంతో రెండు రాష్ట్రాలు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న విభజన సమస్యలు కొలిక్కి రావచ్చని ఇరు రాష్ట్రాలు ఆశిస్తున్నాయి. ఇరు రాష్ట్రాల సిఎంలుఉమ్మడి సమావేశం సందర్భంగా భద్రాచలం విలీన గ్రామ పంచాయతీలను తిరిగి భద్రాచలంలో కలిపేలా చర్చించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. తెలంగాణ ఆవిర్భావం నుంచి ఈ ప్రాంత వాసుల్లో చర్చనీయాంశంగా ఉన్న ఖమ్మం జిల్లా భద్రాచలం విలీన గ్రామ పంచాయతీలపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు. భద్రాచలం నుంచి చర్ల వెళ్లేవారు ప్రధాన రహదారిపై ప్రయాణంలో విలీన గ్రామాల వల్ల ఏపీ మీదుగా రాకపోకల్లో సాంకేతిక పాలనాపరమైన సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు.

**ఆర్థికంగా రైతుకు తోడు : మంత్రి తుమ్మల**

**హైదరాబాద్, జులై 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని రైతులకు తమ ప్రభుత్వం ఆర్థికంగా తోడు ఉంటుందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగ్వేరావు తెలిపారు. రైతును మళ్లీ తలెత్తుకుని జీవించేలా చేయాలనే అశయంతో ఉన్నట్లు స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో మంగళవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రైతు సంక్షేమమే తమ తొలి ప్రాధాన్యతన్నారు. ప్రభుత్వానికి భారమైనా రుణ మాఫీ, రైతు భరోసా, పంటల బీమా, రైతు బీమా పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రమంతటా విత్తన సరఫరా బాగుందన్నారు.

# రైతు భరోసా విధివిధానాలపై కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 2:** రైతు భరోసా స్కీమ్‌పై తెలంగాణ సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. రైతు భరోసా పథకం విధివిధానాలు రూపొందించేందుకు ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క సబ్ కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరించనుండగా మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావులను సభ్యులుగా నియమించింది.

ఈ కమిటీ రైతుభరోసా స్కీమ్‌కు సంబంధించిన గైడ్‌లైన్స్ ను తయారు చేసి నివేదికను ప్రభుత్వానికి అందించనుంది. కాగా, రైతులకు పంట పెట్టుబడి సాయం అందించడానికి అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు స్కీమ్ తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఇటీవల రాష్ట్రంలో పవర్‌లోకి కాంగ్రెస్ ఈ స్కీమ్ పేరును రైతు భరోసాగా మార్చింది.

రైతుబంధు పథకం కింద బిఆర్ఎస్... ఏడాదికి ఒక ఎకరానికి రూ.10వేల ఆర్థిక సహాయం అందించగా... కాంగ్రెస్ ఎకరానికి రూ.15వేలు ఇస్తామని హామీ ఇచ్చింది. కాగా, రైతుబందు పథకం వల్ల రైతుల కంటే ఎక్కువ భూస్వాములు, వెంచర్లు చేస్తున్నవారే లాభపడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. రోడ్లు, వెంచర్లు, గుట్టల్లో ఉన్న భూములకు కూడా గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు ఇచ్చిందని ఆరోపణలు ఉన్నాయి.

ఈ నేపథ్యంలో ఈ స్కీమ్‌లో మార్పులు చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈక్రమంలో 10 ఎకరాల లోపు భూమి ఉన్న రైతులకే రైతు భరోసా అమలు చేయాలా?లేక రైతు లకు కేంద్ర ప్రభుత్వం అందించే పిఎం కిసాన్ యోజన స్కీమ్ గైడ్‌లైన్స్‌నే రైతు భరోసా స్కీమ్‌కు వర్తింప చేయా లా? అని ప్రభుత్వం తర్జనభర్జన చేస్తున్నట్లు సమాచారం.

ఈ నేపథ్యంలోనే రైతు భరోసా స్కీమ్ గైడ్‌లైన్స్ రూపొందించడానికి తాజాగా ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసింది.

## నిర్మాణ్ పోర్టల్‌ను ప్రారంభించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 2:** పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా ఢిల్లీలో ఉన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మంగళవారం పార్లమెంట్ సమావేశాల అనంతరం నిర్మాణ్ పోర్టల్‌ను ప్రారంభించారు. ఈ పోర్టల్ బొగ్గుగనులున్న ప్రాంతాల్లో సివిల్స్‌కు సన్నద్ధయ్యే అభ్యర్థులకు ఆసరాగా నిలవనుంది. ఈ నిర్మాణ్ పోర్టల్ ద్వారా సివిల్స్ మెయిన్స్‌కు అర్హత సాధించిన అభ్యర్థులకు రూ.లక్ష ప్రోత్సాహకం అందించనున్నారు.

అర్హత గల అభ్యర్థులకు మాత్రమే ప్రోత్సాహకం అందేలా పారదర్శకత కోసం ఈ నిర్మాణ్ పోర్టల్ తీసుకొచ్చామని... ప్రధాన మంత్రి కర్మయోగి ప్రేరణతోనే ఈ నిర్మాణ్ పోర్టల్‌కు శ్రీకారం చుట్టామని... యుపిఎస్‌సి పరీక్షలో ప్రిలి మ్స్ క్వాలిఫై అయన విద్యార్థులకు ఒక లక్ష రూపాయల ప్రోత్సాహాన్ని అందించనున్నారు. బొగ్గు గనులున్న 39 జిల్లాల్లో యుపిఎస్‌సి పరీక్షలకు ఆర్థికంగా వెనుకబడిన వర్గం కుటుంబాల ప్రతిభావంతమైన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చెప్పుకొచ్చారు.

## ఎపి అధీనంలోని ప్రభుత్వ భవనాల స్వాధీనానికి నివేదిక సిద్ధం చేయండి

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులకు ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 2:** ఆంధ్రప్రదేశ్ ఆధీనంలో ఉన్న హైదరాబాద్‌లోని ప్రభుత్వ భవనాలను స్వాధీనం చేసుకునేందుకు అవసరమైన ప్రక్రియపై నివేదిక సిద్ధం చేయాలని అధికారులను రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశించారు. ఈ నెల 6న విభజన అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఏపీ సిఎం చంద్రబాబునాయుడు భేటీలో చర్చించాల్సిన అంశాలపై మంత్రి సమీక్ష నిర్వహించారు.

ఆర్ అండ్ బి పరిధిలోని లేక్‌వ్యూ, గ్రీన్ ల్యాండ్స్, మంజీర అతిథి గృహాలు, మినిస్టర్ క్వార్టర్స్, ఆదర్శనగర్, బషీర్ బాగ్, కుందన్ బాగ్‌తో పాటు వివిధ ప్రాంతాల్లోని ఎమ్మెల్యేల నివాస సముదాయాలను పూర్తి స్థాయిలో రాష్ట్రం పరిధిలోకి తెచ్చేందుకు అవసరమైన ప్రక్రియ, పణాళిక సిద్ధం చేయాలని మంత్రి కోమటిరెడ్డి ఆదేశించారు.

సమావేశంలో ఆర్ అండ్ బి ప్రత్యేక కార్యదర్శి హరిచందన, సంయుక్త కార్యదర్శి హరీశ్, ఈఎన్సీ గణపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంస్కారబంధ బాంధవ్యాలే చిరకాలం నిలుస్తాయి

## రాయసం పురస్కారాల ప్రదానోత్సవంలో డా. కె.వి.రమణాచారి



రాయసం పురస్కార గ్రహీతతో రమణాచారి, ఓలేటి, రఘురామ్ తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), జులై 2, ప్రభాతవార్త :** తరాలుమారి అంతరాలు ఎంతగా పెరిగిపోయి విచ్చిన్న విద్రోహస్థితిలోకి వెళ్లిపోతున్నా మనమధ్యవుండే సంస్కార బంధ బాంధవ్యాలే చిరకాల నిర్విఘ్నంగా నిలుస్తాయని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి అన్నారు. గతతరం ఈతరానికి వచ్చిన తేడా త్యాగగుణం ఎక్కువగా ఉండే రోజుల్లోంచి భోగాన్ని అనుభవించాలన్న ఆసక్తి, విశ్వాసముండాలన్న స్థితినుండి మోసంచేస్తూ బాగుండాలన్న స్థితిలో, కృతజ్ఞతాభావముండాలి నుండి కృతఘ్నత ఉండే తొందరగా పైకెదగవచ్చనే స్థితికి, అలాంటి కృతఘ్న తాపరులు ఒకదగ్గర నుండి మరోదగ్గరికి ఖండువాలు మార్చుకొంటూ ఎంత కృతజ్ఞతను చూపిస్తున్నారో దేశ పరిస్థితులు ప్రస్ఫుటం చేస్తున్నాయని, నమ్మకస్తుటుండాలన కొంటే వాడే అమ్మకస్తుడులా ఉండే పరిస్థితి తీసుకొస్తున్నాడని, ద్రవ్యముంటేచాలు తక్కిందేమీ అక్కరలేదన్న నేటి సమాజ దుస్థితి నుండి బయటకు రావాలని హితవుపలుకుతూ పురస్కార స్వీకర్తలను, నిర్వాహకులను అభినందించారు. కిన్నెర ఆర్ట్ థియేటర్స్, రాయసం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి రాయసం పురస్కారాల ప్రదానోత్సవం ఓలేటి పార్వతీశం సభాధ్యక్షతన జరిగింది. కిన్నెర కార్యదర్శి మద్దాళి రఘురామ్ స్వాగతం పలికిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. కె.వి.రమణాచారి విశిష్ట అతిథులు రాయసం వెంకటరామయ్య, పి.రఘు, ఆర్. వెంకట రామకృష్ణశాస్త్రి, ఇంద్రగంటి జానకిబాల, నారుమంచి వెంకట అనంతకృష్ణ, డా. ఆకునూరి విద్యాదేవి తదితరులతో కలిసి ప్రముఖ సాహితీవేత్త, ప్రఖ్యాత పండితులు రేమిల్ల వెంకటరామకృష్ణశాస్త్రిని ఘనంగా సత్కరించి రాయసం సుబ్బారాయుడు పురస్కారం; ప్రముఖ రచయిత్రి ఇంద్రగంటి జానకిబాలను ఘనంగా సత్కరించి రాయసం మహాలక్ష్మి పురస్కారం బహూకరించి ఎంతగానో అభినందించారు. సభకుముందు డా. ఎంఆర్‌కె.ప్రభాకర్ లలిత సంగీత విభావరి ఆహుతులకు వీనులవిందు చేసింది.

# వానకాలం సీజన్‌లో విత్తులకు డిమాండ్

## మార్కెట్‌లో జోరుగా నకిలీలు

## 10 నుండి 25 శాతం మొలకలు

## నష్టపోతున్న అన్నదాతలు

**హైదరాబాద్, జులై 2, ప్రభాతవార్త:** ప్రస్తుత వానాకాలం సీజనులో తెలంగాణలో అడపాదడపా వర్షాలు కురుస్తుండటంతో రైతాంగం సాగు పనుల్లో నిమగ్నమయ్యారు. దీంతో వివిధ పంటలకు సంబంధించి విత్తనాలకు డిమాండ్ పెరిగింది. దీంతో నకిలీ విత్తనాలు జోరుగా విక్రయాలు జరుగుతున్నాయి. యధేచ్ఛగా పత్తి, మిరప, వరి తదితర నకిలీ, నాసిరకం, నిషేధిత విత్తనాలను రైతాంగానికి అంటగడుతూ కొందరు అక్రమార్జనకు పాల్పడుతున్నారు. కర్నాటకలోని రాయచూర్, బీదర్, మహారాష్ట్రలోని నాందేడ్, ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు, గుంటూరు తదితర ప్రాంతాల నుండి తెలంగాణకు తీసుకొచ్చి రైతులకు అంటగడుతున్నారు. కొందరు వ్యాపారులు, విత్తన కంపెనీల యజమానులు, పెద్దపెద్ద కంపెనీల ఉద్యోగులు లోపాయికారీగా వీటి అమ్మకాలకు సహకరిస్తున్నట్లు తెలియవచ్చింది. సీజను ప్రారంభంలోనే నకిలీ విత్తనాలు రంగ ప్రవేశం చేయడంతో వాటి. కొనుగోలు చేసిన రైతులు భారీగా నష్టపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. రాష్ట్రంలోని వరంగల్, సిద్దిపేట్, ఖమ్మం, సూర్యాపేట్, మంచిర్యాల, పెద్దపల్లి, ములుగు, ఆదిలాబాద్, కరీంనగర్, పెద్దపల్లి తదితర జిల్లాల్లో ఏజెంట్లను నియమించుకుని నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నట్లు సమాచారం. కొందరు అక్రమార్కులు ముందుగానే నకిలీ విత్తనాలను మార్చి, ఏప్రిల్ నెలలలోనే గ్రామాల్లోకి చేర్చి వాటిని రైతులకు అంటగట్టి నట్లు పలువురు చెబుతున్నారు. ఎవరికీ అనుమానం రాకుండా గుర్తింపు ఉన్న కంపెనీ పత్తి విత్తనాల ప్యాకెట్లలో కలిపి విక్రయిస్తున్నారు. కొన్ని చోట్ల లూజుగా దొరికే పత్తి విత్తనాలను కిలో 2 వేల రూపాయల నుండి 2,400 రూపాయల వరకూ పలువురు రైతులు కొనుగోలు చేశారు. కొన్ని చోట్ల విత్తనం 90 శాతం మొలకలు రాగా, మరికొన్ని చోట్ల 10 నుండి 25 శాతం మాత్రమే మొలకలు వచ్చినట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విత్తనం నాటిన వారం రోజుల్లో మొలకలు రావాల్సి ఉండగా రోజుల తరబడి అయినా ఫలితం మాత్రం కనిపించ లేదు. దుక్కి దున్ని విత్తనాలు నాటగా 10 నుండి 20 శాతం మాత్రమే మొలకలు రావడంతో 80 వేల రూపాయలకు పైగా నష్టపోయారు. ఇదే విధంగా ములుగు జిల్లాలో యూఎస్-341 రకం మిరప విత్తనాలు అమ్మినట్లు తెలిసింది.

# డ్రగ్స్ నిర్మూలనకు సినీపరిశ్రమ సహకరించాలి

## టిఎస్.నాబ్, సైబర్ సెక్యూరిటీ విభాగాలకు కొత్తగా వాహనాలు అందించిన సిఎం రేవంత్



టిఎస్.నాబ్, సైబర్ సెక్యూరిటీ విభాగాలకు కొత్తగా వాహనాలను ప్రారంభించిన సందర్భంగా కమాండ్ కంట్రోల్‌లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న సిఎం రేవంత్ రెడ్డి. చిత్రంలో డిజిపి రవిగుప్తా సహా ఇతర అధికారులు

**హైదరాబాద్, జులై 2, ప్రభాతవార్త:** తెలంగాణలో మాదకద్రవ్యాల నిర్మూలన, సైబర్ నేరాల నివారణకు ప్రభుత్వం చేబడుతున్న చర్యలకు సినీ పరిశ్రమ సహకరించా లని సిఎం రేవంత్ రెడ్డి కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సినిమా థియేటర్లలో సినిమా ప్రదర్శనకు ముందు లేదా మధ్యలో డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలు, సైబర్ నేరాల నివారణకు ఎలా వ్యవహరించాలనే దానికి సంబంధించి కచ్చితంగా న్యూస్ రీల్స్‌ను ప్రదర్శించాలని ఆయన అన్నారు. సినిమా థియేటర్ల నిర్వాహకులు ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే థియేటర్ల నిర్వహణకు సంబంధించిన లైసెన్స్‌లను మంజూరు చేసేది లేదని ఆయన పేర్కొన్నారు. నగరంలోని బంజారాహిల్స్‌లో గల కమాండ్ కంట్రోల్‌లో తెలంగాణ స్టేట్ యాంటి నార్కోటిక్ బ్యూరో (టిఎస్.నాబ్), తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో విభాగాలకు మంజూరైన ఫోర్ వీలర్లు, ద్విచక్ర వాహనాలను సిఎం రేవంత్ రెడ్డి మంగళవారం మధ్యాహ్నం లాంఛనంగా ప్రారంభించారు. ఇందులో టిఎస్ నాబ్‌కు 27 ఫోర్ వీలర్లు, 40 ద్విచక్ర వాహనాలు, సైబర్ సెక్యూరిటీ బ్యూరో విభాగానికి 14 ఫోర్ వీలర్లు, 30 ద్విచక్ర వాహనాలు వున్నాయి. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణను డ్రగ్స్ రహిత సమాజంగా మార్చేందుకు ప్రభుత్వం కంకణం కట్టుకుందని అన్నారు. ఈ విషయంలో టి.ఎస్ నాబ్‌తో పాటు పోలీసు విభాగాలు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.

మాదకద్రవ్యాలను స్మగ్లింగ్ చేస్తున్న వారు ఎంతటి వారైనా ఉపేక్షించకూడదని ఈ సందర్భంగా పోలీసులను సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. గత ప్రభుతం నిర్ల క్ష్యం వల్లే రాష్ట్రంలో మాదకద్రవ్యాల స్మగ్లింగ్ ఎక్కువైందని ఆయన తెలిపారు. డ్రగ్స్‌కు బానిసలుగా మారుతున్న యువత వల్ల అనేక కుటుంబాలు నాశనమవుతున్నాయ ని ఆ యన చెప్పారు. డ్రగ్స్‌కు యువత దూరంగా వుండేలా పోలీసులు చేబడుతున్న చర్యలకు అన్ని వర్గాల వారు సహకరించాలని సిఎం కోరారు. ముఖ్యంగా సినీ ర ంగం ఈ విషయంలో ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన కోరారు.

మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి ఒక వీడియో విడుదల చేశారని, యువత డ్రగ్స్‌కు దూరంగా వుండాలని, దీనివల్ల కలిగే దుష్పరిణామాలను అందులో వివరించారని, ఈ వీడియో తనను ఎంతగానో ఆకట్టుకుందని సిఎం తె లిపారు. అయితే చిరంజీవి తరహాలో సినీ పరిశ్రమకు చెందిన వారు స్పందించి వుంటే బాగుండేదని ఆయన అన్నారు. సినిమాలకు టికెట్ల ధరలను పెంచాలని ప్రభు త్వాన్ని కోరే వారు ఇదే సమయంలో డ్రగ్స్ నిర్మూలన, సైబర్ నేరాల నివారణకు తమ వంతుగా థియేటర్లలో విధిగా న్యూస్ రీళ్లను ప్రదర్శించేలా చూడాలని సిఎం కోరారు. ఇందుకోసం సినీ హీరోలచేత ప్రత్యేకంగా వీడియోలు రూపొందించి వాటిని న్యూస్ రీళ్లుగా సినిమా థియేటర్లలో విధిగా న్యూస్ రీళ్ల ప్రదర్శించి ప్రజల్లో అవ గాహన పెంపొందించాలని, దీనివల్ల ప్రజల్లో చైతన్యం వస్తుందని, యువత డ్రగ్స్‌కు దూరంగా వుండే వీలుందని, సైబర్ నేరాల పట్ల జాగ్రత్త పడతారని రేవంత్ రెడ్డి తెలిపారు. సినిమా వాళ్లకు వ్యాపారంతో పాటు సామాజిక బాధ్యత కూడా వుండాలని ఆయన అన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వుందని, ఈ అంశంలో పోలీసులకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చిందని ఆయన అన్నారు. సైబర్ నేరాలు నేడు యావత్ ప్రపంచాన్ని వణికిస్తోందని సిఎం అన్నారు. ఈ నేరాలను అరికట్టేందుకు ఏర్పాటైన సైబర్ సెక్యూరిటీ బ్యూరో భేషుగ్గా పనిచేస్తోందని ఆయన కితాబునిచ్చారు. రాష్ట్రంలో డ్రగ్స్ కట్టడి, సైబర్ నేరాల నివారణలో ఉత్తమ ఫలితాలు కనబరచిన పోలీసులకు పదోన్నతులు కల్పిస్తామని, ఇందుకోసం అసెంబ్లీలో ప్రత్యేకంగా తీర్మానం చేసి, దీనికి సంబంధించిన విధి విధానాలను త్వరలో ఖరారు చేస్తామని రేవంత్ రెడ్డి చెప్పారు. ఈ సమావేశంలో డిజిపి రవి గుప్తాతో పాటు హోం శాఖ ముఖ్య కార్యదర్శి జితేందర్, నిఘా విభాగం అధిపతి శివధర్ రెడ్డి, సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, సైబరాబాద్, రాచ కొండ పోలీసు కమిషనర్లు అవినాష్ మొహంతి, డాక్టర్ తరుణ్ జోషి సహా పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో అత్యవసర మందులు అందుబాటులో ఉండాలి

### మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్, జులై 2, ప్రభాతవార్త :** తెలంగాణలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యవసర మందులు అందుబాటులో ఉండేలా నిరంతర పర్యవేక్షణ ఉండాలని రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ అన్నారు. మంగళవారం రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులకు, పాము కాటు నివారణ కోసం అవసరమైన మందులు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టామన్నారు. వైద్య సదుపాయాల కల్పనలో భాగంగా భౌగోళికంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, పిహెచ్‌సి, సిహెచ్‌సిలు, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు ఎంత దూరంలో ఉన్నాయో రూట్‌మ్యాప్‌ను సిద్ధం చేయాలని టీజీఎంఎస్ఐడిసి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షా సమావేశంలో టీజీఎంఎస్ ఐడిసి ఎండి హేమంత్ వాసుదేవరావు, రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్టు సీఈవో విశాలాచ్చి, ఈడీ కౌటిల్య, చీఫ్ ఇంజనీర్ దేవేందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యానికి రైతు బలి

### సెల్ఫీ విడియోతో పురుగుమందు తాగి ఆత్మహత్య.. పదిమందిపై కేసు నమోదు



పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్న రైతు ప్రభాకర్

**ఖమ్మం బ్యూరో, జులై 2, ప్రభాతవార్త:** డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఇలా కా... మరో వైపు వ్యవ6సాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు నియోజకవర్గం, ఇంకో వైపు రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నియోజక వర్గానికి సమీపంలో ఓ రైతు బలవన్మరణం పొందడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సైతం స్పందించడంతో సమస్య తీవ్రత ఏ స్థాయిలో ఉందో అధికారుల నిర్లక్ష్యం అదిపత్య వర్గాల పెత్తనం, అణిచివేతకు బోజెడ్ల ప్రభాకర్ అనే రైతు బలవన్మారణానికి పాల్పడ్డారు. జిల్లా కేంద్రమైన ఖమ్మంకు సమీపంలోని చింతకాని మండలం పొద్దుటూరు గ్రామంలో రైతు తనకు జరిగిన అన్యాయాన్ని సమీపంలోని ఓ మామిడితోట దగ్గరకు చేరుకొని పురుగుమందు డబ్బా చేతిలో పెట్టుకొని సెల్ఫీ వీడియో తీసుకొని తన గోడు పట్టించుకున్న నాధుడు లేదని భూమినే నమ్ముకొని జీవిస్తున్న తనకు మరణమే మార్గమని గ్రామంలోని మిత్రులకు ఆ సమాచారాన్ని పంపి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బోజెడ్ల ప్రభాకర్ అనే రైతుకు పొద్దుటూరు గ్రామంలో 276, 277 సర్వేనెంబర్లలో 7ఎకరాల పదికుంటల భూమి ఉంది. అందులో 4ఎకరాలు పట్టాభూమి కాగా మిగిలిన 3ఎకరాల 10కుంటలు చెరువుశకం పట్టా ఉంది. చెరువుశకం భూమిలో రైతు కొంత మట్టి పోసుకొని చదును చేసుకున్నారు. అదే గ్రామానికి చెందిన మృత్య సహకార సంఘం సభ్యులు రైతుకు చెందిన 3ఎకరాల భూమిలో వ్యవసాయానికి పనికి రాకుండా గుంతలు తవ్వారు. వేలాది రూపా య లు వెచ్చించి మట్టి పోసు కుంటే సభ్యులు వచ్చి దౌర్జ న్యంగా పంటకు పనికి రాకుం డా పోలాన్ని పాడుచేయడాన్ని రైతు జీర్ణించుకోలేక పోయాడు. ఈ భూమిలో పంట పండకపోతే గత కొంత కాలంగా వ్యవసాయంపై చేసిన అప్పులు తీరకపోగా కుటుంబ పోషణ భారమవుతుందనే బాధతో ఆత్మహత్యకు పాల్పడ్డారు.

**పది మందిపై కేసు నమోదు**

ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన బోజడ్ల ప్రభాకర్‌రావు మృతికి కారకులైన పదిమందిపై కేసు నమోదు చేయటం జరిగిందని ఖానాపురం హావేలి పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ భానుప్రకాష్ తెలిపారు. ప్రభాకర్‌రావు భార్య అనురాధ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కూరపాటి కిషోర్, పెంట్యాల రామారావు, గుర్రం నాగమల్లేశ్వరరావు, మొగిలి ముత్తయ్య, షేక్ సిద్దయ్య, వేల్పుల నరసింహారావు, షేక్ సైదులు, మొగిలి మాధవరావులపై కేసు నమోదు చేశామన్నారు.

## డిజిటల్ విధ్వంసానికి గురైన ప్రభుత్వ వెబ్‌సైట్‌లు, సోషల్ మీడియా హ్యాండిల్స్

### తక్షణం జోక్యం చేసుకుని పరిష్కరంచండి

### సిఎస్ శాంతకుమారికి మాజీమంత్రి కెటిఆర్ అభ్యర్థన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 2:** ప్రభుత్వ వెబ్‌సైట్‌లు, సోషల్ మీడియా హ్యాండిల్స్ డిజిటల్ విధ్వంసానికి గురయ్యా యని, ఈవిషయంలో సిఎస్ శాంతికుమారి తక్షణమే జోక్యం చేసుకొని పరిష్కరించాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కోరారు. డిజిటల్ కంటెంట్ అదృశ్యంపై ట్విట్టర్ వేదికగా స్పందించిన ఆయన తొలగించబడిన డేటాకు సంబంధించిన ఫోటోలను పోస్ట్ చేశారు. డిసెంబర్ 2023లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత తెలంగాణ ప్రభుత్వ వెబ్‌సైట్‌లు, సోషల్ మీడియా హ్యాండిల్స్‌లోని ముఖ్యమైన కంటెంట్ అదృశ్యం కావడం ప్రారంభమైందని, అలాగే కొన్ని ముఖ్యమైన వెబ్‌సైట్‌లు కూడా తీసివేయబడ్డాయని తెలియజేశారు. తెలంగాణ చరిత్రకు ప్రాముఖ్యత ఉన్నప్పటికీ, మాజీ సిఎం కెసిఆర్ హయాం నాటి వేల ఫోటోలు, వీడియోలు, టెక్స్‌ట్‌లు, వెబ్‌సైట్‌లు, సోషల్ మీడియా నుంచి తొలగించబడ్డాయని పేర్కొన్నారు. డిజిటల్ కంటెంట్ పబ్లిక్ డబ్బుద్వారా సమకూర్చబడిందని, కొత్త ప్రభుత్వం అధికారిక వెబ్‌సైట్‌లలో దీన్ని హోస్ట్ చేయకూడదని అనుకుంటే, కంటెంట్ తప్పనిసరితగా ఆర్కైవ్ చేయబడాలి, కానీ తొలగించబడకూడదని స్పష్టం చేశారు.

## జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్ గడువు పొడిగింపు?

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 2:** విద్యుత్ కొనుగోలు, ప్లాంట్ల నిర్మాణం అంశాలపై విచారణ కోసం ఏర్పాటు చేసిన జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్ గడువు తెలంగాణ ప్రభుత్వం పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ కమిషన్ గడువును జులై 31 వరకు పొడిగించినట్లుగా తెలుస్తోంది. యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్లాంట్లు, చత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోలు వరకు వివిధ అంశాలపై విచారణ కోసం రేవంత్ ప్రభుత్వం నర్సింహారెడ్డి కమిషన్‌ను నియామకం చేసింది. ఏప్రిల్ 7న కమిషన్ విచారణను ప్రారంభించింది. జూన్ 30 నాటికి నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం గడువు ఇచ్చింది. కానీ విచారణ పూర్తి కాలేదు. ఇంకా సమయం పట్టే అవకాశం ఉండటంతో ప్రభుత్వం గడువును మరో నెల రోజులు పొడిగించినట్లుగా తెలుస్తోంది.

## రోజుకు 2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి

### రానున్న ఐదేళ్లలో 100 మిలియన్ టన్నుల లక్ష్యం

### సింగరేణి సిఎండి బలరామ్

**హైదరాబాద్, జులై 2, ప్రభాతవార్త:** ప్రస్తుత 2024–25 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించే దిశగా కృషి చేయాలని సింగరేణి సిఎండి ఎన్ బలరామ్ సూచించారు. ఇందుకు గాను రోజుకు 2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయడంతో పాటు, రవాణ చేసేలా చూడాలన్నారు. హైదరాబాద్‌లోని సింగరేణి ప్రధాన కార్యలయంలో మగళవారం డైరక్టర్లు, జిఎంలతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భగా మాట్లాడుతూ వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండి ఉత్పత్తికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఒక వేళ అనివార్య పరిస్థితుల్లో ఉత్పత్తి నిలిచనట్లయితే మరుసటి షిఫ్ట్‌లో దాన్ని భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. లక్ష్యాలను చేరుకునేందుకు అన్ని ఏరియాలకు అవసరమైన యంత్రాలు, ఓవర్ బర్డెన్ తొలగించేందుకు ఏజెన్సీల నియామకం వంటివి పూర్తి చేశామని వివరించారు. కాగా రానున్న ఐదేళ్లలో 100 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని చేరుకునేలా ప్రణాళికా బద్ధంగా ముందుకెళ్లాలని తెలిపారు.

# 'విరాజి' టైటిల్ రిలీజ్

ఇటీవల 'నింద' మూవీలో మంచి సక్సెస్ అందుకున్న హీరో వరుణ్ సందేశ్ తన కొత్త సినిమా 'విరాజి'తో ప్రేక్షకులముందుకు రాబోతున్నారు. ఈ చిత్రాన్ని మహా మూవీస్‌తో కలిసి ఎమ్3 మీడియా బ్యానర్‌పై మహేంద్ర నాత్ కూండ్ల నిర్మిస్తున్నారు. విరాజి చిత్రంతో ఆద్యంత్ హర్ష దర్శకుడిగా పరిచయమవుతున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా



ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు 2న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. ఈ రోజు విరాజి సినిమా టైటిల్ అనౌన్స్‌మెంట్ కార్యక్రమం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మాత మహేంద్రనాథ్ కూండ్ల మాట్లాడుతూ, విరాజి చాలా మంచి ట్రైలర్. వరుణ్ సందేశ్ ఇప్పటిదాకా ఎన్నో మంచి మూవీస్ చేశారు. హీరోగా పేరు తెచ్చుకున్నారు. ఆయనను కొత్త అవతారంలో చూపించే చిత్రమిది. మేము కొత్తవాళ్లుగా ఇండస్ట్రీలో నిలదొక్కుకోవాలంటే మీ అందరి సపోర్ట్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు. నటి ప్రమోదిని మాట్లాడుతూ, విరాజి ఎంత మంచి పేరో సినిమా కూడా అంతే బాగుంటుంది. ఈ చిత్రంలో నేనొక ఇంపార్టెంట్ రోల్ చేశాను. సినిమా కంప్లీట్ అయ్యింది అన్నారు. వరుణ్ సందేశ్ మాట్లాడుతూ, విరాజి కథ చెప్పేందుకు హర్ష నా దగ్గరకు వచ్చాడు. ఫస్ట్‌ఆఫ్ వింటున్నప్పుడు పదినిమిషాల తర్వాత కథ ఇలా ఉంటుందని గెస్ చేశాను. సెకండ్ ఆఫ్ వచ్చేసరికి గూస్ బంప్స్ వచ్చాయి. కథ బాగుందని హర్షకు చెప్పాను ఈ సినిమా చేయాలని ఫిక్స్ అయ్యా. నటుడు కారుమంచి మాట్లాడుతూ, మా మూవీకి డైరెక్టర్ హర్ష విరాజి అనే తెలుగు టైటిల్ పేరు పెట్టారు. ఈ సినిమాలో నేను నటించాలని పట్టుబట్టి మరీ తీసుకొచ్చాడు హర్ష. వరుణ్ సందేశ్‌తో సినిమా చేయడం హ్యాపీగా ఉంది. ఈ నెల 10వ తేదీన విరాజి ఫస్ట్‌లుక్ రిలీజ్ చేస్తాం. మీరు చూడగానే సర్‌ప్రైజ్ అవుతారు అన్నారు. నటి ఫణి మాట్లాడుతూ, నేను యాంకర్ టేల్స్ అనే మూవీ చేశాను. విరాజి నాకు రెండో సినిమా. ఈ చిత్రంలో నటించే అవకాశం ఇచ్చిన దర్శకుడు హర్ష, నిర్మాత మహేంద్రకి థ్యాంక్స్ చెబుతున్నా. మ్యూజిక్ డైరెక్టర్ ఎబినెజర్‌పాల్ (ఎబీ) మాట్లాడుతూ, విరాజి సినిమా కోసం ప్రొడ్యూసర్ మహేంద్ర, డైరెక్టర్ హర్ష నన్ను అప్రోచ్ అయ్యారు. ఈ మూవీకి మ్యూజిక్ చేసేందుకు చాలా ఫ్రీడమ్ ఇచ్చారు బీజీఎం కోసం 45డేస్ వర్క్ చేశాం. సినిమా మిమ్మల్ని తప్పకుండా ఆకట్టుకుంటుంది అన్నారు. దర్శకుడు ఆద్యంత్ హర్ష మాట్లాడుతూ, విరాజి దర్శకుడిగా నా మొదటి సినిమా. ఇది మా సినిమా ఫస్ట్ ప్రమోషనల్ ఈవెంట్ విరాజి సినిమా కోసం నేను ఇద్దరు వ్యక్తులకు థ్యాంక్స్ చెప్పాలి. ఒక మూవీ ప్రాజెక్ట్ హెడ్ సుకుమార్‌కిన్నెర. ఆయన కథ విని ప్రొడ్యూసర్ మహేంద్ర దగ్గరకు తీసుకెళ్లారు. వరుణ్ సందేశ్ చొరవగా విరాజి మూవీ చేశారు. త్వరలో రివీల్ చేసేమామూవీ ఫస్ట్‌లుక్ విడుదలకు వస్తుంది.

# 'భారతీయుడు2' 'క్యాలెండర్..' లిరికల్ సాంగ్

'పాలపుంతల్లో వాలి
– జంట మేఘల్లో తేలి
భూమితో పనిలేకుండా – గడిపేద్దామా!
వెన్నెల మాటలు కొన్ని – చుక్కల ముద్దులు కొన్ని
దేవుడి నవ్వులు కొన్ని కలిపేద్దామా..'

అంటూ చిన్నది కొంటెగా పాడితే మగవాడు మామూలుగా ఉండగలడా ! అసలు తన అంద చందాల గురించి ఇంత అందంగా ..వన్నెంచి చిన్నది ఎవరు.. ఎవరితో ఆడి పాడుతుందనే విషయం తెలియాలంటే 'ఇండియన్ 2' సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్. యూనివర్సల్ స్టార్ కమల్‌హాసన్, సెన్సేషనల్ శంకర్ కాంబినేషన్‌లో అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్‌తో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ రెడ్ జెయింట్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మించిన భారీ బడ్జెట్ చిత్రం 'భారతీయుడు2'. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో జులై 12న ఈ చిత్రం గ్రాండ్ లెవల్లో రిలీజ్ కానుంది. ఈ మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్మెంట్స్ ఎల్‌ఎల్‌పి, సీడెడ్ హక్కులను శ్రీలక్ష్మి మూవీస్ సంస్థ దక్కించుకున్నాయి. చిత్ర యూనిట్ ప్రమోషనల్ ప్లానింగ్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఇప్పటికే విడుదలైన పాటలు, ఇండియన్ 2 ఇంట్రో గ్లింప్స్‌తో సినిమాపై అంచనాలు నెక్స్ట్ రేంజ్‌కు చేరుకున్నాయి. 28 ఏళ్ల ముందు భారతీయుడు చిత్రంతో బాక్సాఫీస్ సెన్సేషన్ క్రియేట్ చేసిన కమల్‌హాసన్, శంకర్ కాంబోలో వస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'భారతీయుడు2' ఈ సినిమాను ఎప్పుడెప్పుడు చూద్దామా అని అందరిలోనూ ఆసక్తి పెరిగిపోతుంది. ఈ తరుణంలో మేకర్స్ ఈ సినిమా నుంచి 'క్యాలెండర్' సాంగ్‌ను విడుదల చేశారు. ఆసక్తికరమైన విషయమేమంటే ప్రముఖ దక్షిణాఫ్రికా మోడల్, 2017లో మిస్ యూనివర్స్ విజేత డెమి-లీ టెబో ఈ పాటలో నటించటం. ఇంక శంకర్ మేకింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తనదైన స్టైల్లో పాటలోని ప్రతి సన్నివేశాన్ని గ్లామర్‌గానే కాదు, వావ్ అనిపించేంత గొప్పగా చిత్రీకరించారని చూస్తుంటేనే అర్థమవుతుంది. ఈ పాటను సిల్వర్ స్క్రీన్‌పై చూస్తే ఆ ఫీల్ మరోలా ఉంటుందనటంలో సందేహం లేదు. యంగ్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుద్ సంగీత సారథ్యం వహిస్తోన్న భారతీయుడు 2చిత్రంలో క్యాలెండర్ సాంగ్ లిరికల్ వీడియో సాంగ్‌ను చంద్రబోస్ రాయగా శ్రావణ భార్గవి ఆలపించారు. సేనాపతిగా మరోసారి కమల్‌హాసన్ బాక్సాఫీస్ రికార్డులను తిరగరాయబోతున్నారంటూ అభిమానులు, సినీ ప్రేమికులు, ట్రేడ్ వర్గాలు సహా అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. రవి వర్మన్ సినిమాటోగ్రఫీ అందించిన ఈ చిత్రానికి అనిరుద్ రవిచంద్రన్ సంగీతాన్ని అందించగా, ఎ. శ్రీకరప్రసాద్ ఎడిటర్, ప్రొడక్షన్ డిజైనర్‌గా టి. ముత్తురాజ్ వర్క్ చేశారు. బి. జయమోహన్, కబిలన్ వైరముత్తు, లక్ష్మీశరవణకుమార్‌లతో కలిసి డైరెక్టర్ శంకర్ స్క్రీన్ ప్లే అందించారు. లైకా ప్రొడక్షన్స్, రెడ్ జైంట్ మూవీస్ రూపొందిస్తోన్న భారీ బడ్జెట్‌తో 'భారతీయుడు2'లో క్రియేటివ్ బ్రిలియన్స్ క్రియేట్ చేస్తున్నారు. ఇది సినిమా ప్రపంచంలో ఓ సరికొత్త మైలురాయిని క్రియేట్ చేయడానికి సిద్ధంగా ఉంది. సినిమా చూసే ప్రేక్షకుల్లో గొప్ప ఆలోచన రేకెత్తించేలా సినిమాలు చేస్తూ తనఅభిరుచిని చాటుకుంటున్న లైకా ప్రొడక్షన్స్ అధినేత సుభాస్కరన్ జులై 12న ఇండియన్2 పేరుతో తమిళంలో, భారతీయుడు2 పేరుతోతెలుగు, హిందుస్థానీ పేరుతో హిందీలో ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.




# హర్రర్ సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ 'నిన్ను వదలను'

లియుబా పామ్, కుష్బూ జైన్ ముఖ్యపాత్రల్లో యూవీటి హాలీవుడ్ స్టూడియో (యూఎస్ఏ), శ్రేయప్రొడక్షన్స్ బ్యానర్ సంయుక్తంగా అశోక్‌కుల్లర్, నిర్మాతగా దేవేంద్రనెగి సహ నిర్మాతగా షిరాజ్ మెహది దర్శకత్వంలో వస్తున్న సినిమా నిన్ను వదలను. గంగాధర్, వైజాగ్ షరీఫ్, వైజాగ్ రవితేజ, అజయ్, అనంత్ ఇతర ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. గోవా హైదరాబాద్ ప్రాంతాల్లో జరిగే ఈ సినిమా హర్రర్, సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఉండబోతుంది. లియుబా పామ్ రష్యాలో పుట్టి పెరిగారు. ఆమె ఒక సింగర్, ప్రొడ్యూసర్ కూడా. రష్యాలో సేవ్ ద చిల్డ్రన్ అని ఒక డాక్యుమెంటరీ ఫిలింకి నిర్మాతగా, లవ్ ఓవర్ ఈవిల్ అనే టీవీ సిరీస్‌కి రైటర్, నిర్మాతగా వ్యవహరించారు. ఇప్పుడు స్ట్రేట్ తెలుగులో నిన్ను వదలను అనే హర్రర్ సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాతో మన ముందుకు వస్తున్నారు. నటీనటులు: లియుబా పామ్, కుష్బూజైన్, గంగాధర్, వైజాగ్‌షరీఫ్, వైజాగ్ రవితేజ, అజయ్, అనంత్. టెక్నీషియన్స్: బ్యానర్: యు వీ టి హాలీవుడ్ స్టూడియో (యూఎస్ఏ), శ్రేయ ప్రొడక్షన్స్, నిర్మాత: అశోక్‌కుల్లర్, సహ నిర్మాత: దేవేంద్ర నెగి, కెమెరామెన్: ప్రవీణ్‌కొమరి, ఎడిటర్: కే. ప్రభు, డిఐ:శ్రీ, కొరియోగ్రాఫర్: సాయి రాజు, యాక్షన్ : షాపులిన్ మల్లేష్.



# ఫస్ట్ లుక్ 'జనక అయితే గనక'

తెలుగు సినీ ప్రేక్షకులకు వైవిధ్యమైన సినిమాలను అందిస్తూ న్యూ టాలెంట్‌ను ఎంకరేజ్ చేస్తున్న నిర్మాణ సంస్థ దిల్‌రాజు ప్రొడక్షన్స్. ఈ బ్యానర్‌పై వచ్చిన బలగం ఎంత సెన్సేషనల్ సక్సెస్‌ను సొంతం చేసుకుందో అందరికీ తెలిసిందే. లవ్‌మీ వంటి డిఫరెంట్ తర్వాత ఈ బ్యానర్‌పై వస్తోన్న చిత్రం 'జనక అయితే గనక' శిరీష్ సమర్పణలో హర్షిత్‌రెడ్డి, హన్షిత ఈ సినిమాను నిర్మిస్తున్నారు. వెర్సటైల్ యాక్టర్ సుహాస్ హీరోగా నటిస్తోన్న ఫ్యామిలీ ఎంటర్‌టైనింగ్ కోర్టు డ్రామా ఫస్ట్ లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఫస్ట్‌లుక్‌ను గమనిస్తే.. సినిమా టైటిల్ ఉన్న పలకను పట్టుకున్న హీరో సుహాస్ దాన్ని ఓరగా ఓ కంటితో చూస్తున్నారు. ఇంకా పోస్టర్‌లో న్యాయదేవత, బొమ్మ, చిన్నపిల్లలకు సంబంధించిన స్కూల్ బ్యాగ్, స్కూల్ బస్, టెడ్డీబేర్ బొమ్మలను గమనించవచ్చు. హీరోగా వరుస విజయాలను అందుకుంటున్న సుహాస్ మరోసారి 'జనక అయితే గనక' వంటి డిఫరెంట్ మూవీతో అలరించటానికి సిద్ధమవుతున్నారు. సాయిశ్రీరామ్ సినిమాటోగ్రఫీ అందిస్తోన్న ఈ చిత్రానికి విజయ్‌బుల్గానిన్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ మూవీకి సంబంధించి మరిన్ని వివరాలను త్వరలోనే తెలియజేస్తామని మేకర్స్ తెలియజేశారు.




# 'ది ఇండియా హౌస్' టైటిల్ ఖరారు

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ థియేటర్లలో నేచురల్ హైస్ ఇచ్చే పాత్ బ్రేకింగ్ చిత్రాలను నిర్మించడానికి ఫిల్మ్ ప్రొడక్షన్‌లోకి అడుగుపెడుతున్నారు. 'వి మెగా పిక్చర్స్' బ్యానర్‌పై రూపొందనున్న సినిమాలకు యూవీ క్రియేషన్స్ విక్రమ్ రెడ్డి ప్రొడక్షన్ పార్ట్నర్. అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ ది కశ్మీర్ ఫైల్స్, కార్తికేయ 2 వంటి సెన్సేషనల్ చిత్రాలను రూపొందించడంలో పేరుగాంచిన నిర్మాణ సంస్థ, మరో సంచలనాత్మక చిత్రం ది ఢిల్లీ ఫైల్స్ నిర్మాణ భాగస్వామిగా ఉంది. గతంలో కార్తికేయ 2 కోసం విజనరీ ప్రొడ్యూసర్‌గా ప్రశంసలు అందుకున్న అభిషేక్ అగర్వాల్‌తో కలిసి పని చేసిన యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్, గ్లోబల్ ఫోర్స్‌గా పేరు పొంది, దేశం గర్వించేలా చేసిన రామ్ చరణ్‌తో చేతులు కలిపారు. రామ్ వంశీకృష్ణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా టైటిల్ 'ది ఇండియా హౌస్'. సాయి మంజ్రేకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, అనుపమ్ ఖేర్ కీలక పాత్రలో కనిపించనున్నారు. తమ ప్రతిష్టాత్మక చిత్రం 'ది ఇండియా హౌస్' ప్రారంభమైనట్లు మేకర్నస అనౌన్స్ చేశారు. 1905 బ్యాక్ డ్రాప్‌లో లవ్, రెవెల్యూషన్ థీంని ఎక్స్ ఫ్లోర్ చేసే ఈ పీరియడ్ డ్రామా కోర్ టీం సమక్షంలో హంపిలోని విరూపాక్ష దేవాలయంలో గ్రాండ్‌గా పూజా కార్యక్రమం జరిగింది. టాప్ టెక్నీషియన్స్ ఈ సినిమాలో పని చేస్తున్నారు. కెమరూన్ బ్రైసన్ డివొపి కాగా, విశాల్ అబానీ ప్రొడక్షన్ డిజైనర్ చేశారు. ఈ ఎపిక్ మూవీకి సంబంధించిన మరిన్ని వివరాలు మేకర్స్ త్వరలో తెలియచేస్తారు. నటీనటులు: నిఖిల్‌సిద్ధార్థ్, సాయి మంజ్రే కర్, అనుపమ్ ఖేర్.



## పూజా హెగ్డే నయా లుక్



# 'భజే వాయు వేగం' స్ట్రీమింగ్

ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్‌పై హీరో కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటించిన 'భజే వాయు వేగం'



సినిమా జూన్ 28 నుంచి నెట్ ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. నెట్ ఫ్లిక్స్‌లో ఈ సినిమా బ్లాక్‌బస్టర్ రెస్పాన్స్ తెచ్చుకుంటోంది. అతి తక్కువ టైమ్‌లో ట్రెండింగ్‌లోకి వచ్చింది. ప్రస్తుతం టాప్2లో 'భజే వాయు వేగం' సినిమా నెట్ ఫ్లిక్స్‌లో ట్రెండింగ్ అవుతోంది. 'భజే వాయు వేగం' సినిమాలో ఐశ్వర్య మీనన్ హీరోయిన్ నటించింది. హ్యాపీ డేస్ ఫేమ్ రాహుల్ టైసన్ కీలక పాత్రను పోషించారు. ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ కథతో దర్శకుడు ప్రశాంత్‌రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందించారు. అజయ్‌కుమార్ రాజు.పి.కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరించారు. థియేటర్స్‌లో మంచి సక్సెస్ అందుకున్న 'భజే వాయువేగం' ఇప్పుడు నెట్ ఫ్లిక్స్‌లోనూ అదే సక్సెస్ రిపీట్ చేస్తోంది. నటీనటులు – కార్తికేయ గుమ్మకొండ, ఐశ్వర్యమీనన్, రాహుల్‌టైసన్, తనికెళ్ల భరణి, రవిశంకర్, శరత్ మాటలు: మధుశ్రీనివాస్, ఆర్ట్: గాంధీ నడికుడికల్, ఎడిటర్: సత్యజి, సినిమాటోగ్రఫీ: ఆర్.డి. రాజశేఖర్.

# 'డార్లింగ్' రాహిరే సాంగ్ లాంచ్

ప్రియదర్శి, నభానటేష్ లీడ్‌రోల్స్‌లో నటిస్తున్న యూనిక్ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'డార్లింగ్' అశ్విన్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. విడుదలకు ముందే సినిమా స్ట్రాంగ్ బజ్‌ని క్రియేట్ చేసింది. ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ కె నిరంజన్ రెడ్డి, చైతన్య నిర్మించిన ఈ చిత్రం ఎంటర్టైనింగ్ ప్రొమోల‌తో పాజిటివ్ ఇంప్రెషన్ కలిగించింది. ఫ్రస్టేటెడ్ యాంథమ్‌గా ప్రమోట్ చేసిన ఫస్ట్ సింగిల్ సూపర్ హిట్ అయింది. మేకర్స్ సెకండ్ సింగిల్ – రాహిరే సాంగ్‌ని లాంచ్ చేశారు. ఫస్ట్ సింగిల్ ఫ్రస్టేటెడ్ యాంథమ్ ఐతే, రాహిరే ఏంజాయ్ బుల్ మెలోడీ. ఇది సోలో అడ్వెంచర్‌కి సౌండ్ ట్రాక్. సాంగ్ నభా నటేష్‌ను సోలో ట్రిప్‌లో ప్రజెంట్ చేస్తోంది. ఆమె ఇండియాలోని వివిధ ప్రదేశాలను ఎక్స్ ప్లోర్ చేస్తూ, బెస్ట్ మెమొరీస్‌ని ఎక్స్‌పీరియన్స్ చేస్తుంది. ఈ జర్నీని సినిమాలోగ్రఫర్ నరేష్ రామదురై అందంగా చిత్రీకరించారు. వివేక్ సాగర్ కంపోజ్ చేసిన ఈ పాటలో నభానటేష్ సూపర్ కూల్‌గా కనిపించింది. కాసర్ల శ్యామ్ లిరిక్స్ క్యాచీగా వున్నాయి. కపిల్ కపిలన్ అద్భుతంగా పాటని ఆలపించారు. ఫస్ట్ సాంగ్ లానే రాహే రే కూడా ఇన్స్టంట్ హిట్‌గా నిలిచింది. బ్రహ్మానందం, విష్ణు, కృష్ణతేజ్, అనన్య నాగళ్ల కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాలో పలువురు ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. టాప్ టెక్నీషియన్స్ ఈ సినిమాకి పని చేస్తున్నారు. హేమంత్ డైలాగ్స్ రాయగా, లవ్‌టుడే ఫేం ప్రదీప్ ఇ రాఘవ్ ఎడిట్ చేస్తున్నారు. గాంధీ ప్రొడక్షన్ డిజైనర్. 'డార్లింగ్' మూవీ జులై 19న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. నటీనటులు : ప్రియదర్శి, నభానటేష్, బ్రహ్మానందం, విష్ణు, కృష్ణతేజ్, అనన్యనాగళ్ల తదితరులు. సాంకేతిక సిబ్బంది: రచన – దర్శకత్వం: అశ్విన్‌రామ్, నిర్మాతలు: కె. నిరంజన్‌రెడ్డి, చైతన్య, బ్యానర్: ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్, సంగీతం: వివేక్‌సాగర్, డీవోపీ: నరేష్‌రామదురై, ఎడిటర్: ప్రదీప్ ఇ రాఘవ, డైలాగ్స్: హేమంత్, ప్రొడక్షన్ డిజైనర్: గాంధీ, పబ్లిసిటీ డిజైనర్: అనంత్ కంచర్ల, క్రియేటివ్ ప్రొడ్యూసర్: సీతారామ్ వై, లిరిక్స్: కాసర్లశ్యామ్, కొరియోగ్రాఫర్: విజయ్‌పోలాకి, ఈశ్వర్‌పెంటి, ప్రాజెక్ట్ కన్సల్టెంట్: సన్నీ బాండ్, కాస్ట్యూమ్ డిజైనర్స్: పూర్ణిమా రామస్వామి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్ :ప్రకాష్ రెడ్డిపన్నాల.



# 'డబుల్ ఇస్మార్ట్' నుంచి స్టెప్పామార్ పాట

ఉస్తాద్ రామ్ పోతినేనిన్, డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ 'డబుల్ ఇస్మార్ట్' హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియన్ ప్రాజెక్ట్, మచ్ ఎవైటెడ్ ఇస్మార్ట్ శంకర్‌కి సీక్వెల్. పూరి కనెక్ట్స్ బ్యానర్‌లో పూరి జగన్నాథ్, ఛార్మి నిర్మించారు. ఈ సినిమా ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా విడుదలకానుంది. ఈ చిత్రం షూటింగ్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతోంది. దేశవ్యాప్తంగా ఈ చిత్రాన్ని దూకుడుగా ప్రమోట్ చేయాలని మేకర్స్ చూస్తు న్నారు. టీజర్‌కు సెన్సేషనల్ రెస్పాన్స్ వచ్చిన తర్వాత టీం ఇప్పుడు ఫస్ట్ సింగిల్ స్టెప్పా మార్‌తో మ్యూజిక్ ప్రమోషన్‌లను ప్రారంభించింది. స్టెప్పా మార్ ట్రూలీ మాస్ డాన్స్, రిథమ్, హై ఎనర్జీని సెలబ్రేట్ చేసుకునే సాంగ్. ఉస్తాద్ రామ్ పోతినేని అద్భుతమైన పెర్ఫార్మెన్స్, పూరిజగన్నాథ్ స్టైలిష్ టేక్ విజువల్ మాస్ ఫీస్ట్‌లా ఉంది. వోకల్స్, లిరిక్స్ లిజినర్స్‌కి గొప్ప ఉత్సాహాన్ని ఇచ్చాయి. మణిశర్మ కంపోజ్ చేసిన స్టెప్పా మార్ ఇన్స్టంట్ చార్ట్‌బస్టర్, ఇది మ్యూజిక్ ప్రమోషన్‌లను అద్భుతంగా ప్రారంభించింది. భాస్కర భట్ల సాహిత్యం హీరో వైబ్‌ని గొప్పగా వర్ణిస్తుంది. ప్రతి ఒక్కరికీ ఇన్స్టంట్‌గా కనెక్ట్ అవుతుంది. అనురాగ్ కులకర్ణి, సాహితీ తమ డైనమిక్ వోకల్స్‌తో సాంగ్‌కి మాస్ టచ్ జోడించారు. జానీ మాస్టర్ కొరియోగ్రఫీ అద్భుతమైన మూమెంట్స్‌తో మరొక హైలైట్, ఇందులో రామ్ పోతినేని డ్యాన్స్ మూమెంట్స్ ఆడియన్స్‌ని మెస్మరైజ్ చేశాయి. పవర్ ఫుల్ విజువల్స్, డైనమిక్ కెమెరా వర్క్ సాంగ్‌ని మరింత ఎలివేట్ చేసి మస్ట్ వాచ్‌గా నిలిపాయి. డబుల్ ఇస్మార్ట్‌లో బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ కీలక పాత్రలో నటించగా, కావ్య థాపర్ హీరోయిన్. దేశవ్యాప్తంగా ఉన్న ఆడియన్స్ ట్రూ మాస్ ఎసెన్స్‌ని క్యాప్చర్ చేసేలా బిగ్ బడ్జెట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రూపొందుతోంది. నటీనటులు: రామ్ పోతినేని, సంజయ్ దత్, కావ్య థాపర్, అలీ, గెటప్ శ్రీను తదితరులు. రచన, దర్శకత్వం: పూరి జగన్నాథ్, నిర్మాతలు: పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్, బ్యానర్: పూరి కనెక్ట్స్, సిఇఒ: విష్, సంగీతం: మణిశర్మ, సినిమాటోగ్రఫీ: సామ్‌కెనాయుడు, జియాని జియాన్నెలి, స్టంట్ డైరెక్టర్: కేచ, రియల్ సతీష్.



# 'డబుల్ చిన్'కు చెక్ పెట్టేద్దాం !



అందం విషయంలో ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. కొన్ని చిన్న చిన్న సమస్యలు ముఖాకృతిని దెబ్బతీస్తుంటాయి. డబుల్ చిన్ కూడా అలాంటిదే! గడ్డం దగ్గర కొవ్వులు పేరుకుపోవడం వల్ల అదనపు లేయర్‌లా కనిపిస్తుంటుంది. ఈ సమస్యతో నలుగురిలోకి వెళ్లడానికి ఇబ్బంది పడుతుంటారు కొందరమ్మాయిలు. అయితే కొన్ని ఇంటి చిట్కాలు పాటిస్తూ డబుల్ చిన్‌ను సులభంగా తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి.

**ఎందుకిలా?...** డబుల్‌చిన్ రావడానికి ముఖ్యంగా 3 కారణాలున్నాయని చెబుతున్నారు నిపుణులు.

- అధిక బరువు-ఆకస్మాత్తుగా బరువు పెరగడం లేదా తగ్గడం వల్ల ఈ సమస్య వస్తుంది. బరువు పెరిగినప్పుడు గడ్డం దగ్గర కొవ్వులు పేరుకుపోవడం, తగ్గినప్పుడు అక్కడి చర్మం వదులుగా మారడమే ఇందుకు కారణం.
- వంశపారంపర్యంగా డబుల్ చిన్ రావడానికి జన్యుపరమైన కారణాలూ ఉన్నాయంటున్నారు నిపుణులు.
- వయసు పైబడడం-వయసు పెరుగుతున్న కొద్దీ ముఖ కండరాలు దృఢత్వాన్ని కోల్పోవడం, తద్వారా గడ్డం కింద కొవ్వు పేరుకుపోవడం, అక్కడి చర్మం వదులువడం వల్ల కూడా డబుల్ చిన్ వస్తుందట!

**ఇంటి చిట్కాలతో ఉపశమనం!.. బాగా నమలండి..!:** డబుల్ చిన్ సమస్యతో బాధపడే వారు ఆహారాన్ని బాగా నమిలి మింగాలి. ఇలా చేయడం వల్ల ముఖ కండరాలకు వ్యాయామం అంది పటిష్టంగా తయారవుతాయి. దీనివల్ల అదనపు కొవ్వులు పేరుకుపోకుండా చక్కటి ముఖాకృతిని సొంతం చేసుకోవచ్చు. అలాగే మార్కెట్లో లభించే షుగర్ ఫ్రీ చూయింగ్ గమ్స్ నమలడం కూడా మంచిదే తద్వారా దవడల దగ్గర పేరుకున్న కొవ్వు సులభంగా కరుగుతుంది.

**తెల్లసొనతో..** రెండు గుడ్లలోని తెల్లసొన, ఒక టేబుల్‌స్పూన్ పాలు, కొద్దిగా తేనె-నిమ్మరసం.. ఇవన్నీ బాగా కలిపి ఈ మిశ్రాన్ని డబుల్ చిన్ ఉన్న చోట ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. అలా 30 నిమిషాలు ఆరనిచ్చి తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. తెల్లసొన చర్మాన్ని బిగుతుగా మారుస్తుంది. ఇలా తరచూ చేయడం వల్ల డబుల్ చిన్ క్రమంగా తగ్గుముఖం పడుతుంది. గుడ్డు వాసన నచ్చని వారు ఈ మిశ్రమంలో కొన్ని చుక్కల ఏదైనా ఎసెన్షియల్ ఆయిల్ కూడా కలుపుకోవచ్చు.

**గ్రీన్ టీ.....** గ్రీన్ టీ శరీరంలోని జీవక్రియలను వేగవంతం చేస్తుంది. చెడు కొవ్వును కరిగిస్తుంది. కాబట్టి కాఫీ, టీలకు బదులుగా గ్రీన్ టీని డైట్‌లో చేర్చుకుంటే డబుల్ చిన్‌ను క్రమంగా తగ్గించుకోవచ్చు.

**విటమిన్ 'ఇ'....** మనం రోజూ తీసుకునే ఆహారంలో విటమిన్ 'ఇ' ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. బ్రౌన్ రైస్, ఆకుకూరలు, పాల ఉత్పత్తులు, స్వీట్ కార్న్, యాపిల్, సోయా బీన్స్, పప్పు దినుసులు.. ఇలాంటి వాటిల్లో విటమిన్ 'ఇ' ఎక్కువగా లభిస్తుంది. కాబట్టి వీటిని తప్పకుండా ఆహారంలో చేర్చుకోవాలి.

**నీళ్లు ఎక్కువగా ...** రోజుకు కనీసం 8 నుంచి 10 గ్లాసుల నీళ్లు తాగడం వల్ల శరీరంలో ఉండే కొవ్వుతో



పాటు దావడ, గడ్డం కింద పేరుకున్న అనవసర కొవ్వులు కూడా కరిగిపోతాయి. అలాగే నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్లు కూడా ఆహారంలో చేర్చుకోవాలి.

**ఈ వ్యాయామాలతో...** 1. ఎక్కువగా నవ్వడం, మాట్లాడటం వల్ల కూడా ముఖ కండరాలకు చక్కని వ్యాయామం అందుతుంది. తద్వారా డబుల్ చిన్‌నూ తగ్గించరకోవచ్చు.
2. మెడ గుండ్రంగా, నెమ్మదిగా కొద్ది సమయం పాటు తిప్పడం, పైకి-కిందకు కదిలించడం.. వంటి చిన్న చిన్న వ్యాయామాలు చేసినా ఫలితం ఉంటుంది. 3. అలాగే క్యాలరీలు, కొవ్వులు లేని ఆహార పదార్థాల్ని రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలి. □

# అక్రమ రవాణాకు వ్యతిరేకంగా..



పల్లవి ఘోష్

**ఏడేళ్ల పాప ఆరుబయట ఆడుకుంటూ కనిపించకుండా పోయిందని ఒకరు. స్కూలుకెళ్లిన బాబు ఇంటికి రాలేదని తల్లడిల్లిపోతోన్న తల్లి మరొకరు తమ బిడ్డల జాడ తెలుసు కోమంటూ పల్లవిని ప్రాధేయపడుతుంటారు. వాహనంలో తరలిస్తోన్న పిల్లల్ని చూశామని కొందరు.. చిత్రహింసలకు గురవుతోన్న చిన్నారుల ఆచూకీ చెప్పేవారు ఇంకొందరు. ఆ వివరాలు ఆవిడకే ఎందుకు చెబుతారు?**

ఇంతకీ ఎవరీమె. ఆమె వారినెలా కాపాడుతుంది? పల్లవి ఘోష్ హ్యూమన్ ట్రాఫికింగ్ కార్యకర్త. తప్పిపోయిన పిల్లల ఆచూకీ తెలుసుకోవడం, ప్రభుత్వాధికారుల సాయంతో అక్రమ రవాణాదారుల ఆటకట్టించడం, బయటపడినవారికి కౌన్సెలింగ్ ఇవ్వడం ఆమె దినచర్య. బెంగాల్‌కి చెందిన పల్లవి కుటుంబం అసోంలోని లుమ్‌డింగ్‌లో స్థిరపడింది.అప్పటికి ఆమెకు పదమూడేళ్లు ఉంటాయేమో! సెలవుల్లో మేనమామ ఇంటికెళ్లింది. అప్పుడు చూసిందో సంఘటన. కిడ్నాప్ అయిన కూతురిని వెతుక్కుంటూ ఇల్లిల్లూ వెతుకుతోన్న ఓ తండ్రి వేదన అది. ఆ చిన్న వయసులోనే అది చూసి కదిలిపోయిన పల్లవి. తనవంతుగా ఆ అమ్మాయి జాడ తెలుసుకునే ప్రయత్నం చేసింది.

తను దొరకలేదు కానీ, ఆ ఘటన మాత్రం పల్లవి మనసుపై చెరగని ముద్ర వేసింది. తన కెరియర్ మార్గాన్నే మార్చేసింది. ఉన్నత చదువులకోసం పల్లవి ఢిల్లీ చేరింది. ఇక్కడ డిగ్రీ చేశాక, చెన్నైలో 'జెండర్ ఇష్యూస్' మీద పిజి చేసింది. ఆపై హ్యూమన్ ట్రాఫికింగ్ నిరోధానికి పనిచేసే 'శక్తివాహిని' అనే ఎన్జీవోలో వాలంటీరుగా చేరింది. తరవాత



మరికొన్ని సేవా సంస్థల్లోనూ పనిచేసింది. ఈ క్రమంలోనే క్షేత్రస్థాయిలో దారుణ పరిస్థితులెన్నో ఆమెకు కనిపించాయి. ముఖ్యంగా పశ్చిమ్‌బంగ, ఈశాన్య రాష్ట్రాల నుంచి మహిళల్ని ఢిల్లీలో పని మనుషులుగా అమ్మేస్తున్నారని తెలిసి ఆశ్చర్యపోయింది. తరవాత అలాంటి వారినెందరినో గుర్తించి విడిపించింది. ఇక రాజస్థాన్, హరియాణాలది మరో రకమైన పరిస్థితి. బెంగాల్, అసోం, నాగాలాండ్ వంటి రాష్ట్రాల నుంచి మహిళలను ఎత్తుకొచ్చి వయసుతో సంబంధం లేకుండా అక్కడి వాళ్లకిచ్చి పెళ్లిళ్లు చేస్తున్నారు. గ్రామాల్లో ఈ విషయం అందరికీ తెలిసినా ఎవరూ నోరు మెదపరు. అడ్డుకోరు. ఇక్కడి నుంచి వీరిని బయటకు తీసుకు రావడానికి ఎంతో సాహసం చేయాలి అనే పల్లవి శక్తివాహినిలో ఏడేళ్లు పనిచేశాక 2020లో సొంతంగా 'ఇంపాక్ట్ అండ్ డైలాగ్' అనే ఎన్జీవో స్థాపించి అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పోరాటం మొదలుపెట్టింది.

**దాడులెన్నో ఎదుర్కొని...** బందీలుగా మారిన ఆడపిల్లలను ఇళ్లు, వ్యభిచార గృహాల నుంచి విడిపించడానికి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంది పల్లవి. కొన్నిసార్లు ఈ ముఠాలు భౌతికదాడులకూ దిగాయి. ఎన్నో సార్లు చావునుంచీ తప్పించుకుంది. ఓ వ్యక్తి కోర్టు హాలులోనే కత్తి చూపించి బెదిరించాడు. 'నిజానికి చాలామంది ట్రాఫికింగ్‌ని అడ్డుకోవడం, దాన్ని చేధించడడం సాహసోపేతమైన దని నమ్ముతారు. కానీ, దానికంటే బాధితులను గుర్తించే ప్రయాణమే కష్టతరమైంది అనే పల్లవి.. ఇందుకోసం సమస్య తీవ్రంగా ఉన్న ఈశాన్య రాష్ట్రాలతో పాటు మరికొన్ని రాష్ట్రాల్లోనూ అవగాహనా సదస్సులు నిర్వహిస్తోంది. ఊరూరా తిరిగి వివిధ వర్గాల మహిళలు, స్కూలు విద్యార్థినులకు మానవ అక్రమ రవాణా గురించి చెబుతోంది. అలాంటి పరిస్థితులను గుర్తించి స్పందించేలా.. రిక్షావాళ్లను, క్యాబ్ డ్రైవర్లను, ఆటోవాళ్లను చైతన్యపరుస్తోంది. ఎందుకంటే ఆడవాళ్లను ఎత్తుకుపోవాలంటే వీరి ద్వారానే పోవాలి. వీరు ఆపగలిగితే సగం కేసులు ఆగిపోతాయి అని చెబుతోంది.

**కొత్త జీవితాన్నిస్తోంది...** ఆడపిల్లల అక్రమ రవాణాను నిరోధించడం ఒకెత్తయితే వాళ్లని కాపాడి తీసుకొచ్చాక వారికి కొత్త జీవితాలు ఇవ్వడం మరొకెత్తు. సామాజిక దురాచారాలు, పేదరికం, నిరుద్యోగం, వలసలు, నిరక్షరాస్యత వంటి ఎన్నో సమస్యలు ఈ మానవ అక్రమ రవాణాకు దారితీస్తున్నాయి. ఇక, బాదితుల గురించి తెలిసినప్పుడు.. ఐపిసి(ట్రాఫికింగ్) సెక్షన్ 370 కింద ఎఫ్‌ఐఆర్ నమోదు చేసి కేసు బుక్ చేయమని పోలీసు అధికారులను ఒప్పించడం, మిస్సింగ్ కేసుల డేటాను సంపాదించడమూ అంత తేలికేం కాదంటారామె. 'అక్రమ రవాణా నుంచి బయటపడ్డాక కూడా బాధిత మహిళలు సమాజం నుంచి ఎన్నో అవమానాలు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఈ క్రమంలో కొందరు కుంగుబాటుకి గురై ప్రాణాలూ తీసుకుంటుంటారు. వారికి కౌన్సెలింగ్ ఇచ్చి ఆత్మస్థైర్యాన్ని నింపాలి. నేతపని, ఊలు అల్లడం, కుట్టు పని, కంప్యూటర్ స్కిల్స్, ఇంగ్లిష్ కోర్సులు నేర్పించి.. వారి కాళ్లపై వారు నిలబడేలా చేస్తాం. స్వయం సహాయక బృందాలుగా ఏర్పాటు చేసి సొంతంగా వ్యాపారాలు చేసుకునేందుకు అవసరమైన చేయూతనందిస్తాం. వాళ్ల పిల్లల్ని పాఠశాలలకు పంపిస్తున్నాం. ఇలా ఇప్పటివరకూ పదివేలమందికిపైగా అక్రమరవాణా బాదితులకు అండగా నిలిచాం. ప్రజల్లోనూ మార్పు వస్తే మరింతమందికి సాంత్వన కలిగించొచ్చు అంటోంది పల్లవి. □

**చెలి చిట్కా**

మధుమేహానికి నాగముషినిచెక్క గంధాన్ని శనగగింజ ప్రమాణం సేవిస్తూంటే రక్తంలో మూత్రంలో చక్కెరవ్యాధి కనిపించదు. □

# కిచెన్ కింగ్ మసాల

ఫలానా మసాలాపొడి వల్ల కూరసూపర్‌గా ఉంది లాంటి ప్రకటనలు చూస్తుంటాం కదూ! అలాంటి వాటిల్లో 'కిచెన్ కింగ్ మసాలా' ఒకటి . ఇది బయట కొనేకంటే ఇంట్లోనే చేసుకుంటే మరిత తాజాగా ఉంటుంది. ప్రిజర్వేటివ్స్ ఉండవు కనుక ఆరోగ్యానికీ మంచిది. తేలిగ్గా ఎలా చేయాలంటే.. మినపప్పు, పచ్చి శనగ పప్పు, షాహీ జీరా, ఆవాలు ఒక్కో చెంచా చొప్పున, మెంతులు పావు చెంచా,3 సోంపు 2 టేబుల్ స్పూన్లు ధనియాలు 3 టేబుల్ స్పూన్లు, ఒకటిన్నర చెంచా జీలకర్రలను సన్న సెగ మీద వేయించాలి. అవి గోధుమ రంగులోకి మారేసరికి మంచి వాసన వస్తుంది. అందులో అంగుళ చొప్పున దాల్చినచెక్క,శొంఠి, మూడు బిర్యానీ ఆకులు, 12 లవంగాలు, 8 యాలకులు, 2 నల్ల యాలకులు (బ్లాక్ కార్డమమ్), ఒక జాపత్రి, ఒక స్టార్ మొగ్గ, అర జాజికాయ, 7 ఎండు మిరప కాయలు, అర టేబుల్‌స్పూన్ గసగసాలు, 2 టేబుల్ స్పూన్ల చొప్పున మిరియాలు, మెంతి ఆకులు పొడి వేసి ఇంకాస్త వేయించాలి. మంచి సువాసన వస్తున్నప్పుడు దించేచాలి. అవి చల్లారాక..చెంచా చొప్పున పసుపు, ఉప్పు, ఆమ్‌చూర్ పొడి జతచేసి గ్రైండ్ చేయాలి. అంతే.. 'కిచెన్ కింగ్ మసాలా' సిద్ధం. దీనినన తడ లేని గాలి చొరబడని డ్బాలో భద్ర చేసుకుంటే టామాటో, బంగాళదుంప లాంటి కూరల దగ్గర నుంచి బిర్యానీ వరకూ ఎందులో వేసినా వారెవా అనిపిస్తుంది.



# లిచీతో ఎన్నో ప్రయోజనాలు

**రోడ్డు పక్క బండ్లపై ఎక్కడ చూసినా లిచీ పండ్లు ఎక్కువగా కనిపిస్తున్నాయి కదూ! ఎరుపు, తెలుపు మేళవింపుతో జెల్లీలా కనిపిస్తూ తెగ నోరూరిస్తాయి. మరి తింటున్నారా? ఎందుకంటే.. ఈపండ్లు మనకి బోలెడు ఆరోగ్య ప్రయోజనాలని అందిస్తాయి.**

- చినుకులు మొదలయ్యాయి. వాటితోపాటే బోలెడు



ఇన్‌ఫెక్షన్లూ పలకరిస్తాయి. వాటి బారిన పడొద్దంటే రోగనిరోధకత పెంచుకోవాల్సిందే. లిచీలో విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. ఇది ఇమ్యూనిటీని పెంచడంలో సాయపడుతుంది.

- బి విటమిన్లు, ఫ్లావనాయిడ్లు సమృద్ధిగా ఉంటాయి. రక్తకణాల ఉత్పత్తికి ఇవి సాయపడతాయి. అందుకే నెలసరి మొదలైన అమ్మాయిలకు వీటిని తప్పక ఇవ్వమంటారు. ఇంకా మాంగనీస్, మెగ్నీషియం, కాపర్, ఐరన్, ఫోలేట్ వంటి ఖనిజలవణాలకు ఇది మంచి వనరు. పైగా రుచీ బాగుంటుంది. అందుకే ప్రెగ్నెన్సీ సమయంలో తప్పక ఇవ్వాల్సిన పండ్లలో వీటినీ ఒకటిగా చెబుతారు.
- వీటిల్లోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మంలోని ఫ్రీరాడికల్స్‌తో పోరాడి, వృద్ధాప్య ఛాయలు త్వరగా దరిచేరకుండా కాపాడతాయి.
- విటమిన్-సి నల్లమచ్చలు, హైపర్ పిగ్మెంటేషన్‌ని తగ్గిస్తుంది. అందుకే స్కిన్‌కేర్ ఉత్పత్తుల్లోనూ దీనికి చోటిస్తారు. పైపూతల కంటే నేరుగా తీసుకోవడం మరింత మేలు కదా! అందుకే తరచూ ఆహారంలో చేర్చుకోండి. పైగా ఈ పండు బరువు తగ్గించడంలోనూ సాయపడుతుంది.
- ఇది మనసుకి చేసే మేలూ ఎంతో! దీని తీయనైన సువాసన అరోమా థెరపీలా పనిచేస్తుందట. విశ్రాంతి భావన కలిగించి, ఒత్తిడిని దూరం చేస్తుందట. అంటే వీటిని తినడం ద్వారా శరీరానికే కాదు.. మనసుకీ మేలు జరిగేలా చేయొచ్చన్న మాట. అయితే ఎంత నచ్చినా వీటినీ పరిమితం గానే తీసుకోవాలి. రోజుకి 7కి మించకుండా తినాలి.

□

# పితృత్వ సెలవులు

**ప్రసూతి అంటే అది స్త్రీల బాధ, పిల్లల సంరక్షణ తల్లి బాధ్యత అనుకునే రోజులు కావివి. మారిన పరిస్థితుల దృష్ట్యా డెలివరీ సమయానికి లేబర్ వార్డులో** ఉండటమే కాదు.. పసివాళ్ల సంరక్షణా తమదే అంటున్నారు నేటితరం నాన్నలు. అందుకే వారికీ ప్రసూతి సెలవుల్ని ఇవ్వడానికి ప్రపంచ వ్యాప్తంగా కొన్ని దేశాలు ముందుకు వచ్చాయి.




మనదేశంలో సెంట్రల్ సివిల్ సర్వీసెస్ రూల్స్-1972 40(సి) ప్రకారం బిడ్డ జన్మించిన లేదా దత్తత తీసుకున్న ఆరు నెలలలోపు 15 రోజుల పితృత్వ సెలవులు వినియోగించుకునేందుకు పురుషులు అర్హులు. సిక్కింలో మాత్రం ఒక నెల ఈ పెటర్నిటీ లీవ్స్‌ని మంజూరు చేస్తున్నారు. మైక్రోసాఫ్ట్ 6 వారాలు. టిసిఎస్ 15 రోజులు, విప్రో 8 వారాలు, జొమాటో 26 వారాలు, ఇన్ఫోసిస్ 5 రోజులూ ప్రసూతి సెలవుల్నిఇస్తున్నాయి. **2. ఇతర దేశాలల్లో ఎలా..**

- . పెయిడ్ పేరెంట్ లీవ్‌ని ప్రపంచానికి పరిచయం చేసిన దేశం స్వీడన్. 1974 నుంచే ఈ చట్టం అమలులో ఉంది.కానీ 1995 నుంచి మాత్రమే తండ్రులు మూడు నెలలు సెలవు తీసుకోవడం తప్పనిసరి అయ్యింది. వీటినే 'డాడీ మంత్స్'గా పిలుస్తారు.
- ఫిన్లాండ్ తల్లిదండ్రుల్దిరికీ కలిపి పద్నాలుగు నెలల సెలవుని అందిస్తోంది. తల్లిదండ్రుల్దిరూ చెరో ఏడు నెలలు తమ బిడ్డలతో గడపొచ్చు.
- లిథువేనియాలో వందశాతం జీతంతో పెయిడ్ లీవ్‌ని ఏడాది పాటు తీసుకోవచ్చు. మరో రెండేళ్ల సెలవుల్ని పొడిగించుకోవచ్చు. అయితే, అప్పుడు వేతనం 70 శాతం చెల్లిస్తారు.
- జపాన్, దక్షిణ కొరియాలో తండ్రులు సంవత్సరం వరకు షేర్డ్ లీవ్ తీసుకోవచ్చు. మొదటి 6 నెలలకు 67 శాతం జీతం, తదుపరి 6 నెలలకు 50శాతం శాలరీ లభిస్తుంది.
- స్పెయిన్, నెదర్లాండ్స్.. 16 వారాలపాటు పితృత్వ సెలవులతో పాటు ఆ సమయంలో వందశాతం జీతం చెల్లిస్తున్నాయి. □

# పిసిఓఎస్ తగ్గాలంటే..

పొట్ట కండరాలు బలపడటానికీ, వెన్నెముక, పిసిఒఎస్ సమస్యలు తగ్గటానికీ, సిస్టులు, ఫైబ్రాయిడ్స్ కరగడానికీ ఉష్ట్రాసనం బాగా పనిచేస్తుంది. ఈ ఆసనం వేయడానికి ముందుగా రెండు కాళ్లను వెనకకు మడిచి కూర్చోవాలి. తరవాత నెమ్మదిగా మోకాళ్ల మీద లేచి కుడిచేత్తో కుడికాలి





మడమని, ఎడమేత్తో ఎడమ కాలిమడమని వెనక్కి వాలుతూ ఫొటోలో చూపిన విధంగా పట్టుకోవచ్చు. మొదటిసారి ప్రయత్నించేవారు పాదాన్ని అందుకోలేక పోతే పాదాన్ని వేళ్లమీద ఆనించి మడమని పట్టుకోవాలి. ఈ ఆసనాన్ని పదిసెకన్లు చొప్పున రోజుకి మూడుసార్లు చేయాలి. నెమ్మదిగా శ్వాస తీసుకుంటే యథాస్థితికి వచ్చి మోకాళ్లపై కూర్చోవాలి. ఈ ఆసనం చేశాక దీని అనుబంధ ఆసనం కూడా చేస్తే మరింత ఫలితం చేకూరుతుంది.

**శశాంకాసనం ...** ఉష్ట్రాసనం వేసిన తరవాత ఈ





శశాంకాసనం చేస్తే శరీరానికి విశ్రాంతి లభిస్తుంది. అందుకే దీన్ని శాంతినిచ్చే ఆసనం అని కూడా అంటారు. ఈ ఆసనం వేయడం వల్ల ఛాతీ, పొట్ట, వెన్నెమక కండరాలకి నూతన శక్తి లభించి హాయిగా ఉంటుంది. మంచి నిద్రపడుతుంది. కోపం అదుపులో ఉంటుంది. ఈ ఆసనం వేయడానికి ముందుగా వజ్రాసనంలో కూర్చోవాలి. నెమ్మదిగా రెండు చేతులనూ పైకి పెట్టి శ్వాస వదులుతూ మెల్లగా వంగి, చేతులను ముందుకు ఫొటోలో చూపిన విధంగా ఉంచాలి. ఈ క్రమంలో నుదుటిభాగం నేలను తాకేలా ఆనించాలి. మొదటిసారి ప్రయత్నించేవారు దిండుసాయంతో చేస్తే ఎటువంటి ఇబ్బంది ఉండదు. □

# మహాభారతము

ఆధ్యాత్మికం

**జనమేజయుడు ఎంతో మంచి రాజు** ' ఓ రాజా నీ తండ్రిని తక్షకుడు చంపాడు. నీవు సర్పయాగాన్ని చేసి తక్షకుడిని, అతని సహచర పాముల నన్నిటినీ సంహరించు అని అతని మంత్రులంతా సలహా ఇచ్చారు. జనమేజయుడు శ్రేష్ఠులను పిలిపించి శాస్త్రంలో చెప్పిన కొలతల ప్రకారం హోమ గుండాలను, యాగశాలను ఏర్పాటు చేసి మంచి ముహూర్తంలో యాగాన్ని ప్రారంభించాడు. సర్పాలన్నీ వచ్చి హోమగుండంలో పడి భస్మ మయ్యాయి. అంతలోనే ఆస్తీకుడు వచ్చి, జనమే జయరాజును, మెప్పించి, ఒప్పించి సర్పయాగాన్ని ఆపేశాడు. అగ్ని గుండంలో పడటానికి సిద్ధంగా వున్న తక్షకుడు యాగం ఆగిపోవటం వల్ల బ్రతికిపోయాడు. ఇది శ్రీ మదాంధ్ర మహాభారతము,ఆది పర్వములో వున్న కథ (పుటలు 29-32- రామకృష్ణమఠ ప్రచురణ). దీని నుంచి మనం ఈనాడు గ్రహించవలసిన ముఖ్య అంశాలెన్నో ఉన్నాయి. మంచి వాడైన రాజు మంత్రులిచ్చిన దుష్ట సలహాలను పాటించ దలిచాడు. తన తండ్రిని చంపినది తక్షకుడైతే ఏ పాపమూ చేయని ఇతర పాములను కూడా చంపమని చెప్పిన మంత్రులను దండించాల్సి ఉంటుంది. కానీ వారి సలహాకు తల ఒగ్గాడు. శ్రేష్ఠులు వాస్తు శాస్త్రం ప్రకారం శుభ ముహూర్తంలో పూజాది కార్యక్రమాలతో యాగాన్ని ప్రారంభించినా ఏ లక్ష్యంతో సర్పయాగాన్ని చేశాడో ఆ లక్ష్యం మాత్రం నెరవేరలేదు. తక్షకుడు మరణించ లేదు. మరి మహాభారత కథ ఏ నీతిని బోధిస్తున్నది? వాస్తు, జ్యోతిష్యం ఇలా మనం పరిగణనలోకి తీసుకోవలసినది? అందులో ఆరితేరిన ప్రవీణులు ఆ శాస్త్రాల్లో చెప్పబడినట్టు ఉత్తములైన ఋత్విక్కులతో యాగాన్ని చేయిస్తే లక్ష్యం నెరవేరలేదే? వ్యాస భగవానుని, భారతేతిహాస హృదయాన్ని మనం పసిగట్టక, సత్సంకల్పానికి కాక, దూరాలోచనలకు ప్రాధాన్యమిస్తే మూర్ఖులమే అవుతాం. దుష్ట సంకల్పంతో చేయబడే యజ్ఞ యాగాదులు కూడా ఫలించవు. భారతం నేర్పే నీతి అదే. అదే విషయాన్ని సహృదయుడైన ఒక వాస్తు పండితుడు రాజుకు ముందే సూచించాడు కూడా తక్షక్షుడిని చంపాలని యాగం చేస్తే, తక్షకుడుతప్ప అమాయకులంతా చచ్చారు.



- రాచమడుగు శ్రీనివాసులు.

# కళ్ల ఉపశమనం కోసం..

కళ్లు తగినంత కన్నీటిని ఉత్పత్తి చేయనప్పుడూ, లూబ్రికేషన్ అందనప్పుడూ డ్రై ఐ సింద్రోమ్‌కు దారితీస్తుంది. దీనివల్ల ఒక్కోసారి కళ్లలో మంట, దురద, ఎర్రబడటం, కాంతిని చూడలేకపోవడం జరుగు తుంది. వీటి నుంచి ఉపశమనం పొందడానికి ఈ కింది చిట్కాలను పాటిస్తే సరి.

**శుభ్రం చేయడం..** కాటన్ వస్త్రాన్ని గోరువెచ్చని నీళ్లలో ముంచి నీటిని పిండాలి. కళ్లపై ఐదు నిమిషాలు ఉంచి, వృత్తా కారంలో కనురెప్పలపై మృదువుగా మర్దనా చేయాలి. ఇలా చేయడం వల్ల కంటిలో ఉండే దుమ్మూధూళీ బయటకు వచ్చేస్తాయి. ఇలా రోజులో కనీసం మూడు సార్లు చేయాలి.

కొబ్బరినూనె.. కళ్ల తేమను కోల్పోకుండా ఇది కాపాడుతుంది. అంతేకాదు ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు పొడిబారడం వల్ల వచ్చే ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. కొబ్బరి నూనెలో దూదిని ముంచి మూసి ఉనన కనురెప్పలపై 15 నిమిషాలు ఉంచాలి. ఇలా ఉపశమనపం కలిగేంత వరకూ రోజులో ఎన్నినసార్లైనా చేయవచ్చు.

**కలబంద గుజ్జు :** ఇందులో ఉండే ఆల్కలీన్ గుణాలు కళ్లను తేమపూరితం చేస్తాయి. దీనిలోని మాయిశ్చరైజింగ్, యాంటీ



ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఎరుపు తద్వారా వచ్చే వాపును తగ్గిస్తాయి. ఇందుకుగానూ కలబంద గుజ్జు తీసుకుని కంటి చుట్టూ సున్నితంగా మర్దన చేయాలి. పది నిమిషాల తరవాత గోరువెచ్చని నీటిలో శుభ్రం చేస్తే సరి. రోజుకి రెండుసార్లు చేస్తే ఫలితం ఉంటుంది.

**రోజ్‌వాటర్ :** ఒత్తిడి వల్ల అలసి పోయిన కంటికి ఇది ఉపశమనం కలిగిస్తుంది. విటమిన్-ఎ లోపం వల్ల కళ్లు పొడిబారుతుంటాయి. రోజ్‌వాటర్ లో విటమిన్-ఎ పుష్కలంగా ఉంటుంది. గులాబీ నీళ్లలో దూది ఉండల్ని నాననివ్వాలి. వాటిని కళ్లపై పదినిమిషాలు ఉంచాలి. తరవాత చల్లటి నీటితో శుభ్రం చేస్తే సరి. రోజులో కనీసం మూడు సార్లు చేస్తే సమస్య తగ్గుతుంది. కంటి ఆరోగ్యాన్ని కాపాడే కొన్ని రకాల ఆహార పదార్థాలను తీసుకుంటే మంచిది. చేపలు, అవిసెలు,వాల్‌నట్స్‌తోపాటు ఒమెగా-3 ఫ్యాటీ ఆమ్లాలుండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల కంటిలో తేమ పెరుగుతుంది. దీంతో ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. □

## చెస్ చరిత్రలో చారిత్రక ఘట్టం

### ఇంటర్నేషనల్ చెస్ రేటింగ్‌లో భారత్ హవా



**ఢిల్లీ:** భారత్ చెస్ చరిత్రలో చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. ఇంటర్నేషనల్ చెస్ ఫెడరేషన్ (ఫిడే) రేటింగ్ జాబితాలో (ర్యాంకింగ్స్) టాప్-14లో ఇద్దరు భారతీయ మహిళలు ఉన్నారు. ద్రోణవల్లి హారిక 2వ స్థానాన్ని తిరిగి కైవసం చేసుకుంది. ఇటీవలె బాలికల జూనియర్ వరల్డ్ టైటిల్‌ను గెలిచిన దివ్య దేశ్‌ముఖ్ 4 స్థానాలు మెరుగుపర్చుకుంది. దీంతో 24వ స్థానం నుండి 20వ స్థానానికి ఎగబాకింది. ఇక పురుషుల విషయానికి వస్తే ఫిడే రేటింగ్ జాబితాలో తొలి సారి ముగ్గురు భారత గ్రాండ్ మాస్టర్‌లు టాప్-10లో నిలిచారు. జూలై నెలకు సంబంధించిన ర్యాంకింగ్స్‌లో ఎరిగైసి అర్జున్ 4వ స్థానంలో, డి గుకేశ్ 7వ స్థానం, ఆర్ ప్రజ్ఞానంద 8వ స్థానంలో నిలిచారు. భారతీయ చెస్ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్11వ స్థానంలో నిలిచాడు. అరవింద్ చితంబరం ఏకంగా 18.5ఎలో రేటింగ్ పాయింట్లు మెరుగుపర్చుకుని 44వ స్థానం నుండి 29వ స్థానానికి ఎగబాకాడు. జూలై నెల పురుషుల రేటింగ్ లిస్ట్ టాప్ 100 జాబితాలో ఏకంగా 10 మంది భారతీయులు ఉండటం విశేషం. వీరిలో ఎరిగైసి అర్జున్, డి గుకేశ్, ప్రజ్ఞానంద, విశ్వనాథన్ ఆనంద్, విదిత్ సంతోష్ గుజరాతీ, అరవింద్ చితంబరం, పెంటల హరికృష్ణ, నిహాల్ నరిన్, ఎసనఎల్ నారాయణన్, సద్వాని రౌనక్ ఉన్నారు.

## దంబుల్లా సిక్సర్స్‌పై ఫాల్కన్స్ ఘన విజయం

**ఢిల్లీ:** లంక ప్రీమియర్ లీగ్-2024 ఎడిషన్ తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్స్ క్యాండీ ఫాల్కన్స్ ఘన విజయం సాధించింది. పల్లెకెలె వేదికగా మంగళవారం జరిగిన మ్యాచ్‌లో దంబుల్లా సిక్సర్స్‌పై 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన సిక్సర్స్ మార్క్ ఛాప్‌మన్ 61 బంతుల్లో 91 పరుగులతో నాటౌట్‌గా 8 ఫోర్లు, 4 సిక్సర్లు, చమిందు విక్రమ సింఘే 42 బంతుల్లో 62 నాటౌట్‌గా 4 ఫోర్లు, 3 సిక్సర్లు మెరుపు ఇన్నింగ్స్‌లతో విరుచుకుపడటంతో నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 179 పరుగులు చేసింది. వీరిద్దరూ మినహా సిక్సర్స్ ఇన్నింగ్స్‌లో ఎవరూ రాణించ లేదు. గుణతిలక 11 పరుగులు, కుశాల్ పెరీరా 0 పరుగులు, నువనిదు ఫెర్నాండో 4 పరుగులు, తౌహిద్ హ్రిదోయ్ 1 పరుగు చేసి ఔటయ్యారు. ఫాల్కన్స్ బౌలర్లలో షనక 3 వికెట్లు పడగొట్టగా, హస్నైన్ ఓ వికెట్ దక్కించుకున్నాడు. అనంతరం 180 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఫాల్కన్స్, దినేశ్ చండీమల్ 40 బంతుల్లో 65 పరుగులు, 6 ఫోర్లు, 3 సిక్స్‌లు, ఏంజెలో మాథ్యూస్ 20 బంతుల్లో 37 పరుగులతో నాటౌట్‌గా, 5 ఫోర్లు, ఒక సిక్స్, షనక 15 బంతుల్లో 46 పరుగులతో నాటౌట్‌గా 23 ఫోర్లు, 5సిక్సులతో విజృంభించడంతో 17.2 ఓవర్లలోనే విజయతీరాలకు చేరింది. షనక సిక్సర్స్ బౌలర్లను ఊచకోత కోశాడు. ముస్తాఫిజుర్ వేసిన 16వ ఓవర్‌లో మూడు సిక్సర్లు, బౌండరీ సహా 23 పరుగులు పిండుకున్నాడు. సిక్సర్స్ బౌలర్లలో నువాన్ తుషార, ముస్తాఫీజుర్ రెహ్మాన్, అచల ధనంజయ, చమిందు విక్రమ సింఘే తలో వికెట్ పడగొట్టారు.

## వరల్డ్ కప్-2026 షెడ్యూల్ ఖరారు



**ఢిల్లీ:** ఇటీవలే ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024, ఎడిషన్ 9 ముగిసింది. ఇందులో విశ్వవిజేతగా భారత్ ట్రోఫీని కైవసం చేసుకుంది. తాజాగా ఐసీసీ-2026 వరల్డ్ కప్ షెడ్యూల్‌ను అంతర్జాతీయ క్రికెట్ మండలి ఖరారు చేసింది. దీనికి సబంధించిన ఫార్మాట్‌ను ప్రకటించింది. ఈ వరల్డ్ కప్ టోర్నీకి భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిధ్యమివ్వనున్నాయి. ఇటీవల జరిగిన వరల్డ్ కప్ తరహాలోనే ఈ టోర్నీ కూడా జరగనుంది. 2026 వరల్డ్ కప్‌లో 20 జట్లుతో టోర్నీ జరుగుతుందని క్రికెట్ కౌన్సిల్ వెల్లడించింది. వచ్చే ఈ ప్రపంచ కప్‌కు మొత్తం 12 జట్లు నేరుగా అర్హత సాధించనున్నాయి. ఆతిధ్య హోదాలో 2, గత టోర్నీలో ప్రదర్శన ఆధారంగా 7 జట్లకు అర్హత లభించనుంది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ప్రస్తుత ర్యాంకుల ఆధారంగా మరో 3 జట్లు అర్హత సాధించనున్నాయి. ఆతిధ్య జట్ల హోదాలో ఇప్పటికే భారత్, శ్రీలంక అర్హత సాధించాయి. మెరుగైన ర్యాంకులతో న్యూజిలాండ్, ఐర్లాండ్, పాకిస్థాన్ జట్లు ఈ టోర్నీలో ఆడబోతున్నాయి. ఇక మరో 8 జట్లకు క్వాలిఫైయింగ్ టోర్నీని నిర్వహిస్తారు. ఇక ప్రస్తుత టోర్నీలో మాదిరిగా 20 జట్లను 4 గ్రూపులుగా విభజిస్తారు. ఆ తర్వాత గ్రూప్ దశలో టాప్-2లో నిలిచిన జట్లు సూపర్ 8కు అర్హత సాధిస్తాయి. ఈ సూపర్ 8లో అగ్రస్థానంలో నిలిచిన 2 జట్లు సెమీఫైనల్స్‌లో ఎంట్రీ ఇస్తాయి. సెమీఫనల్‌లో గెలుపొందిన జట్లు ఫైనల్‌లో ఆడతాయని ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ పేర్కొంది.

# ప్లేయర్ల రిటెన్షన్ వార్

### నలుగురికే ఛాన్స్ అంటున్న బిసిసిఐ

### 8 మంది కావాలంటోన్న ఫ్రాంచైజీలు

## ఐపిఎల్ 2025 వేలంపై కొనసాగుతున్న ప్రతిష్టంభన



ఆట

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025, సీజన్ 18 కోసం నిర్వహించే మెగా వేలానికి సంబంధించిన కొత్త నిబంధనలపై భారత్ క్రికెట్ బోర్డు (బిసిసిఐ), ఫ్రాంచైజీల మధ్య వార్ నడుస్తోంది. ఈ వేలానికి ముందు ప్రతి ఫ్రాంచైజీ కొంత మంది ఆటగాళ్లను మాత్రమే ఉంచుకోవాలి. మిగిలిన వారందరినీ విడుదల చేయాల్సి ఉంటుంది. ఐపీఎల్ సీజన్ 2025కు సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే బిసిసిఐ ప్రారంభించింది. ఈ నేపథ్యంలోఆటగాళ్ల రిటెన్షన్ అంశంపై బోర్డు తీసుకున్న నిర్ణయం వివాదాస్పదమైంది. ఈ మెగా వేలానికి ముందే ఆగటాళ్లను రిటైన్ చేసుకునే అవకాశం ఉంది. ఈ రిటెన్షన్ కోసం కొన్ని షరతులు కూడా విధించారు. ఈ షరతుల ప్రకారం ముగ్గురు ఆటగాళ్లను మాత్రమే రిటైన్ చేసుకునే వీలుంది. రైట్ టు మ్యాచ్ (ఆర్‌టిఎం) కింద మరో ప్లేయర్‌ను అంటే 4 గురురికి మాత్రమే అవకాశం ఉంటుంది. ఈ లెక్కన ఫ్రాంచైజీలు తమ పాత ఆటగాళ్లలో 4గురు ప్లేయర్లను మాత్రమే అట్టిపెట్టుకునే వీలుంది. అంటే 42 కోట్ల రూపాయలు ఖర్చవుతుంది. ముగ్గురిని రిటైన్ చేసుకుంటే 33 కోట్లు ఇవ్వాల్సి ఉంటుంది. కేవలం ఇద్దరు ఆటగాళ్లను రిటైన్ చేసుకుంటే 24 కోట్ల రూపాయలు చెల్లించాలి. అదే ఒక్క ఆటగాడిని రిటైన్ చేసుకుంటే 14 కోట్ల రూపాయలు ఇవాల్సి ఉంటుంది. 4గురు ఆటగాళ్లను రిటైన్ చేస్తే 1వ ఆటగాడు 16 కోట్ల రూపాయలు, 2వ ఆటగాడు 12 కోట్ల రూపాయలు, 3వ ఆటగాడు 8 కోట్ల రూపాయలు, 4వ ఆటగాడు 6 కోట్ల రూపాయల మేరకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అంటే దీని ప్రకారం మొత్తం 42 కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అదే ముగ్గురు ఆటగాళ్లను రిటైన్ చేసుకుంటే మొదటి ప్లేయర్‌కు 15 కోట్ల రూపాయలు, 2వ ప్లేయర్‌కు 11 కోట్ల రూపాయలు, 3వ ప్లేయర్‌కు 7 కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉంటుంది. దీని ప్రకారం మొత్తం 33 కోట్ల రూపాయలు ఖర్చు చేయాలి. ఇద్దరు ఆటగాళ్లను రిటైన్ చేసుకుంటే మొదటి ప్లేయర్‌కు 14 కోట్ల రూపాయలు, 2వ ప్లేయర్‌కు 10 కోట్ల రూపాయలు ఇవ్వాలి. ఈ ప్రకారం మొత్తం 24 కోట్ల రూపాయలను ఖర్చు చేయాల్సి ఉంటుంది. అయితే ఒకే ఆటగాడిని రిటైన్ చేసుకుంటే 4 కోట్ల రూపాయలను చెల్లించాల్సి ఉంటుంది. ఈ పద్ధతి ద్వారా మొత్తం 4గురు ఆటగ్లాను రిటైన్ చేసుకునేందుకు బిసిసిఐ ఫ్రాంచైజీలకు అనుమతినిచ్చింది. అయితే ఇప్పుడు కొన్ని ఐపీఎల్ ఫ్రాంచైజీలు 8 మంది ఆటగాళ్లను రిటైన్ చేసేందుకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాయి. ఇది జట్టు బ్రాండ్ వాల్యూను తగ్గించేలా చేస్తాయని ఫ్రాంచైజీలు వాదిస్తున్నాయి. ఐపీఎల్-2025 కు సంబంధించి నిర్వహించే వేలానికి రి కొన్నిన ఫ్రాంచైజీలు 8 మంది ఆటగాళ్లను రిటైన్ చేసుకోవడానికి అనుమతించాలని క్రికెట్ బోర్డును కోరుతున్నాయి. కొన్ని బలమైన జట్లు 8 మంది ఆటగాళ్లను నిలబెట్టుకోగా, ఇతర జట్లకు ఎంచుకునే అత్యుత్తమ ఆటగాళ్లు లేకపోవడమే దీనికి ప్రధాన కారణంగా ఉంది. ఉదాహరణకు ఐపీఎల్-2024కు సంబంధించి డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కత్తా నైట్ రైడర్స్ 8 మంది ఆటగాళ్లను రిటైన్ చేస్తే, ప్లేయింగ్ ఎలెవెన్‌లో కనిపించిన చాలా మంది ప్లేయర్లను రిటైన్ చేయాల్సి ఉంటుంది. మరోవైపు పేలవ ప్రదర్శన కనపర్చిన పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీలు మెగా వేలం ద్వారా కొత్త జట్లను సమకూర్చుకోవాలని యోచిస్తున్నాయి. అయితే కోల్‌కత్త నైట్ రైడర్స్, సన్ రైజర్స్ హైదరాబాద్, ముంబై ఇండియన్స్ వంటి ఫ్రాంచైజీలు 8 మంది ముఖ్యమైన ఆటగాళ్లను అట్టిపెట్టుకుంటే మెగా వేలంలో స్టార్ ఆగటాళ్ల కనిపించే అవకాశం లేకపోలేదు. అందువల్ల ఫ్రాంచైజీలు మొదట్లో 8 మంది ఆటగాళ్లను ఉంచడానికి వ్యతిరేకించాయి. అయితే ఐపీఎల్ ఫ్రాంచైజీల అభ్యర్థనపై భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో మెగా వేలానికి ముందే ఆటగాళ్ల రిటెన్షన్‌కు క్రికెట్ బోర్డు కొత్త నిబంధనలు రూపొందించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.



## టీమిండియా సిరీస్‌కై జట్టును ప్రకటించిన జింబాబ్వే

### టూర్‌కు బయలు దేరిన శుభ్‌మన్ గిల్ టీమ్

**ఢిల్లీ:** స్వదేశంలో భారత్‌తో జరగనున్న 5 మ్యాచ్‌ల టీ 20 సిరీస్‌కు జింబాబ్వే తన జట్టును ప్రకటించింది. 15 మంది సభ్యులతో కూడిన జట్టు వివరాలను ఆ దేశ క్రికెట్ బోర్డు వెల్లడించింది. మరోవైపు ఇప్పటిఏ భారత్ తన జట్టును ప్రకటించింది. శుభమన్ గిల్ కెప్టెన్సీలోని టీమిండియా జింబాబ్వే టూరుకు బయలు దేరింది. ఇక జింబాబ్వే జట్టుకు సికిందర్ రజా సారధ్యం వహించనున్నారు. యువ బ్యాటర్ అంతుమ్ నఖ్వీకి తొలిసారి సెలక్టర్లు జాతీయ జట్టుకు ఎంపిక చేశారు. అయితే నఖ్వీ భారత్‌తో టీ 20 సిరీస్‌కు అందుబాటులో ఉంటాడా లేదా అనేదానిపై ఇంకా క్లారిటీ రాలేదు ఆస్ట్రేలియా పౌరసత్వం కలిగిన నఖ్వీ గత ఏడాది జింబాబ్వేకు మకాం మార్చాడు. ప్రస్తుతం జింబాబ్వే దేశీవాళీ క్రికెట్‌లో ఆడతున్నాడు. ఈ క్రమంలో జింబాబ్వేకు అత్యున్నత స్థాయిలో ప్రాతినిధ్యం వహించాలని నఖ్వీ గట్టిగా నిర్ణయించుకున్నాడు. దీంతో ఆ దేశ పౌరసత్వం కోసం నఖ్వీ దరఖాస్తు చేసుకున్నాడు. అయితే అతడి సిటిజన్‌షిప్‌ను ఇంకా అక్కడి ప్రభుత్వం అంగీకరించ లేదు. ఇదే సమయంలో దేశీవాళీ క్రికెట్‌లో అద్భుతంగా రాణిస్తుండడంతో జింబాబ్వే సెలక్టరులన అతడిని ఎంపిక చేశారు. ఇక గత కొంతకాలంగా జట్టుకు దూరంగా ఉంటున్న వెస్లీ మాధవెరె, బ్రాండన్ మవుతా సెలక్టర్లు పిలుపునిచ్చారు. ఫైనల్‌గా జింబాబ్వే జట్టులో సికందర్ రజా (కెప్టెన్), ఫరాజ్ అక్రమ్, బ్రియాన్ బెన్నెట్, జోనాథన్ క్యాంప్‌బెల్, టెండై చటారా, ల్యూక్ జోంగ్వే, ఇన్నోసెంట్ కైయా, క్లైవ్ మదాండే, వెస్లీ మాధవెరె, తాడివానాష మారుమణి, వెల్లింగ్‌టన్ మసకద్జా, బ్రాండన్ మవుటా, బ్లెస్సింగ్ ముజరబానీ, ఆస్టుమ్‌డ్ మైకేర్ స్రాబానీ, డి మిల్టన్ శుంబాకు స్థానం కల్పించారు. ఈ సిరీస్ ఈ నెల 6 నుండి ప్రరంభం కానుంది. అన్ని మ్యాచ్‌లు హరారే వేదికగా జరగనున్నాయి.


## అదానీ-హిండెన్‌బర్గ్ వివాదంలో కొత్త మలుపు..

**న్యూఢిల్లీ, జులై 2:** అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్, భారత వ్యాపార సంస్థ అదానీ గ్రూప్‌ల మధ్య వివాదం మంగళవారం మరో కొత్త మలుపు తిరిగింది. భారత కేపిటల్ మార్కెట్ల నియంత్రణా సంస్థ సెబి నుంచి తమకు షోకాజ్ నోటీసులు అందినట్లు హిండెన్‌బర్గ్ వెల్లడించింది. అదానీ స్టాక్స్‌పై పెట్టుబడుల్లో తాము నిబంధనల్ని ఉల్లంఘించినట్లు అందులో పేర్కొన్నట్లు తెలిపింది. తాజా పరిణామాల్లో భాగంగా కోటక్ బ్యాంకును కూడా ఈ వ్యవహారంలోకి లాగడం విశేషం. సెబి షోకాజ్ నోటీసులను హిండెన్‌బర్గ్ 'అర్థం లేనివి'గా కొట్టిపారేసింది. ఉద్దేశ పూర్వకంగా జారీచేసిందని ఆరోపించింది. భారత్ లోని శక్తిమంతమైన వ్యాపారవేత్తల లోపాలను ఎత్తిచూపే వారిని బెదిరించే చర్యగా అభివర్ణించింది. అదానీ గ్రూప్ అవకతవకలను బయటపెట్టిన సమయంలోనే తాము ఆయా కంపెనీల స్టాక్స్‌పై షార్ట్ చేసినట్లు స్పష్టంగా వెల్లడించామని పేర్కొంది. అంటే అదానీ షేర్ల పతనాన్ని ముందే అంచనా వేసి వాటిపై ట్రేడ్ చేసినట్లు బహిర్గతం చేశామంది. కోటక్ బ్యాంకు విదేశీగడ్డపై ఓ ఫండ్‌ను ఏర్పాటు చేసినట్లు హిండెన్‌బర్గ్ వెల్లడించింది. దాన్ని ఉపయోగించుకొని ఓ పెట్టుబడి భాగస్వామి ద్వారా అదానీ స్టాక్స్‌ను షార్ట్ చేసినట్లు ఆరోపించింది. దీని వల్ల కోటాక్ బ్యాంకు పెద్దగా లాభాలు మాత్రం ఆర్జించలేక పోయిందని తెలిపింది. ఆ పెట్టుబడి భాగస్వామి ఎవరనేది మాత్రం వెల్లడించలేదు. సెబి అందించిన షోకాజ్ నోటీసుల్లో ఎక్కడా కోటక్ పేరు గానీ, ఆ సంస్థ బోర్డు సభ్యుల ప్రస్తావన గానీ లేదని హిండెన్‌బర్గ్ పేర్కొంది. మరోవైపు సదరు ఇన్వెస్టర్‌తో ఉన్న సంబంధాలతోనే తామూ అదానీ షేర్ల షార్టింగ్ చేశామని, తద్వారా 4.1 మిలియన్ డాలర్ల స్థూల ఆదాయం పొందినట్లు తెలిపింది. అదానీ అమెరికా బాండ్ల షార్ట్ ద్వారా 31వేల డాలర్లు లభించినట్లు వెల్లడించింది. ఖర్చులు, ఇతర వ్యయాలను పరిగణనలోకి తీసుకుంటే తమకు లభించింది ఏమీ లేదని తెలిపింది. పైగా తాము కేవలం ఒకే ఒక్క పెట్టుబడి భాగస్వామితో కలిసి షార్టింగ్ చేశామని తెలిపింది. దీన్ని బట్టి లాభాల కోసం తాము వివిధ సంస్థలతో కలిసి కుమ్మక్కై అదానీ గ్రూప్‌ను లక్ష్యంగా చేసుకున్నామని వస్తున్న ఆరోపణల్లో నిజం లేదని పేర్కొంది.



## బ్యాంకింగ్ రంగంపై కేంద్రం నిఘా..

**న్యూఢిల్లీ, జులై 2:** బ్యాంకింగ్ రంగంలో సమూల మార్పులకు నరేంద్ర మోడీ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మొదటిసారి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సంస్కరణలపై ఫోకస్ పెట్టింది. పలు బ్యాంకుల విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటూ రెండు దఫాలుగా ముందుకు సాగింది. అయితే ఇదే రంగంలో త్వరలో మరో బిగ్ అప్‌డేట్ వస్తుందని పరిశ్రమ విశ్లేషకులు భావిస్తున్నారు. రెండోసారి ప్రభుత్వ రంగ బ్యాంకుల విలీనానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. 4 చిన్న బ్యాంకుల విలీనానికి పనులు చకచకా జరిగిపోతున్నట్లు తెలిసింది. ఇందుకోసం బ్యాంకింగ్ రెగ్యులేషన్ సవరణ చట్టంలో మార్పులు చేసేందుకు కూడా కేంద్ర ప్రభుత్వం రెడీ అవుతున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. పలు నివేదికల ప్రకారం, విలీనం కోసం ప్రభుత్వం ముందు రెండు ప్లాన్స్ ఉన్నట్లు తెలిసింది. మొదటగా యుసిఒ బ్యాంకు, బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంకు, సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియాలను విలీనం చేయాలని చూస్తోంది. యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంకు లేదా ఇండియన్ బ్యాంకుతో వీటిని విలీనం చేయడం అనేది రెండవ ప్లాన్‌గా సర్కారు భావిస్తున్నట్లు తెలుస్తోంది. గత రెండు, మూడేళ్లుగా పరిశీలిస్తే సదరు 4 బ్యాంకుల పనితీరు గణనీయంగా మెరుగుపడింది. పంజాబ్ అండ్ సింధ్ బ్యాంకులో ప్రభుత్వానికి 98.25 శాతం వాటా ఉండగా, సెంట్రల్ బ్యాంకులో 93.08 శాతం, బ్యాంకు ఆఫ్ మహారాష్ట్రలో 86.46 శాతం, యూకో బ్యాంకులో 95.39 శాతం వాటా ఉన్నాయి. 2019లో 10 ప్రభుత్వ రంగ బ్యాంకులను 4 సంస్థలుగా విలీనం చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.




## డివైన్ పవర్ ఎనర్జీ లిస్టింగ్ ర్యాలీ

**ముంబై, జులై 2:** దేశీయ స్టాక్ మార్కెట్లో డివైన్ పవర్ ఎనర్జీ ఐపిఒ మంగళవారం ఎంట్రీ ఇచ్చింది. చిన్న కంపెనీ స్టాక్ మార్కెట్లోకి ప్రవేశించిన వెంటనే ఇన్వెస్టర్ల కళ్లు బైర్లుకమ్మే లాభాలను పంచింది. మంగళవారం మార్కెట్లో డివైన్ పవర్ ఎనర్జీ షేర్లు 287 శాతానికిపైగా లాభంతో రూ.155 వద్ద లిస్టయ్యాయి. అయితే వాస్తవానికి కంపెనీ ఇష్యూ సమయంలో ఒక్కో షేరును కేవలం రూ.40 ధరకు విక్రయించిన విషయం విదితమే. ఈ క్రమంలో దేశీయ మార్కెట్ల నుంచి మంగళవారం రూ.22.76 కోట్లను విజయవంతంగా సమీకరించింది. భారీ లాభకరమైన లిస్టింగ్ తర్వాత కంపెనీ షేర్లు ఇంట్రాడేలో 5శాతం అప్పర్ సర్క్యూట్‌కు చేరి రూ.162.75 స్థాయికి చేరుకున్నాయి. ఈ క్రమంలో ఐపిఒపై బెట్టింగ్ వేసిన ఇన్వెస్టర్లు ఏకంగా తొలి రోజే కంపెనీ ఐపిఒ నుంచి 300శాతం కంటే ఎక్కువ లాభం పొందారు. ఐపిఒలో కంపెనీ షేరుధర రూ.40 కాగా ఇప్పుడు దాని షేర్లు రూ.160 దాటాయి. డివైన్ పవర్ ఎనర్జీ షేర్లు ఎన్ఎస్ఇ ఎస్ఎమ్ఇ ప్లాట్‌ఫారమ్ లో జాబితా అయ్యాయి. తాజా ఐపిఒ నుంచి విజయవంతంగా సమీకరించిన నిధులను కంపెనీ తన వర్కింగ్ కేపిటల్ అవసరాలతో పాటు సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం వినియోగించాలని నిర్ణయించింది. వాస్తవానికి డివైన్ పవర్ ఎనర్జీ కంపెనీ 2001 లో స్థాపించబడింది. తాజా ఐపిఒలో కంపెనీ 56.90 లక్షల తాజా ఈక్విటీ షేర్లను విక్రయించింది. తాజా ఐపిఒ కోసం కంపెనీ ప్రైస్ బ్యాండ్ రూ.36-40గా నిర్ణయించింది. ఈ క్రమంలో రిటైల్ ఇన్వెస్టర్లు కంపెనీ ఐపిఒలో పాల్గొనేందుకు కనీసం రూ.1.20 లక్షల పెట్టుబడిగా పెట్టాల్సి వచ్చింది. లాట్ పరిమాణాన్ని 3వేల షేర్లుగా నిర్ణయించింది.




## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం స్వల్ప నష్టాల్లోముగిసాయి. మార్కెట్లు ముగిసే సమయానికి నిఫ్టీ 18 పాయింట్లు నష్టపోయి 24,123 పాయింట్ల వద్ద నిలిచింది. బిఎస్ఇ సెన్సెక్స్ కూడా 34పాయింట్లు నష్టపోయి 79,441 పాయింట్ల వద్ద నిలిచింది. డెరివేటివ్ మార్కెట్‌లో సుమారు 3.3 లక్షల లాంగ్ కాంట్రాక్ట్‌లు నమోదయ్యాయి. ఎఫ్ఐఐ, ఇతర పెద్ద ఇన్వెస్టర్లు మార్కెట్లు మరింత పెరిగాక గరిష్టాల వద్ద అమ్మకాలకు సిద్ధమవుతారని చెబుతున్నారు. కాబట్టి ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచిస్తున్నారు. సెన్సెక్స్ 30 సూచీలో ఎల్‌అండ్‌టి, ఇన్ఫోసిస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, సన్ ఫార్మా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్, ఎన్‌టిపిసి వంటి కంపెనీల షేర్లు లాభాల్లోకి చేరుకున్నాయి. భారతీఎయిర్‌టెల్, కోటాక్‌మహీంద్రాబ్యాంకు, టాటా మోటార్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, టైటాన్ కంపెనీ, నెస్లే ఇండియా, ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



## వాణిజ్యం


## కృత్రిమ మేధపై ప్రైవేట్ పెట్టుబడిలో పదో స్థానంలో భారత్

**న్యూఢిల్లీ, జులై 2:** ప్రపంచవ్యాప్తంగా కృత్రిమ మేధస్సు వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ఈ రంగంలో ప్రైవేట్ పెట్టుబడులు భారీగా పెరుగుతున్నాయి. ముఖ్యంగా భారత్‌లో ఏఐ వాడకానికి ప్రాముఖ్యత పెరుగుతుంది. దీంతో ప్రభుత్వం కూడా దేశంలో కృత్రిమ మేధస్సుపై ఎక్కువ దృష్టిపెట్టింది. ఇదిలా ఉండగా, ఇటీవల విడుదలైన బాండ్ కేపిటల్ నివేదిక ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా ఏఐలో రూ.11వేలకోట్లకు పైగా ప్రైవేట్ పెట్టుబడితో భారతదేశం 10వ స్థానంలో ఉంది. భారత్ ఢిల్లీలో గ్లోబల్‌ఇండియా ఏఐ సమ్మిట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సమయంలో ఈ డేటా వచ్చింది. ఈ జాబితాలో రూ.5.5 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులతో అమెరికా అగ్రస్థానంలో ఉందని నివేదిక వెల్లడించింది. ఆ తర్వాత 8 బిలియన్ డాలర్ల పెట్టుబడులతో చైనా రెండవ స్థానం, తర్వాత యుకె, జర్మనీ, స్వీడన్, ఫ్రాన్స్, కెనడా, ఇజ్రాయెల్, దక్షిణ కొరియా గరిష్టంగా ఏఐలో ప్రైవేట్ పెట్టుబడులను అందుకున్న జాబితాలో ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఏఐపై ఎక్కువ పెట్టుబడి పెడుతున్న దిగ్గజ 17 కంపెనీలు మైక్రోసాఫ్ట్, ఎన్విడియా, ఆపిల్, ఆల్ఫాబెట్, అమెజాన్ వంటివి ఎక్కువగా అమెరికాకు చెందినవిగా ఉన్నాయి. ఈ 17 కంపెనీలలో తొమ్మిది కంపెనీలు టెక్, ఏఐ రంగంలో ఉన్నాయి. నివేదిక ప్రకారం, 2వేల దశకం ప్రారంభంలో స్థాపించబడిన వాటి కంటే కొత్త తరం కంపెనీలు 100 మిలియన్‌ల వినియోగదారులను చాలా వేగంగా చేరుకుంటున్నాయని నివేదిక హైలైట్ చేస్తుంది. ఏఐ పెట్టుబడుల పరంగా అమెరికా ఆధిపత్యం చెలాయిస్తున్నప్పటికీ, దీనికి పోటీగా చైనా, భారత్ కూడా ఎక్కువ పెట్టుబడులను సాధించడానికి ప్రయత్నిస్తున్నాయి.




## హెచ్‌డిఎఫ్‌సి యుపిఐ సేవలు నిలిపివేత..

**ముంబై, జులై 2:** హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు తన కోర్ బ్యాంకింగ్ సిస్టమ్(సిబిఎస్)ను కొత్త ఇంజినీరింగ్ ప్లాట్‌ఫారమ్‌కు మారుస్తున్న నేపథ్యంలో యుపిఐ సేవలను తాత్కాలికంగా కొన్ని గంటల పాటు నిలిపేస్తామని ప్రకటించింది. దాని కోసం జులై 13, 2024 శనివారం ఉదయం 3:00 నుంచి 3:45 వరకు, ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 వరకు యుపిఐ సేవలు పనిచేయవని తెలిపింది. బ్యాంకింగ్ పనితీరు, సామర్థ్యం, విశ్వసనీయతను మెరుగుపరిచేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నామని బ్యాంకు ప్రకటనలో చెప్పింది. కస్టమర్లకు మరింత వేగంగా సేవలందించేందుకు ఈ మైగ్రేషన్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపింది. బ్యాంక్ సర్వర్లను యాక్సెస్ చేసేటప్పుడు అధిక ట్రాఫిక్ వాల్యూమ్‌ను నిర్వహించడానికి ఇది తోడ్పడుతుందని స్పష్టం చేసింది. శనివారం బ్యాంకు సెలవు కావడంతో ఈ అప్‌డేషన్ కోసం జులై 13ను ఎంచుకున్నట్లు హెచ్‌డిఎఫ్‌సి పేర్కొంది. యుపిఐ వినియోగదారులు మాత్రం శనివారం బ్యాంకు ప్రకటించిన సమయాన్ని గమనించాలని కోరింది. కస్టమర్లు అంతకు ముందుగానే బ్యాంకింగ్ కార్యకలాపాలను ప్లాన్ చేసుకోవాలని ఖాతాదారులకు సూచించింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.